ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

22-1-2026 గురువారం సంపుటి: 31 సంచిక: 351 పేజీలు: 12 వెల: 6.50



ప్రకృతి సాగు చేద్దాం... భూమిని బాగు చేద్దాం: సిఎం 2లో

అటల్ పెన్షన్ యోజన మరో ఐదేళ్లు: కేంద్రం 9లో


# భారీ పెట్టుబడుల ఒప్పందాలు




బుధవారం దావోస్‌లో సిఎం చంద్రబాబుతో అర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్ భేటీ అయిన దృశ్యం. చిత్రంలో మంత్రి లోకేష్ ఉన్నారు

### దావోస్‌లో పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సిఎం చంద్రబాబు భేటీ, కుదిరిన ఒప్పందాలు

### పి-4 విధానం ద్వారా పేదరికాన్ని తగ్గిస్తున్నాం

### రాష్ట్రంలో 10 లక్షల మందికి ఎఐ, క్వాంటం టెక్నాలజీలో శిక్షణ: ముఖ్యమంత్రి

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** భారీ లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి కోసం నిరంతరం పని చేయడం తనకు అలవాటు అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ముందుచూపుతో వ్యవహరించి వినూత్నంగా ఆలోచించి చిత్తశుద్ధితో, కష్టపడి పని చేస్తే ఏదైనా సాధ్యం అని నమ్ముతానని ఉద్ఘాటించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా దావోస్‌లో మూడో రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో వివిధ జాతీయ, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు ఇష్టాగోష్టిగా సంభాషించారు. ఎపిలో గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్ ఏర్పాటు చేయాలనేది తన ఆలోచన అని సిఎం స్పష్టం చేశారు. ఎపి అమలు చేస్తున్న విధానాలను, >>2



బుధవారం ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న అసెంబ్లీ స్పీకర్ల 86వ అఖిల భారత మహాసభలో ప్రసంగిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

## చట్టసభలకు రాకపోతే
# నో వర్క్- నో పే!

### అమలు చేయాలన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

### ప్రజా ప్రతినిధులను వెనక్కి పిలిచే హక్కు ప్రజలకు కల్పించాలి

### యుపిలో జరుగుతున్న స్పీకర్ల సదస్సులో పాల్గొన్న అయ్యన్న

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** చట్టసభకు సభకు హాజరుకాని వారికి 'నో వర్క్-నో పే' నిబంధన వర్తింపజేయాలని ఎపి శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు సంచలన వ్యాఖ్యలు చేసారు. ఉద్యోగులు విధులకు హాజరుకాకపోతే వారి వేతనాల్లో కోత వేసినట్టే, ప్రజాప్రతినిధుల జీత భత్యాల్లో సైతం కోతను విధించాలన్నారు. సక్రమంగా పనులు చేయక పోతే ప్రజలకు తాము ఎన్నుకున్న ప్రతినిధులను వెనక్కు పిలిపించే హక్కు కల్పించాలి. ఈ 'రైట్‌టురీకాల్' హక్కుతో ప్రజలే వారికి సరైన గుణ పాఠం నేర్పగలుగుతారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2024 జూన్ లో ఎన్నికైనప్పటి నుంచి కొంత మంది శాసనసభ్యులు ఈనాటి వరకు ఒక్కరోజుకూడా సమావేశాలకు హాజరుకాలేదని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో జరుగు >>2

# భూముల మార్కెట్ విలువ మళ్లీ పెంపు

### ఫిబ్రవరి 1 నుంచి అమలులోకి

**విజయవాడ,జనవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో భూముల మార్కెట్ విలువలను రాష్ట్ర ప్రభుత్వం మరోసారి పెంచింది. సవరించిన భూముల మార్కెట్ విలువలు ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానున్నట్లు రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ మెమో జారీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది రెండోసారి భూముల మార్కెట్ విలువల పెంపు కావడం గమనార్హం. గత ఏడాది కొత్త జిల్లాలు, వాణిజ్య ప్రాంతాలు, అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో భూముల మార్కెట్ విలువను ప్రభుత్వం 15 శాతం కంటే ఎక్కువగా పెంచింది భూముల మార్కెట్ విలువలు పెరగడం వల్ల ప్రభుత్వానికి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా వచ్చే ఆదాయం గణనీయంగా పెరగనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ విభాగం ద్వారా రూ.13,150 కోట్లకు పైగా ఆదాయం వచ్చే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు ఇది కీలక >>2


## బడ్జెట్ సమావేశాల్లో అమరావతికి చట్టబద్ధత! 2లో

## యేడాదిన్నర తర్వాత పాదయాత్ర చేస్తా: జగన్ 3లో




బుధవారం ఆరేపల్లి రంగంపేటలో పట్టీల కోసం పోటెత్తిన పల్లె జనం

# పట్టీల కోసం పోటెత్తిన పల్లె జనం

### రంగంపేటలో అంబరాన్నంటిన జల్లికట్టు సంబరాలు

**చంద్రగిరి, జనవరి 21 ప్రభాతవార్త:** పట్టీల కోసం పోటెత్తిన పల్లె జనంతో ఆరేపల్లి రంగంపేట కిటకిటలాడింది. ఆరేపల్లి రంగంపేటలో కనుమ రోజున జరుపుకునే జల్లికట్టు సంబరాలను అనివార్య కారణలతో వాయిదా వేశారు. ఇందులో భాగంగా బుధవారం తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, ఆరేపల్లి రంగంపేటలో జల్లికట్టు సంబరాలు అంబరాన్నంటేలా నిర్వహించారు. పాడి రైతు ఎద్దుకు కట్టిన చెక్క పట్టీని ఒడిసి పట్టుకోవడం కోసం పోటెత్తిన పౌరుషంతో యువత పోరాటమే చేసింది. జల్లికట్టు సంబరాలకు వందలాది పాడి ఆవులను, ఎద్దులను ముస్తాబు చేశారు. ఏరువాకలో తమకు చేదోడుగా నిలిచి పండిన పంటలను ఇంటికి చేర్చే కాడెద్దులకు రైతులు పూజలు జరిపించి వాటిలోని ఉత్సాహాన్ని, పౌరుషాన్ని వెలికితీయడమే లక్ష్యంగా జల్లికట్టు సంబరాలు నిర్వహిస్తారు. ఈ క్రమంలో ఒక చెక్కతో అందంగా మలచబడిన పట్టీని పాడిరైతు తన ఎద్దు కొమ్ములకు కట్టి జనంలోకి వదలిపెడతాడు. తన ఎద్దు కొమ్ములకు కట్టిన పట్టీని గెలుచుకున్న యువత పౌరుషానికి ప్రతీకగా భావిస్తారు. జల్లికట్టు సంబరాలలో తమ పౌరుషాన్ని ధీటుగా ప్రదర్శించేందుకు యువత సైతం రెట్టించిన ఉత్సాహంతో పోటెత్తిన పోట్లగిత్తలను నిలువరించి పట్టీని సొంతంచేసుకునేందుకే బరితెగించి యుద్ధమే చేశారు. ఈ సాహస కృత్యంలో పలువురు పట్టీలు కొట్టి గాయాలపాలయ్యారు. ఈ జల్లికట్టు సంబరాలను తిలకించేందుకు ఉమ్మడి చిత్తూరు జిల్లాతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి వేలాధి మంది చేరుకోవడంతో ఏ.రంగంపేట జనసంద్రమయ్యింది. జల్లికట్టు సంబరాలకు ప్రత్యేక స్థానం కలిగివుండటంతో సంబరాలకు ప్రారంభానికి ముందు చంద్రగిరి ఎంఎల్‌ఏ పులివర్తి నాని సందడి చేశారు. ఎంఎల్‌ఏ రాకతో పార్టీ నాయకులు, అభిమానులు అపూర్వ స్వాగతం పలుకుతూ హోరెత్తిన కేరింతల నడుమ తమ అభిమాన నాయకుడిని భుజాలకెత్తుకుని మోసుకుంటూ గ్రామవీధులలో ఊరేగించారు. ప్రత్యేక పూజల అనంతరం జల్లికట్టు సంబరాలను అట్టహాసంగా ప్రారంభించారు.





**Vijayawada: Varun Motors: Ring Road**: 9885701729 **Enikepadu:** 9885104222, 9885706831 | **Kanuru: Santosh Auto**: 7799787967 | **Eluru:** Reddy & Reddy Motors: 9533290285 | **Bhimavaram:** Novelty Reddy & Reddy Motors: 9948424555 | **Guntur: Jayalakshmi Automotives**: 7396669031 | **Nellore: Vishnu Cars**: 7995088876 | **Bhargavi Automobiles**: 9848357778 | **Ongole: Jayalakshmi Automotives**: 9949033433.

*నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి. వివరణాత్మక నిబంధనల కోసం దయచేసి సమీపంలోని డీలర్‌షిప్‌ను సందర్శించండి. **ధృవీకరించబడిన కారు చరిత్ర & వారంటీ True Value ధృవీకరించబడిన కార్లపై వర్తిస్తుంది. ఉచిత సర్వీస్ లేబర్ ఛార్జీలపై మాత్రమే వర్తిస్తుంది. ఉపయోగించిన చిత్రాలు దృష్టాంత ప్రయోజనాల కోసం మాత్రమే.



బుధవారం దావోస్‌లో సిఎం చంద్రబాబుతో భేటీ అయిన ఎన్ విడియా గ్లోబల్ ఎఐ ఇనిషియేటివ్స్ ఉపాధ్యక్షురాలు కాలిస్టా రెడ్మెండ్

# అమరావతిలో ఆర్టిఫిషియల్ వర్సిటీ

## దావోస్ సదస్సులో ఎన్ విడియా గ్లోబల్ ఎఐ ఇనిషియేటివ్స్ ఉపాధ్యక్షురాలు కాలిస్టా రెడ్మెండ్‌తో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ.జనవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:** దావోస్ వేదికగా జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో ఎన్ విడియా గ్లోబల్ ఎఐ ఇనిషియేటివ్స్ ఉపాధ్యక్షురాలు కాలిస్టా రెడ్మెండ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో స్టార్టప్‌లను ప్రోత్సహించటంతో పాటు యువతకు నైపుణ్యశిక్షణ, ఉపాధి అవకాశాలను అందిస్తూ ఎఐ ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేసేలా ఎపి ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నట్టు కాలిస్టా రెడ్మండ్ ముఖ్యమంత్రికి తెలిపారు. అమరావతిలో దేశంలోనే తొలి ఆర్టిఫీషియల్ యూనివర్సిటీ ఏర్పాటుపై ఇరువురి మధ్యా చర్చ జరిగింది. దీనిపై ఇప్పటికే ఎపితో ఒప్పందం చేసుకున్నట్టు ఎన్విడియా ఉపాధ్యక్షురాలు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటుతో పాటు హార్డ్ వేర్ తయారీ యూనిట్ ఏర్పాటు, సహా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో భాగస్వామ్యం వహించే అంశంపై ఎన్విడియా ఆసక్తి కనపరిచింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటుతో పాటు హార్డ్ వేర్ తయారీ యూనిట్ ఏర్పాటుకు ఎన్‌విడియా ఆసక్తి కనపరిచింది. దావోస్ వేదికగా జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో ఎన్ విడియా గ్లోబల్ ఎఐ ఇనిషియేటివ్స్ ఉపాధ్యక్షురాలు కాలిస్టా రెడ్మెండ్‌తో సిఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఏపీలో స్టార్టప్ లను ప్రోత్సహించటంతో పాటు యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలను అందిస్తూ ఎఐ ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేసేలా ఎపి ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నట్టు కాలిస్టా తెలిపారు. అమరావతిలో దేశంలోనే తొలి ఆర్టిఫీషియల్ యూనివర్సిటీ ఏర్పాటుపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. దీనిపై ఇప్పటికే ఏపీతో ఒప్పందం చేసుకున్నట్టు ఎన్‌విడియా ఉపాధ్యక్షురాలుకాలిస్టా రెడ్మెండ్ వివరించారు.

**సైబర్ సెక్యూరిటీ నగరంగా అమరావతి**

అమరావతిని సైబర్ సెక్యూరిటీ నగరంగా తీర్చిదిద్దేందుకు సాంకేతికత సహకారం అందించాలని ఇజ్రాయెల్ ప్రతినిధులను సిఎం చంద్రబాబు కోరారు. దావోస్‌లో సిఎం చంద్రబాబుతో ఇజ్రాయెల్ దేశ వాణిజ్య, పరిశ్రమల మంత్రి నిర్ బర్కత్, ఆ దేశ ట్రేడ్ కమిషనర్ రోయ్ ఫిషర్, స్విట్జర్లాండ్‌లో ఇజ్రాయెల్ ట్రేడ్ మిషన్ ప్రతినిధి షిర్ స్లట్జ్కి సమావేశం అయ్యారు. విశాఖ చెన్నై కారిడార్‌లో యుఎవి డ్రోన్ తయారీ, తీర ప్రాంత గస్తీ, వ్యవసాయ రంగంలో వినియోగానికి డ్రోన్ల తయారీ సాంకేతికతపై ఇజ్రాయెల్ దేశ ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. డీశాలినేషన్, పారిశ్రామిక అవసరాల కోసం వ్యర్థ జలాల రీసైక్లింగ్ సాంకేతికతపై సహకారం అందించే అంశంపై చర్చ జరిగింది. క్వాంటం కంప్యూటింగ్‌తో పాటు సెమీకండక్టర్ల తయారీతో పాటు జపాన్, కొరియా పారిశ్రామిక క్లస్టర్ల లాగే ఇజ్రాయెల్ కూడా ఓ పారిశ్రామిక క్లస్టర్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదించారు. కట్టుదిట్టమైన సైబర్ సెక్యూరిటీ నగరంగా అమరావతిని తీర్చిదిద్దేందుకు ఇజ్రాయెల్ సాంకేతిక సహకారం అందించే అంశంపైనా ఇరువురు నేతల మధ్య చర్చలు జరిగాయి. మెడికల్, విద్య, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో సంయుక్త కార్యక్రమాల రూపకల్పనపై చర్చించామని వివరించారు సిఎం చంద్రబాబు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ఇజ్రాయెల్ ఇండస్ట్రియల్ పార్క్ ప్రతిపాదన సహా ఎపిని మెడ్ టెక్, ఏరో డిఫెన్స్ హబ్‌గా అభివృద్ధి చేసే లక్ష్యం దిశగా అడుగులు పడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక తయారీకి ఇజ్రాయెల్ కంపెనీలను ఆకర్షించేందుకు ప్రణాళికలపై సైతం ఈ సందర్భంగా కూలంకషంగా చర్చించామని చంద్రబాబు తెలిపారు.

# పెట్టుబడుల ఒప్పందాలు

>> వేగంగా తీసుకుంటున్న నిర్ణయాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోందని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పారిశ్రామిక రంగం ఎపి గురించి చర్చించుంటోందన్నారు. చైనా, జపాన్ సహా అనేక దేశాల్లో ఉన్న ఏజింగ్ సమస్య భారత దేశానికి లేదని వ్యాఖ్యానించారు. సమర్థ మానవ వనరులు, టెక్నాలజీ భారతదేశ అదనపు బలమని ధీమా వ్యక్తం చేశారు.

పరిశ్రమలకు వేగంగా అనుమతులివ్వడంతోపాటు, ఉత్పత్తి వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విశాఖకు గూగుల్ కంపెనీ రాక ఎపి అభివృద్ధిలో గొప్ప ముందడుగు అని గుర్తు చేశారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేష్ ఈ విషయంలో చూపిన చొరవ, ఫాలో అప్ వల్లే ఆ పెట్టుబడి సాధించామని చంద్రబాబు తెలిపారు. వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగంతో పరిస్థితులు పూర్తిగా మారుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో అగ్రిటెక్ విధానాన్ని అమలు చేస్తున్నమన్నారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అమ్మోనియా గురించి అంతా చర్చిస్తున్న సమయంలోనే ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తికి అడుగులు వేసి, పరిశ్రమ నిర్మిస్తున్నట్లు తెలిపారు. విదేశాలకు గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి ఎగుమతి చేసేందుకు ఇప్పటికే ఒప్పందాలు జరిగాయని చంద్రబాబు వివరించారు. 30 ఏళ్ల క్రితం దేశ అభివృద్ధిలో కీలక అడుగులు పడ్డాయన్న చంద్రబాబు, ఇప్పుడు సంస్కరణలను అందిపుచ్చుకుంటున్నామన్నారు. అభివృద్ధిలో అందర్నీ భాగస్వాములను చేసే ఉద్దేశ్యంతోనే వన్ ఫ్యామిలీవన్ ఎంట్రపెన్యూర్ విధానం తెచ్చామని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వన్ ఫ్యామిలీవన్ ఎంట్రపెన్యూర్ విధానాన్ని తెచ్చి ఎపి ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి చొరవ తీసుకుందని చర్చా వేదికలో పాల్గొన్న ప్రతినిధులు కితాబిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా అభివృద్ధి సాధించేలా ఆదర్శవంతంగా ఉండేలా విధానాన్ని తీర్చిదిద్దారని చంద్రబాబును ప్రశంసించారు.

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్ కంపెనీలకు, ఒన్ ఫ్యామ్లీఒన్ ఎంట్రప్రెన్యూర్ ద్వారా పారిశ్రామికవేత్తలు కావాలనుకునే వారికి గైడెన్స్ ఇస్తానని చెప్పారు. పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన ఇన్ఫ్రాను సిద్ధం చేస్తున్నామన్నారు. వినూత్న ఆలోచనలతో ఉన్న వారిని ప్రోత్సహించేందుకు పి4 అనే వ్యవస్థను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. పి4 విధానం ద్వారా పేదరికాన్ని తగ్గించడంతోపాటు కొత్త ఆలోచనలు ఉన్న వారికి చేయూత ఇచ్చే విధంగా కూడా వ్యవస్థను తీర్చిదిద్దామన్నారు. ఎంఎస్‌ఎంఇలను ప్రోత్సహించడం ద్వారా స్థానికంగా పారిశ్రామికాభివృద్ధిని ప్రమోట్ చేస్తున్నామని వివరించారు. టైమ్ మీడియా ప్రతినిధి టిమ్ హోవాట్, బ్లూమ్బెర్గ్ ప్రతినిధి జీనెత్ రోడ్రిగ్స్, బిజినెస్ టుడే ప్రతినిధి ఆలోక్ నాయర్, ఎన్డీటీవీ నుంచి ఆయుష్ ఐలావాదిలతో ఇష్టాగోష్టిలో సీఎం పాల్గొన్నారు.

**సిఎం చంద్రబాబుతో అర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్ భేటీ**

ముఖ్యమంత్రి చంద్రబాబుతో అర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ ్మ మిట్టల్ భేటీ అయ్యారు. అనకాపల్లి జిల్లాలో నిర్మించనున్న అర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ పురోగతిపై చర్చించారు. తొలి దశలోనే దాదాపు రూ. 60 వేల కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్న అర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు వివిధ దశల్లో ఉన్న అనుమతులపై లక్ష్మీ ్మ మిట్టల్ సమక్షంలో అధికారులతో సిఎం సమీక్షించారు. ఫిబ్రవరి 15లోగా అనుమతులు, భూసేకరణ అంశాలు పూర్తి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. ఫిబ్రవరి 15 తరవాత అనకాపల్లి జిల్లాలో ఆర్సెల్లార్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేయాలని నిర్ణయం తీసుకున్నారు. సాధ్యమైనంత త్వరగా స్టీల్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసుకుని ఉత్పత్తి ప్రారంభించాలని సిఎం కోరారు. ప్రభుత్వం నుంచి అనుమతులు, ఇతర సహకారం విషయంలో ఎక్కడా జాప్యం ఉండదని స్పష్టం చేసారు. అవసరమైతే ఢిల్లీ వెళ్లి కేంద్రం నుంచి త్వరితగతిన అవసరమైన అన్ని అనుమతుల సాధించాలని మంత్రులు లోకేష్, టీజీ భరత్‌లకు సిఎం సూచించారు. ప్లాంట్ నిర్మాణం విషయంలో మంత్రి లోకేష్ నిరంతరం పర్యవేక్షి స్తున్నారని ఆదిత్య మిట్టల్ అన్నారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు, పరిశ్రమల ఏర్పాటు గురించి లక్ష్మీ ్మ మిట్టల్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. మంత్రులు లోకేష్, టీజీ భరత్ తదితరులు పాల్గొన్నారు.




బుధవారం దావోస్‌లో సిఎం చంద్రబాబుతో భేటీ అయిన తమరా లీజర్ సిఇఒ సృష్టి శిబులాల్

**సిఎం చంద్రబాబుతో తమారా లీజర్ సిఇఒ భేటీ**

ఆంధ్రప్రదేశ్‌లో ఆతిథ్య రంగంలో పెట్టుబడులపై తమారా సంస్థ ప్రతినిధులు సిఎంతో చర్చించారు. ఏపీలో హోటల్ రంగంలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు వారికి విశ్లేషించారు. పర్యాటకాన్ని ప్రోత్సహించేలా ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా ఇచ్చామని వివరిచారు. పోలవరం నుంచి భద్రాచలం వరకు గోదావరి నదీ తీరంలో అద్భుతమైన టూరిజం కేంద్రాలు అభివృద్ధి చేసేందుకు ఆస్కారం ఉందని సిఎం తెలిపారు. కోనసీమ, గండికోట, అరకు, లంబసింగి లాంటి మంచి పర్యాటక ప్రాంతాల్లో ప్రాజెక్టులు ప్రారంభించే అంశాలపై సిఎం చర్చించారు.

ప్రస్తుతం ప్రతీ పర్యాటక ప్రాంతానికీ రోడ్లు, ఎయిర్ పోర్టులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇప్పుడు ఎపి అన్ లాక్ అని తమారా లీజర్ ప్రతినిధులకు ముఖ్యమంత్రి తెలిపారు. టూరిజం ఆర్థిక వ్యవస్థను పెంచుతుందని ఉపాధి కల్పిస్తుం దని తెలిపారు. ఉత్తరాంధ్రనుంచి రాయలసీమ వరకూ ప్రతీ జిల్లాలలోనూ పర్యాటక కేంద్రాలున్నాయని స్పష్టం చేసారు. హోటల్ రంగానికి మేం ప్రోత్సాహం ఇస్తున్నామని సిఎం చంద్రబాబు వివరించారు. ఎపిలో ప్రాజెక్టులు పెట్టేందుకు ప్రతిపాదనలతో వస్తే సహకరిస్తామని సిఎం స్పష్టం చేసారు. గిరిజన ప్రాంతాల్లోనూ ఎకోటూరిజం పార్కులు ఏర్పాటుకు ఆసక్తిగా ఉన్నామని తమారా లీజర్ సంస్థ తెలిపింది. విశాఖ సహా వివిధ ప్రాంతాల్లో హోమ్ స్టే ప్రాజెక్టులు చేపట్టేందుకు కూడా ఆసక్తిగా ఉన్నట్టు వెల్లడించింది.

# మార్కెట్ విలువ మళ్లీ పెంపు

>> ఆదాయ వనరుగా మారనుందని విశ్లేషకులు చెబుతు న్నారు. ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగంపై ప్రత్యక్ష ప్రభావం చూపనుంది. పట్టణాలు, వాణిజ్య కేంద్రాలు, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి. దీంతో భూముల కొనుగోలు-విక్రయాల సమయంలో ఎక్కువ స్టాంప్ డ్యూటీ చెల్లించాల్సి ఉంటుంది. అయితే, దీర్ఘకాలంలో భూముల ధరలు పెరగడం వల్ల ఆస్తుల విలువ మరింత పెరిగే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంలో ఈ నిర్ణయం కీలకంగా నిలుస్తుందని వారు పేర్కొంటున్నారు.

# ప్రకృతి సాగు చేద్దాం... భూమిని బాగు చేద్దాం

## ప్రపంచానికి నమూనాగా ఎపిలో ప్రకృతి వ్యవసాయం చేపడుతున్నాం

## ప్రకృతి వ్యవసాయంతో ఆర్థికాభివృద్ధి సాధ్యమే

## ప్రకృతి సేద్యం-ప్రత్యామ్నాయ ఆహార పంటల ఉత్పత్తిపై ప్రపంచ ఆర్థిక సదస్సు రౌండ్ టేబుల్ సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, జనవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకృతి సాగు చేయాలని... భూమిని బాగు చేసేలా వ్యవసాయం, ఆహార ఉత్పత్తులను పండించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా ప్రకృతి సేద్యం, ప్రత్యామ్నాయ ఆహార పంటల ఉత్పత్తులపై హైలెవల్ మీటింగ్... అలాగే రౌండ్ టేబుల్ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు ఎపిలో ప్రకృతి సేద్యానికి తీసుకుంటోన్న చర్యలను వివరించారు. అలాగే గ్లోబల్ మార్కెట్లో నేచురల్ ఫుడ్ ప్రొడక్ట్స్‌కు ఉన్న డిమాండుకు తగ్గట్టు రాష్ట్రం ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను సిఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రకృతి ఆధారిత వ్యవసాయం చేసేందుకు పూర్తి స్థాయి సన్నద్ధంగా ఉంది. ప్రకృతి సేద్యం అనేది కేవలం ఒక వ్యవసాయ పద్ధతి మాత్రమే కాదు, వాతావరణ మార్పులను ఎదుర్కొనే ఒక శక్తివంతమైన ఆయుధం. రాష్ట్రంలో ఇప్పటికే 18 లక్షల మంది రైతులు 20 లక్షల ఎకరాల్లో ఎటువంటి ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ప్రకృతి సేద్యానికి సంబంధించి ప్రపంచానికే ఎపిని ఓ నమూనాగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ఎరువుల వినియోగం.. రసాయనాల వినియోగంతో చేసే వ్యవసాయంతో పోలిస్తే, ప్రకృతి వ్యవసాయం వల్ల పెట్టుబడి ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. రైతులకు మొదటి సంవత్సరం నుంచే అధిక నికర ఆదాయం లభిస్తోంది... రైతులు బలోపేతం కావడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది."అని ముఖ్యమంత్రి వివరించారు.

**పర్యావరణానికి మేలు చేసేలా... గ్లోబల్ మార్కెట్టుకు తగ్గట్టుగా..**

"ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమిలో కార్బన్ నిల్వ సామర్థం పెరుగుతుంది... అలాగే పర్యావరణానికి మేలు జరుగుతుంది. అలాగే నీటి వినియోగం తగ్గడంతో పాటు బయోడైవర్సిటీ పెరిగేలా చూసుకోవచ్చు. అలాగే భూసారం తగ్గకుండా భూమిని మరింత బలంగా పోషకాలు ఉండేలా చేసుకోవచ్చు. ఫార్మర్ టు ఫార్మర్ అనే పద్ధతిలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతి గ్రామానికి చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇక ప్రకృతి సేద్యంలో అనుభవజ్ఞులైన రైతులు ఇతర రైతులకు శిక్షణ ఇచ్చేలా వ్యవస్థను రూపొందించాం. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్లలో ఉన్న డిమాండ్‌ను అందిపుచ్చుకోవడానికి వీలుగా సరైన మార్కెటింగ్ వ్యవస్థను, సర్టిఫికేషన్ ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేస్తోంది. టెక్నాలజీని ఉపయోగించి రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకుంటున్నాం. అయితే ప్రకృతి సాగును ప్రోత్సహించేందుకు మెరుగైన పారిశ్రామిక పద్దతులు, ఆర్థిక ప్రోత్సాహకాలు అవసరం. వ్యాపార సంస్థలు తమ ఆర్థిక లాభాల పరంగానే కాకుండా... పర్యావరణాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్టులో ఉన్న డిమాండ్ ను అంచనా వేసుకుంటూ అంతర్జాతీయంగా రాష్ట్ర ఉత్పత్తులను ఎగుమతులు చేసేలా భారీ ప్రణాళికలతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ప్రకృతి సేద్యం ద్వారా పర్యావరణాన్ని కాపాడడంతో పాటు ఓ పెద్ద బిజినెస్ ఆపర్చునిటీగా నిరూపించే దిశగా ఎపిలోని రైతులను సిద్దం చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

# బడ్జెట్ సమావేశాల్లో అమరావతికి చట్టబద్ధత!

## పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడానికి రంగం సిద్ధం

**విజయవాడ,జనవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధతకు కేంద్రం సన్నద్దమవుతుంది. విభజన చట్టాల అనంతర పరిణమాలు, నిర్ణయాలకు అనుగుణంగా కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఎపిలో ఇప్పటికే దగ్గర,దగ్గర దశాబ్ద కాలం నుంచి అమరావతి రాజధానిగా ఉంది. దేశ మ్యాప్‌లో సైతం అమరావతిని ఎపి రాజధానిగా సూచించారు.అయితే సాంకేతిక అంశాల కారణంగా అమరావతి రాజధాని చట్టబద్దతకు అనుమతి రాలేదు. ఎపి తాజా కేంద్రమంత్రి మండలిలో ఈ అంశంపై కీలక నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.కేబినెట్ ఆమోదం తర్వాత పార్లమెంటులో బిల్లు పెట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలిసింది. ఎపి విభజన చట్టం పార్ట్2 కింద 5(1) నిర్ణయించిన తేదీ నుంచి పదేళ్లకు మించకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంటుంది. పార్ట్2 కింద 5(2) సబ్ సెక్షన్ 5(1)లో పేర్కొన్న గడువు ముగిసిన తర్వాత తెలంగాణ రాజధానిగా హైదరాబాద్ కొనసాగుతుంది.

ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ విభజన చట్టంలో సవరణ చేస్తారు. పార్ట్ 25(2) సబ్‌సెక్షన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని ఏర్పాటవుతుంది అనేచోట అమరావతి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌కి నూతన రాజధాని ఏర్పాటైందని పేర్కొంటారు. వాస్తవానికి 10 ఏళ్లపాటు 2 రాష్ట్రాలకు రాజధానిగా ఉన్న హైదరాబాద్ గడువు 2024 జూన్ 2తో ముగిసింది. రాజధానిగా అమరావతిని ప్రకటించాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. రాజధాని ఎంపిక ప్రక్రియ, నిర్మాణాలపై కేంద్రానికి నోట్ అందజేసింది. ఏ తేదీ నుంచి రాజధానిగా ప్రకటించాలో కేంద్ర హోంశాఖ చెప్పాలంది.

2024 జూన్ 2 నుంచే రాజధానిగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. సంబంధిత కేంద్ర శాఖల నుంచి హోంశాఖ అభిప్రాయాలు కోరడంతో పలు మంత్రిత్వ శాఖలు ఇప్పటికే తమ అభిప్రాయాలు వ్యక్తపరిచాయి. పట్టణాభివృద్ధి, న్యాయ శాఖలు ఇంకా అభిప్రాయాలు చెప్పాల్సి ఉంది. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే రాజధాని ప్రకటించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టే ముందు కేబినెట్‌లో చర్చించి ఆమోదించనున్నట్లు తెలిసింది.

ఈ మేరకు కేబినెట్ నోట్ తయారీలో హోంశాఖ నిమగ్నమైనట్లు అధికారులు వెల్లడించారు. రాజధాని అమరావతి పనులు అత్యంత వేగంగా జరుగుతున్నది. దేశ విదేశాల నుంచి పెట్టుబడిదారులు వచ్చి ఇక్కడ తమ సంస్థల నిర్వహణకు ఎంఓయూలు చేసుకున్న సంగతి తెలిసిందే. డేటా సెంటర్ సహా ఎన్నో కంపెనీలు రానున్నాయి. ఇదిలా ఉండగా మరోవైపు రాజధాని అమరావతి నగర విస్తరణలో భాగంగా రెండో విడత భూసమీకరణకు యంత్రాంగం పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తోంది. తుళ్లూరు మండలంలో 3 గ్రామాలు, పల్నాడు జిల్లా అమరావతి మండలంలో 4 గ్రామాల పరిధిలో రైతుల నుంచి భూమి సమీకరిస్తున్నారు.

వారం - వర్జ్యం

22-01-2026, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం,ఉత్తరాషాఢ కార్తె
చవితి రా. 2.27
శతభిష మ. 2.24,
వర్జ్యం : సా. 6.39-7.43
దు.ఉ. 10.26-11.11,
2) మ. 2.58-3.43
రాహుకాలం - మ. 1.30-3.00

వార్తాఫలం

**మేషం:** నైపుణ్యంతో ప్రతిభతో మెదడుకు పదునుపెట్టి వ్యాపారంలో రావలసిన నష్టముల నుండి తప్పుకోగలుగుతారు.

**వృషభం:** ఇతరులకు మీరు ఇచ్చే సలహాలు వారికి ఎంతో ఉపకరిస్తాయి. ఇతరులు ఇచ్చే సలహాలు మీకు ఉపకరించవు.

**మిథునం:** ఉద్యోగస్తులు తమ తోటివారితో అప్రమత్తతో మెలగాలి. ఉద్యోగపరముగా రావలసిన సౌకర్యాలు ఇబ్బందులకు గురిచేస్తాయి.

**కర్కాటకం:** డాక్యుమెంట్లు, ముద్రణాపరమైన రాణిబాకీలు, భూమి, స్థిరాస్తుల సంబంధితమైన విషయాలు నిదానంగా సాగుతాయి.

**సింహం:** సంకుచిత మనస్తత్వము గల వ్యక్తులను దూరంగా ఉంచండి. మౌనం శ్రీరామరక్ష అవుతుంది.

**కన్య :** కుటుంబంలో చెప్పుకోదగిన మార్పులు ఏర్పడవు. అంతా మంచికే అనుకొని సర్దుకుపోవటం మంచిది.

**తుల :** ఓర్పు నేర్పులు మేలుచేస్తాయి. యుక్తితో సమస్యల వలయాల నుండి బయటపడతారు. ధనలాభం.

**వృశ్చికం:** సన్నిహితుల సహాయంతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. దీర్ఘకాలిక ఋణాలు తీరుతాయి.

**ధనుస్సు:** జీవిత భాగస్వామితో స్వల్ప విభేదాలు ఏర్పడతాయి. ఇతరుల విషయంలో జోక్యం వద్దు.

**మకరం:** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. సమయస్ఫూర్తితో మెలగడం చెప్పదగినది.వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కుంభం:** బంధువుల నుండి మాట సహాయం పొందుతారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**మీనం:** ప్రకృతి వైద్యం మేలుచేస్తుంది. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# చట్టసభలకు రాకపోతే నో వర్క్ - నో పే!

>> తున్న చట్టసభల సభాపతుల 86వ అఖిల భారత మహాసభలో ఆయన పాల్గొన్నారు. ప్రజలపట్ల శాసనవ్యవస్థ జవాబుదారీతనం అన్న అంశంపై అయ్యన్న ప్రసంగించారు. చట్టసభల్లో కొద్ది మంది శాసనసభ్యులు ఒక్క చర్చలో కూడా పాల్గొనలేదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. అది చాలదన్నట్టు, సభకు అస్సలు హాజరుకాని సభ్యుల్లో ఎక్కువ మంది క్రమం తప్పకుండా వేతనాలు, భత్యాలు మాత్రం తీసుకుంటున్నారని వివరించారు. ఈ విషయం ఒక సభాపతిగా తనకు ఎంతో వేదన కలిగిస్తుందని వ్యాఖ్యానించారు. ఇలాంటి అనైతిక ప్రవర్తనతో ప్రజల దృష్టిలో చులకన కాకుండా ఎలా ఉండగలుగుతాం అన్నారు. ఈ రకమైన అనైతిక ప్రవర్తనను ఎలా సమర్ధించగలుగుతామని అయ్యన్న ప్రశ్నించారు. ఈ రకమైన వ్యవహార శైలిని నిషేధించే నిబంధనలేవీ లేకపోవడంతో మాకొక మార్గం చూపించాలని లోక్‌సభ స్పీకర్‌ను కోరారు. దీనికోసం సహ సభాపతుల సలహాలను సైతం కోరుతున్నానని అయ్యన్న పాత్రుడు అన్నారు. ఇది కేవలం ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థకు సంబంధించిన సమస్య కాదనీ, ప్రజలు ఇలాంటి ఉదాహరణలు చూపించి ప్రజాప్రతినిధులందరినీ ఒకే కోవలోకి తీసుకువస్తారని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే విమర్శలు ఎవరికీ మినహాయింపు కాదని స్పీకర్ పేర్కొన్నారు.

ఈ విషయంలో తన వైపు నుంచి స్పీకర్ అయ్యన్నపాత్రుడు రెండు సూచనలను చేశారు. ఒకటి సభకు హాజరుకాని వారికి 'నో వర్క్ - నో పే' నిబంధన వర్తింపజేయటమన్నారు. ఉద్యోగులు విధులకు హాజరుకాకపోతే వారి వేతనాల్లో కోత వేసినట్టే, ప్రజాప్రతినిధుల జీత భత్యాల్లో సైతం కోతను విధించాలని ఈ సందర్భంగా సూచించారు. అప్పటికీ గుణపాఠం నేర్చుకోని ప్రజాప్రతినిధుల కోసం మరో అడుగు ముందుకు వేయాలన్నారు. వారిని మళ్లీ ప్రజా కోర్టులో నిలబెట్టడం తప్ప మరో మార్గం లేదని వెల్లడించారు.

**ప్రజలే సరైన గుణ పాఠం చెప్పాలి:**

దీనికి అవసరమైతే రాజ్యాంగాన్ని ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని సవరించి అయినా సరే ప్రజలకు తాము ఎన్నుకున్న ప్రతినిధులను వెనక్కు పిలిపించే హక్కు కల్పించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు. ఈ 'రైట్‌టురీకాల్' హక్కుతో ప్రజలే వారికి సరైన గుణ పాఠం నేర్పగలుగుతారని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులకు ఈ అధికారాలు, బాధ్యతలు ప్రజల నుంచి నేరుగా సంక్రమిస్తుండటంతో శాసన వ్యవస్థకు రాజ్యాంగంలో కీలకపాత్ర కట్టబెట్టారన్నారు.

ఇంత గురుతరమైన బాధ్యతలు, అధికారాలు ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధుల పట్ల ప్రజల్లో నమ్మకం నానాటికీ సన్నగిల్లుతోందని అయ్యన్న ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో మనం సైతం ఓ సారి ఆత్మవిమర్శ చేసుకోవాలని కోరారు. అప్పుడే, విధి నిర్వహణలో ప్రజల మెప్పు పొందగలుగుతామని వెల్లడించారు. ప్రజలు మనల్ని చిన్న చూపు చూసేలా తప్పిదాలు చేయకూడదని తెలిపారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా మరింత శ్రమించి, నిజాయితీగా, చిత్త శుద్ధితో, నిరంతరం పనిచేస్తూనే ఉండాలని తెలియజేశారు.

**కనీసం 60 రోజులైనా చట్ట సభలు జరగాలి,**

ప్రజల సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నప్పటికీ, దురదృష్టవశాత్తు చట్ట సభల పనిదినాలు మాత్రం ఏటికాయేడు తగ్గిపోతున్నాయని తెలిపారు. ఇది శాసన వ్యవస్థ అనారోగ్యానికి సూచిక అని స్పీకర్ అయ్యన్న వెల్లడించారు. ఏడాదికి కనీసం 60 రోజులైనా చట్ట సభలు పనిచేయాలని అభిప్రాయపడ్డారు. సభ తరచూ సమావేశమైతేనే సభ్యులు, ప్రశ్నోత్తరాలు, జీరో అవర్, స్వల్ప వ్యవధి ప్రశ్నలు, సావధాన తీర్మానాలు ఇలాంటి పలు సాధనాలతో ప్రభుత్వాన్ని నిలదీయగలుగుతారని గుర్తు చేశారు.

అంతేకాకుండా తద్వారా ప్రజలకు జవాబుదారీగా ఉండగలుగుతారని పేర్కొన్నారు. కమిటీలు కూడా తరచుగా చురుగ్గా సమావేశాలు జరపాలని సూచించారు. అప్పుడే, శాసనసభ ప్రాముఖ్యత, దాని ప్రయోజనం అందరికీ తెలుస్తుందన్నారు. శాసనసభ్యులు తమ విధులను ఏ మాత్రం నిర్వర్తించకపోవడం విచారకరమైన విషయం అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు విన్నవించారు.

# రూఫ్‌టాప్ సౌరవ్యవస్థల అమలు వేగవంతం చేయాలి

## మే నెలాఖరుకు 2లక్షల సౌరవిద్యుత్ కనెక్షన్లు పూర్తికావాలి

## ఎస్పీడిసిఎల్‌కు రాష్ట్ర సిఎస్ విజయానంద్ ఆదేశం

**తిరుపతి,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** గృహాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా రూఫ్‌టాఫ్ సౌరవిద్యుత్‌వినియోగాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సిఎస్ కె.విజయానంద్ ఎస్పీడి సిఎల్ అధికారులను ఆదేశించారు. రానున్న మేనెలాఖరుకు రాష్ట్రంలో 2లక్షల సౌరవిద్యుత్ కనెక్షన్లు పూర్తికావాలన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా పిఎం సూర్యఘర్,ముఫ్తిబిజ్లీ యోజనను సమర్థవంతంగా అమలుచేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ బుధవారం మధ్యాహ్నం తిరుపతిలోని ఎస్పీడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సంస్థ సిఎండి శివశంకర్‌లో తేటి, నెడ్కాప్ ఎండి ఎం.కమలాకర్‌బాబు, ఎస్పీడిసిఎల్ డైరెక్టర్ అయుబ్‌ఖాన్, తొమ్మిదిజిల్లాల ఎస్పీడిసిఎల్ సంస్థ ఎస్ఇలతో సౌరవిద్యుత్ ప్రాజెక్టుల పనుల పురోగతిపై సమీక్షించారు. ఫీడర్ సోలరైజేషన్, రూఫ్‌టాఫ్ సౌర ప్రాజెక్టుల అమలును క్షేత్రస్థాయిలో నిత్యం పర్యవేక్షించి నాణ్యతతో దీర్ఘకాలిక పనితీరును నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది మార్చినెలాఖరుకు 1.50లక్షల రూఫ్‌టాఫ్ సౌర కనెక్షన్లు పూర్తిచేయాలని, మేనెలాఖరుకు 2లక్షలు కనెక్షన్లు లక్ష్యంగా తీసుకుని పనిచేయాలన్నారు. నిర్ణీత సమయంలో లక్ష్యం పూర్తిచేయడానికి అధికారుల పర్యవేక్షణ ఉండాలని నిర్ధేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పునరుత్పాదక ఇంధన ప్రాజెక్ట్‌లు,రూఫ్‌టాఫ్ సౌరవ్యవస్థలు, ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ మౌళిక సదుపాయాల అమలును నిర్దిష్ట కాలపరిమితితో వేగవంతంచేయాలని ఎస్పీడిసిఎల్, నెడ్కాప్ ఎండిలను ఆదేశించారు. భూసేకరణ, లీజ్‌రిజిస్ట్రేషన్లు,శాఖల మధ్య అనుమతులు ప్రాజెక్టుల అమలును పూర్తిచేయాలని ఆయన స్పష్టం చేశారు. వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని పిఎంసూర్యఘర్, ముఫ్తిబిజ్లీ యోజన క్రింద అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలన్నారు.పిబ్రవరి రెండోవారంలో జరగనున్న కలెక్టర్ల సమావేశంలో ఈ ప్రాజెక్టు పురోగతిపై సమీక్షిస్తామన్నారు. వినియోగదారులకు అసౌకర్యం కలగకుండా వెంటనే మీటరింగ్ పూర్తిచేయాలని సిఎస్ దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి లోపాలు జరిగినా సంబంధిత డిఇలు,ఎడిఇలు వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని, వినియోగదారుల ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకుంటామని విజయానంద్ హెచ్చరించారు. పిఎం కుసుం క్రింద రాష్ట్రవ్యాప్తంగా 1,162.80 మెగావాట్ల సామర్థ్యంతో ఫీడర్ సోలరైజేషన్ ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని, సుమారు 2.93లక్షల వ్యవసాయ పంపుసెట్లు ఈ పరిధిలోకి వస్తాయన్నారు. యూనిట్‌కు సగటున 3.09 రూపాయుల టారిఫ్‌తో ఆమోదించబడిందని ఎస్పీడిసిఎల్ అధికారులు సిఎస్ విజయానంద్ దృష్టికి తీసుకువచ్చారు. 2.07లక్షల కుటుంబాలు ఎస్సీ,ఎస్టీలు ఉండగా 415.67 మెగావాట్స్‌పవర్ సామర్థ్యంతో రూఫ్‌టాఫ్ సౌరవిద్యుత్ వ్యవస్థలు అమర్చామని వివరించారు. పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకానికి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు.



బుధవారం తిరుపతిలో సౌరవిద్యుత్ ప్రాజెక్టుల పనుల పురోగతిపై అధికారులతో సమీక్షిస్తున్న సిఎస్ విజయానంద్

## జిల్లా వ్యాప్తంగా కార్డన్ సెర్చ్




గుంటూరు వార్త

# కూటమి పాలనలో చేనేత రంగం సంక్షేమం

# ప్రశ్నార్థకం!?

-చేనేత సొసైటీలకు రూ.201 కోట్ల బకాయిలు

-ఎన్నికల ఊసెత్తని ప్రభుత్వం



రేపల్లె-ప్రభాతవార్త

చేనేత సంఘాలు,కార్మికుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొంటున్న కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటున్నామనే ఆందోళన చేనేత పరిశ్రమలో నెలకొంది.ఏళ్ళతరబడి పేరుకుపోయిన బకాయిల చెల్లింపులకు మోక్షం లభించడంలేదు.మరో వైపు చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం లేదు.రాష్ట్రంలో 3 లక్షల మంది చేనేత కార్మికులు ఉన్నారు.1041 చేనేత సహకార సంఘాలు ఉంటే 300 సహకార సంఘాలు చురుకుగా పనిచేస్తున్నాయి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కుదేలైన చేనేత సహకార సంఘాలన్నీ పనిచేసేలా చర్యలు తీసుకోవల్సిందిపోయి నూతనంగా 54 సంఘాలను ఏర్పాటు చేసి మేనేజర్లను నియమించింది.ఎన్నికల నిర్వహణను విస్మరించింది.చేనేత సహకార సంఘాలకు 2018 సంవత్సరం నుంచి ఎన్నికలు జరగడంలేదు.తమ నైపుణ్యంతో చేనేత వృత్తిని కొనసాగిస్తుంటే భద్రత ప్రశ్నార్థకంగా మారిందని చేనేత కార్మికులు గగ్గోలు పెడుతున్నారు.భారతదేశ సంస్కృతిలో భాగమైన అతి పెద్ద అసంఘటిత రంగాలలో ఒకటైన చేనేత రంగానికి పాలకులు తగిన ప్రాధాన్యత ఇవ్వడంలేదనే ఆందోళన కార్మికులను వెంటాడు తోంది.చేతితో మగ్గం ఆధారంగా నూలు దారాల అల్లిక పూర్తి చేసి అందమైన వస్త్రాలను తయారు చేసే కుటీర పరిశ్రమగా గుర్తింపు పొందినప్పటికీ ఆదరణ ప్రశ్నార్థకంగా మారింది.చేనేత వృత్తి పరంగా నూలుకు అవసరమైన రంగులు అద్ది ప్రజల అభిరుచికి అనుగుణంగా దుస్తులను తయారు చేసే కార్మికులు ఆర్థిక పరంగా వాణిజ్యపరంగా ప్రభుత్వ ప్రోత్సాహన్ని అర్థిస్తున్నారు.రాజకీయ పార్టీలకతీతంగా తమ డిమాండ్ల సాధన కోసం చేనేత కార్మికులు,చేనేత శ్రేయోభిలాషులు సంఘటితంగా ఏర్పడి చేనేత రంగం పరిరక్షణ కోసం ఉద్యమ బాటలో పయనించాలనే ఆలోచనకు వస్తున్నారు.

**చేనేత పరిశ్రమ సంక్షేమం నెరవేరాలంటే..**

2013-2014 ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటి వరకూ చేనేత సహకార సంఘాలకు చెల్లించాల్సిన నూలు సబ్సిడీ,రిబేట్,పావలా వడ్డీ, త్రిఫ్ట్ ఫండ్,మార్కెటింగ్ ఇన్సెంటివ్‌కు సంబంధించి రూ.203 కోట్లు బకాయిలు పేరుకుపోయాయి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం కోటి 67 లక్షల రూపాయలు మాత్రమే విడుదల చేశారు.ఇంకా రూ.201 కోట్ల 33 లక్షలు బకాయిలు ఉన్నాయి.చేనేత రిజర్వేషన్ చట్టం అమలుకాని కారణంగా పవర్ లూమ్స్,వస్త్రాల మిల్లులు చేనేతకు కేటాయించిన 11 రకాల వస్త్రాలను తయారు చేసి చేనేత పరిశ్రమ సంక్షోభానికి కారణమవుతున్నా యని కార్మికవర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. 1985 చేనేత రిజర్వేషన్ యాక్టును ఖచ్చితంగా అమలు చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.ఆర్టికల్ 43 ప్రకారం గ్రామీణ కుటీర పరిశ్రమలలో చేనేత పరిశ్రమకు స్థానం కల్పించి నందున ఎటువంటి పన్ను వసూలు చేయకూడదనే నిబంధనను కార్మిక వర్గం గుర్తు చేస్తోంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత పరిశ్రమపై విధించిన జిఎస్‌టిని ఉపసంహరించుకోవాలని కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.చేనేత పరిశ్రమకు ప్రసిద్ధి చెందిన ధర్మవరంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి ఏనాటి నుంచో డిమాండ్ చేస్తోంది.సొంత మగ్గం ఉన్న వారికి అద్దె మగ్గంపై పనిచేసే కార్మికులకు,ఉపవృత్తుల కార్మికులకు విధిగా నేతన్న భరోసా కింద రూ.36 వేలు మంజూరు చేయాలని కోరుతున్నారు.ప్రభుత్వ రంగాలలో పనిచేసే ఉద్యోగులు,దేవాలయాలలో, పాఠశాలల్లో చేనేత వస్త్రాలను వినియోగించేలా చట్టం తీసుకువస్తే చేనేత సంక్షేమం గాడిలో పడుతుందని కార్మిక వర్గాలు అభిప్రాయపడు తున్నాయి. కార్మికులు కోరిన విధంగా చేనేతను జౌళి శాఖ నుంచి వేరుచేసి చేనేత పరిశ్రమను రక్షించాల్సి ఉంది.చేనేతకు ప్రత్యేక బ్యాంకును ఏర్పాటు చేసి సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలి.రుణం మంజూరు చేసిన ప్రతి సారీ సబ్సిడీని అందించాలని కోరుతున్నారు.చేనేత ఎగ్జిబిషన్లలో పవర్‌లూమ్ వస్త్రాలను విక్రయించ కుండా చేనేత వస్త్రాల విక్రయాలు జరిగేలా చూడాలి.విజయవాడలోని ఆప్కో షోరూమ్‌లో మాత్రమే చేనేత దుస్తుల విక్రయాలపై రిబేటు పథకం వర్తిస్తోంది.చేనేత సహకార సంఘాలలోని విక్రయ కేంద్రాలలో రిబేటు పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తే చేనేత సంఘాల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయి.చేనేత పరిశ్రమ చవిచూస్తున్న సమస్యల పరిష్కారం కోసం ప్రతి 4 నెలలకోసారి రాష్ట్రంలోని చేనేత కార్మిక సంఘాలను అఖిలపక్షం కిందకు తీసుకువచ్చి చర్చలు జరిపే విధంగా చేనేత మంత్రి ప్రణాళికను రూపొందించాలని ఆయా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. జిల్లాల వారీగా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అఖిలపక్ష కమిటీలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.చేనేత పరిశ్రమ సంక్షేమం సాధ్యపడాలంటే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.2 వేల కోట్లు కేటాంచాలి.చేనేత కార్మికులు ఇళ్ళ సమస్యను ఎదుర్కొంటున్నారు.ప్రతి కార్మిక కుటుంబానికి 3 సెంట్ల ఇళ్ళ స్థలం కేటాయించి వర్క్ షెడ్లుతో కలిపి పక్కా గృహ నిర్మాణం చేపట్టాలని కార్మిక సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. రూ.2 వేలు ఉన్న సిల్క్ రాయితీని రూ.3 వేలకు పెంచాలి.సొంత మగ్గం ఉన్న వారితో పాటు మగ్గాల షెడ్లుల్లో పనిచేసే వారికి,ఉపవృత్తుల వారికి ఉచితంగా 200 యూనిట్లు విద్యుత్ పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.సబ్సిడీతో కూడిన ముద్ర రుణాలు మంజూరు చేయాలి.చేనేత మహిళలకు సంబంధించి ప్రసూతి సమయంలో 6 నెలల పాటు నెలకు రూ.5 వేలు మంజూరు చేయాలని సూచిస్తున్నారు.కడప జిల్లా మైలవరంలో కేటాయించిన 60 ఎకరాలు,వెంకటగిరికి సమీపంలో బంగారుపేటలోని 50 ఎకరాల భూమిలో చేనేత వస్త్ర ఉత్పత్తులు ప్రారంభించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ డిమాండ్ చేశారు.గడచిన 10 సంవత్సరాలలో అప్పుల భారం తట్టుకోలేక ఆత్మ హత్య చేసుకున్న కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని ఆయన కోరారు.50 శాతం సబ్సిడీతో రంగులు, రసాయనాలు,నూలు అందించాలన్నారు.50 సంవత్సరాల వయసు దాటిన చేనేత దంపతులిరువురికీ చేనేత గుర్తింపు కార్డు ఆధారంగా చేనేత పెన్షన్ మంజూరు చేయాలని ఆయన చెప్పారు.వాయు,ధ్వని,నీటి కాలుష్యాల వలన అంటు వ్యాధులు ప్రబలుతున్నాయని ప్రపంచ పర్యావరణ శాస్త్రజ్ఞులు పేర్కొంటు న్నారు.నీటి కాలుష్యం వలన 30 శాతం వ్యాధులు వస్తున్నాయి.నీటిలో వాడే రసాయ నాలు,రంగుల వలన వ్యాధులు ప్రబలు తున్నాయి.చేనేత వస్త్రాలను మాత్రమే వాడేవిధంగా చర్యలు తీసుకుంటే అంటు వ్యాధులను నివారించవచ్చునని బాలాజీ తెలిపారు.చేనేత పరిశ్రమ రక్షణ,కార్మికుల పరిరక్షణకై సమగ్ర ప్రణాళికను రూపొందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నగర కమిషనర్ మయూర్ అశోక్



**గుంటూరు కార్పొరేషన్, జనవరి 21 (ప్రభాతవార్త) :** కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి, గుంటూరు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ను మర్యాదపూర్వకంగా బుధవారం గుంటూరు నగర కమిషనర్ మయూర్ అశోక్ కలిసి పూల మొక్క అందించారు. గుంటూరు నగర కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన మయూర్ అశోక్ గుంటూరు నగరంలో చేపడుతున్న, భవిష్యత్తులో చేపట్టనున్న ప్రాజెక్టులకు సంబంధించి, గుంటూరు నగరాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని తో చర్చించారు. గుంటూరు నగర సమగ్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంతో అవసరమని కమిషనర్ కోరారు. కేంద్ర ప్రభుత్వం సహకారం అందించేందుకు సానుకూలంగా ఉందని, గుంటూరు అభివృద్ధికి పూర్తి సహకారం ఉంటుందని పెమ్మసాని భరోసా ఇచ్చారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా, గుంటూరు అభివృద్ధికి తేలక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ కలయిక తో గుంటూరు ప్రజలకు ఒక సందేశం అందించారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు వెస్ట్, జనవరి 21,ప్రభాతవార్త:** తిరుపతి కలెక్టరేట్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బాల్య వివాహాలను నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన బాల్య వివాహ విముక్తి ప్రచార కలెక్టరేట్‌లో తిరుపతి జిల్లాలో మహిళలు, పిల్లలు, వికలాంగులు, వృద్ధులకు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీ చైర్‌పర్సన్ కమిటీ సభ్యుల అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో కమిటీ



రథం.. ను ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మహిళా, శిశు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ కమిటీ సభ్యులు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సహచర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్రమైన ప్రభావం చూపుతాయని, వాటి నిర్మూలనకు ప్రభుత్వంతో పాటు సమాజమంతా బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలను చైతన్యపరిచేలా ఈ ప్రచార రథం విస్తృతంగా తిరుగుతూ అవగాహన కల్పించనుందని తెలిపారు. అనంతరం తిరుపతి సభ్యులతో కలిసి ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొన్నారు. ఈ సమావేశంలో పథకాల అమలు తీరు, లబ్ధిదారులకు చేరువయ్యే విధానం, పెండింగ్ అంశాలు, మెరుగుదల చర్యలపై అధికారులతో సవివరంగా చర్చించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా, సమర్థవంతంగా చేరేలా అధికార యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. మహిళలు, పిల్లలు, వికలాంగులు మరియు వృద్ధుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా శాసనసభ కమిటీలు కట్టుదిట్టంగా పనిచేస్తున్నాయని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు.

## శ్రీనివాసంలో శివయ్య అరాచకం



- వసతి ముసుగులో అక్రమాల జాతర..
- నిబంధనలకు విరుద్ధంగా పీజీ హాస్టళ్ల నిర్వహణ
- అనుమతులు తీసుకోకుండా అరాచక కార్యక్రమాలు
- పార్కింగ్ లేకుండానే రోడ్డుపైన వాహనాలు
- వంటకు గృహ అవసరాల సిలిండర్ల వినియోగం
- పీజీ వసతి గృహంలో నిత్యము ఏదో ఒక ఘర్షణ

**కన్నెత్తి చూడని పోలీసులు, అధికారులు**

**గుంటూరు,జనవరి21,ప్రభాతవార్త:** పీజీ వసతి గృహం నిర్వహించాలంటే కొన్ని అనుమతులు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. దైవం పేరుతో నడుస్తున్న వసతిగృహం.నిర్వహిస్తున్న శివుడు, శ్రీనివాసుడు చేస్తున్న అరాచకాలపై బ్రాడీపేటలో చర్చ నడుస్తుంది. వసతి గృహం నిర్వహించాలంటే అందులో ఉండే పిల్లలకు రక్షణ కల్పించడంతోపాటు వారు వినియోగించే వాహనాలకు పార్కింగ్ సౌకర్యం ఉండాలి. 11

## పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

### నగర కమిషనర్ మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, జనవరి 21, (ప్రభాతవార్త) :** గుంటూరు నగరంలో ఆర్‌ఐల వారీగా ఆస్తి పన్ను వసూళ్లపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని నూటికి నూరు శాతం పన్నులు వసూలు చేయాలని నగర కమిషనర్ కే మయూర్ అశోక్ అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా



బుధవారం పెదపలకలూరు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ఆస్తి పన్ను, పారిశుధ్య పనులు, తాగునీటి సరఫరా తదితర అంశాలపై అధికారులకు పలు సలహాలు ఇచ్చారు. నగరంలో ప్రతి అసెస్మెంట్ నుంచి నూరు శాతం పన్ను వసూలు కావాలన్నారు. జిఎంసి లోని రెవెన్యూ డివిజన్ల వారీగా పన్ను వసూళ్లకు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. భవన వినియోగం ఆధారంగా ఆస్తి పన్ను ఉండాలన్నారు. తన రోజువారి పర్యటనలో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని హెచ్చరించారు. మెరుగైన పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. నగరంలో కలుషిత నీరు సరఫరా కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. త్వరలో అమృత్ 2.0 అమలు ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించే అవకాశం ఉంటుందని, అప్పటివరకు తాగునీటి సరఫరాకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశాలు జారీ చేశారు. నగరంలో రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చూడాలని, ప్రతిరోజు డోర్ టు డోర్ ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించాలని సూచించారు. ఉద్యోగ బాధ్యతలలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రోడ్లపై ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో డిప్యూటీ కమిషనర్ బి శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ రాంబాబు, ఎస్‌ఈ వెంకటేశ్వరరావు, సీఎం ఓ హెచ్ డాక్టర్ శాంతి కళ,ఈ ఈ వేణుగోపాల్, కార్పొరేటర్ సాంబిరెడ్డి, అన్ని విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తెనాలి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుదాం

### ప్రభుత్వ అధికారులతో మంత్రి నాదెండ్ల సమీక్ష

**తెనాలి మున్సిపాలిటీ జనవరి21(ప్రభాతవార్త):** తెనాలి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉంచడానికి ప్రత్యేక కార్యక్రమాలు పలు అభివృద్ధి పనులను చేపట్టబోతున్నట్లు స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు బుధవారం పట్టణంలోని కొత్తపేటలో గల రామకృష్ణ కవి కళాక్షేత్రం పక్కన ఉన్న సివిఏపియు(కాన్సెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్) కార్యాలయం నందు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ముఖ్యంగా ప్రజా అవసరాలకే ప్రాధాన్యం ఇస్తూ,అధికారుల సమన్వయంతో అభివృద్ధి సాధించటమే లక్ష్యమన్నారు.నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధి దృష్టి,ప్రణాళికల అమలు, వివిధ శాఖల సమన్వయంత ప్రజా అవసరాలకు అనుగుణంగా కార్యక్రమాల రూపకల్పన, పర్యవేక్షణ చేపట్టటం ప్రభుత్వ అధికారుల బాధ్యతన్నారు.ప్రత్యేకంగా ప్రజా సమస్యలపై శాఖల వారీగా సమీక్ష,కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి,ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరే విధానాలు, పరిపాలనా సమన్వయం,వేగవంతమైన అమలుపై చర్చ,క్షేత్రస్థాయిలో ఫలితాలు కనిపించాలనే లక్ష్యంతో,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండాఅధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తెనాలి మండల తాసిల్దార్ కెవి. గోపాలకృష్ణ,మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు,పట్టణ ఆరోగ్యానికి గారి ఎం ఏసుబాబు పలువురు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం నందు, వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన మంత్రి నాదెండ్ల మనోహర్.ఈ సందర్భంగా బాధితులతో,అర్జీలు పరిశీలించి త్వరగా పరిష్కారమయ్యే విధంగా ఆదేశాలు ఇస్తానని హామీ ఇచ్చారు.



## మంగళగిరి పరిధిలో గంజాయి గ్యాంగ్

# 15 మంది అరెస్టు

**మంగళగిరి, జనవరి 21, ప్రభాతవార్త:**

మంగళగిరి గ్రామీణ పరిధిలో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న గ్యాంగ్‌ను మంగళగిరి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ వివరాలు వెల్లడించారు.మంగళగిరి పట్టణ పరిధిలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు ప్రత్యేక దాడులు నిర్వహించామని, ఈ దాడుల్లో మొత్తం 15 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో 7 మంది గంజాయి విక్రయదారులు, మిగిలిన 8 మంది గంజాయి వినియోగదారులుగా గుర్తించినట్లు చెప్పారు. నిందితుల వద్ద నుంచి మొత్తం 4.2 కిలోల



గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో విజయవాడ, దుగ్గిరాల, మంగళగిరి, కాజా తదితర ప్రాంతాలకు చెందిన వారు ఉన్నారని ఎస్పీ వెల్లడించారు.గంజాయి విక్రయించడమే కాకుండా వినియోగించడమూ నేరమేనని ఎస్పీ వకుల్ జిందాల్ స్పష్టం చేశారు. గంజాయి కేసుల్లో ప్రతి ఒక్కరిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, తప్పనిసరిగా జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు.గత నాలుగు నెలల కాలంలోనే 220కు పైగా గంజాయి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయి మత్తు వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతుందని పేర్కొంటూ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గంజాయి విక్రయాలు లేదా వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ సూచించారు... ఎస్పీ తో పాటు మంగళగిరి గ్రామీణ సీఐ ఏవీ బ్రహ్మం, గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ పాల్గొన్నారు.

## ఉత్కంఠ బరితంగా మంగళగిరి ప్రీమియర్ లీగ్4 ఫైనల్ మ్యాచ్

**విజేతలకు బహుమతులు అందజేసిన భారత మాజీ క్రికెటర్ వెంకటపతిరాజు, మంత్రి అనగాని**

**ప్రథమ బహుమతి రూ. 3 లక్షలు, ద్వితీయ బహుమతి రూ. 2 లక్షలు, తృతీయ బహుమతి రూ. లక్ష నగదు.**

మంగళగిరి, జనవరి 21, ప్రభాతవార్త: ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న ప్రీమియర్ లీగ్ సిజన్ 4 పోటీలలో వల్లభనేని వెంకటరావు యూత్ జట్టు విజేతగా నిలిచింది. సీకే వారియర్స్ వర్సెస్ వల్లభనేని వెంకటరావు యూత్ జట్ల మధ్య ఎంతో ఉత్కంత బరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో వల్లభనేని వెంకటరావు యూత్ జట్టు 4 వికెట్ల




తేడాతో గెలుపొందింది. మొదట ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, కాకర్ల సురేష్ ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకోని జాతీయ గీతాలాపనతో ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. ఫైనల్ మ్యాచ్ ను తిలకించిన అనంతరం గెలు పొందిన విజేతలకు నగదు బహు మతులు, ట్రోఫీలు అందజేశారు. ఫైనల్ మ్యాచ్‌తో క్రికెట్ స్టేడియం సందండిగా మారింది. పోటీలను తిలకించేందుకు యువత, క్రీడాభిమానులు, ప్రజలు, మహిళలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. డిసెంబర్ 21వ తేదీ నుంచి జనవరి 21వ తేదీ వరకు పోటీలను అద్భుతంగా నిర్వహించిన నిర్వా హకులను భారత మాజీ క్రికెటర్ వెంకటపతిరాజు, ఎంపీ సానా సతీష్, మంత్రులు అనగాని సత్యప్రసాద్, వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, ఎం.ఎస్ రాజు, కాకర్ల సురేష్, ముత్తుమల అశోక్ రెడ్డి, శాప్ ఛైర్మన్ రవినాయుడు అభినందించారు. ఫైనల్ మ్యాచ్‌ను 15 ఓవర్లకు నిర్ణయించగా టాస్ గెలిచిన వల్లభనేని వెంకటరావు యూత్ జట్టు సీకే వారియర్స్ ను బ్యాటింగ్ కు ఆహ్వానించింది. బ్యాటింగ్ కు దిగిన సీకే వారియర్స్ జట్టు 15 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి గాను 122 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ కు దిగిన వల్లభనేని వెంకటరావు యూత్ జట్టు 14.2 ఓవర్లలోనే 125 పరుగులు చేసి సీకే వారియర్స్ పై గెలుపొందింది. ఫైనల్ మ్యాచ్ లో 50 పరుగులు చేసిన అశోక్ కుమార్ మ్యాన్ ఆఫ్‌దిమ్యాచ్ ను గెలుచుకున్నారు. తృతీయ స్థానం కొరకు మురళీ లెవెన్ పార్క్ రోడ్ వర్సెస్ తోతా ద్రి గ్లాడియేటర్స్ జట్టుల మధ్య జరిగిన మ్యాచ్ లో తోతా ద్రి గ్లాడియేటర్స్ జట్టు విజయం సాధించింది. 23 బంతుల్లో 43 పరుగులు చేసిన షాలెమ్ రాజు >> 11

## ఆక్రమణల తొలగింపు పేరుతో పేదల పొట్టకొట్టొద్దు...

మాచర్ల, జనవరి 21 ప్రభాతవార్త: ఆక్రమణల తొలగింపు పేరుతో పేదల పొట్టకొడితే ఊరుకోమని మాచర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి యరమల రామచంద్రారెడ్డి అన్నారు. గత కొన్ని రోజులుగా మాచర్లలో ఆక్రమణల తొలగింపు పేరుతో పేదలు పొట్టకూటి కోసం చేసుకుంటున్న చిరు



వ్యాపారాలకు ప్రత్యామ్నాయం చూపకుండా కూల్చివేయడం దారుణమన్నారు. సంవత్సర కాలంగా దీని గురించి సర్వే చేసి హద్దులు వేసి నష్టపోయేవారికి ప్రత్యామ్నాయం చూపకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలను, యార్డు, ఆర్అండ్‌బీ, మున్సిపల్ క్వారీ స్థలంలో కాంప్లెక్సులు కడితే ఉపాధి కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయం దొరుకుతుంది. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రెంటచింతల పార్టీ అధ్యక్షుడు దొడ్డా శ్రీనివాసరావు, మైనార్టీ నాయకులు షేక్ షకీరాలి తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంపై రైతులకు శిక్షణ

మాచర్ల, జనవరి 21 ప్రభాతవార్త: రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమాన్ని మాచర్ల మండలం రాయవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా శిక్షణ కేంద్రం వ్యవసాయాధికారి ఎం.అరుణ మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతిలో భూసారాన్ని పెంపొందించుకోవాలంటే పచ్చిరొట్ట, పైర్లు, పంట అవశేషాలను కాల్చి వేయకుండా కుళ్లబెట్టుకోవాలన్నారు. దీంతో జీవన, రసాయన మందుల వాడకం 20 శాతం తగ్గుతుందని తెలిపారు. నేలలో సేంద్రియ కర్బనం పెంచుకోవాలన్నారు. వివిధ ప్రభుత్వ పథకాలను రైతులకు వివరించారు.



కార్యక్రమంలో మాచర్ల మండల వ్యవసాయాధికారి డి.పాపకుమారి, గ్రామ సర్పంచ్ పెండ్లి వెంకటకుమారి, వ్యవసాయ విస్తరణాధికారి ఎం.మార్కండేయులు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.శివానాయక్, రాయవరం గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాలకు ఎస్సీ కమిషన్ విస్తృత సేవలు: ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

మాచర్ల, జనవరి 21 ప్రభాతవార్త: అణగరిన వర్గాలకు ఎస్సీ కమిషన్ అలుపెరుగని సేవలు అందించాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం విజయవాడలోని రాష్ట్ర ఎస్సీ కమిషన్ కార్యాలయంలో ఎస్సీ కమిషన్ మెంబర్‌గా మేకల దాసు ప్రమాణ స్వీకారోత్సవం అతిరథ, మహారథుల సమక్షంలో వేడుకగా జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్యఅతిథిగా



పాల్గొని దాసును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ హయాంలో దళితులపై జరిగిన దమనకాండను పూర్తిస్థాయిలో విచారించి, బాధితులకు న్యాయం చేయాలని ఆకాంక్షించారు. పిన్నెల్లి గ్రామంలో వ్యక్తిగత కారణాలతో జరిగిన తగాదాకు వైసీపీ రాజకీయ రంగు పులమడాన్ని ఆయన ఖండించారు. ఎస్సీ కమిషన్ పదవులకు వన్నెతెచ్చేలా ప్రజలకు సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారోత్సవంలో మాచర్ల నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి పెట్టుబడులు తేవడంలో మంత్రి లోకేష్ కృషి భేష్: మధుబాబు

మాచర్ల, జనవరి 21 ప్రభాతవార్త: గ్రీన్ ఎనర్జీ రంగంలో 2029 నాటికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నట్లు మధుబాబు



అన్నారు. ఆయన కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సీఐఐ ఆధ్వర్యంలో దావోస్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగిందన్నారు. క్లీన్ ఎనర్జీ రంగంలో ఏపీ ఇప్పటికే రూ.5.22 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించిందన్నారు. తద్వారా పునరుత్పాదక శక్తి, అనుబంధ రంగాల్లో 2.7 లక్షల ఉద్యోగాలు రానున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## 'మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి'



మాచర్ల, జనవరి 21 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నెల 23న లోకేష్ జన్మదిన వేడుకలు గ్రామ, వార్డు, బూత్ ఇన్‌ఛార్జులు సమయంలో వేడుకలు జరపాలన్నారు. కూటమి పార్టీల వారిని కలుపుకుని ఆట్టహాసంగా వేడుకలను, సేవా కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించాలని సూచించారు.

## శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ట్రస్టు బోర్డు సభ్యుల నియామకం

మాచర్ల, జనవరి 21 ప్రభాతవార్త: పల్నాటి ప్రజల ఆరాధ్యదైవం మాచర్ల శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యుల నియామక వివరాలను బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ వెల్లడించారు. తొమ్మిది మందితో కూడిన ట్రస్టు బోర్డు ప్రమాణ స్వీకారం అనంతరం, స్వామి వారి నిత్య కైంకర్యాలలో భాగస్వామ్యం పంచుకోవాలి. ఈ సందర్భంగా నూతనంగా నియమించబడిన సభ్యులకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అభినందనలు తెలిపారు.

## రీసర్వే సమయంలో రైతులు అందుబాటులో ఉండాలి

కారంపూడి, జనవరి 21 ప్రభాతవార్త: రైతుల భూములకు రీసర్వే చేసే సమయంలో తమ భూములకు అందుబాటులో ఉండాలని తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. బుధవారం ఆయన మండలంలోని



చిన్నగార్లపాడు, చింతపల్లి గ్రామాల్లో జరుగుతున్న రీసర్వే భూములను పరిశీలించారు. రైతుల భూములకు అందుబాటులో ఉండటం వల్ల సర్వే సిబ్బందికి ఆటంకం లేకుండా ఉంటుందని సర్వే చేసిన మరుక్షణం రైతుల అర్జీ పత్రాలు, భూహక్కు పత్రాలు ఇవ్వడానికి సానుకూలంగా ఉంటుందని తెలిపారు. రైతులు రీసర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మండల సర్వేయరు సులోమాన్‌ఖాన్, సిబ్బంది పాల్గొన్నారు.

## కారంపూడి సీఐగా శరత్‌బాబు బాధ్యతల స్వీకారం



కారంపూడి, జనవరి 21 ప్రభాతవార్త: కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా శరత్‌బాబు బాధ్యతలు చేపట్టారు. ఆయన నరసరావుపేట స్పెషల్ బ్రాంచ్ నుంచి కారంపూడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సీఐ టీవీ శ్రీనివాసరావు నరసరావుపేట స్పెషల్ బ్రాంచ్‌కి బదిలీ అయ్యారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని సీఐ పేర్కొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## ఇంటర్ పరీక్షలను సజావుగా జరపాలి: పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

నరసరావుపేట, జనవరి 21 ప్రభాతవార్త :జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించాలని కలెక్టర్ కృత్తికా శుక్లా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఈనెల 23న ప్రారంభమై మార్చి 24 వరకు జరగనున్నాయి. ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నారు. జిల్లాలో మొదటి సంవత్సరం చదువుతున్న



విద్యార్థులు 16,594 మంది, రెండవ ఏడాది చదువుతున్న విద్యార్థులు 15,628, ఒకేషనల్ చదువుతున్న విద్యార్థులు 1,146, వోకేషనల్ రెండవ ఏడాది చదువుతున్న విద్యార్థులు 1,008, మొత్తం కలిపి 34,376 మంది విద్యార్థులు, 79 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం బుధవారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం నిర్వహించారు. పరీక్షల సన్నద్ధత, నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ కృతికా పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా మాట్లాడుతూ, పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలకు భద్రత కల్పించాలని, పేపర్ల పంపిణీ విషయంలో పోలీసుల బందోబస్తు మధ్య ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు రెవెన్యూ శాఖ డీ.టీ స్థాయి అధికారి, పోలీస్ శాఖలో ఏ.ఎస్.ఐ స్థాయి అధికారులతో మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలకు సంబంధించి పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు మంచినీరు అందించాలని తెలిపారు. వేసవి దృష్ట్యా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ, మున్సిపల్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఆర్టీసీ, విద్యుత్ సౌకర్యం అందుబాటులో ఉంచాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతంలో ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షలలో మాస్ కాపీయింగ్ జరక్కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డీ.ఈ.వో సంబంధిత శాఖ అధికారులందరితో సమన్వయం చేసుకొని, తగినంత సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ ఆర్జెడి పద్మ, డి.ఐ.ఈ.ఓ నీలావతి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.రవి, డిఈసి సభ్యులు వేణు, రమణ, మున్సిపల్ అధికారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించిన 2026 క్యాలెండర్ సోమవారం కలెక్టర్ కృతిక ఆవిష్కరించారు. ప్రజలకోసం ప్రభుత్వం అందిస్తున్న 500 రకాల సేవల గురించి క్యాలెండర్ లో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫొటోతో కూడిన ఈ క్యాలెండర్ జిల్లాలోని 538 స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డులలో బుధవారం నుంచి ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు జిల్లా అధికారి ఎం.వెంకట రెడ్డి పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలు, నిర్ణేతలు

పెదకూరపాడు జనవరి 21 ప్రభాతవార్త: 75 తాళ్లూరు, గారపాడు, జిలా పరిషత్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో ప్రవాస ఆంధ్రులు మాగులూరి భానుప్రకాష్ ముచ్చటించారు.. సమయపాలన, పోటీ ప్రపంచం, ప్రయత్న స్ఫూర్తి, సత్ప్రవర్తన, సామాజిక భాద్యత అంశాలపై అవగాహన, ముఖాముఖీ సమావేశం బుధవారం నిర్వహించారు.. నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలు..



భాద్యత, క్రమశిక్షణ, పట్టుదల తో చదువుకొని పుట్టి పెరిగిన ప్రాంతానికి, లక్షలాది మందికి స్ఫూర్తిగా నిలవాలని విద్యార్థులను కోరారు.. ఉన్న అవకాశాలను అందిపుచ్చుకొని, ఉన్నత లక్ష్యాలతో, సంపూర్ణ అవగాహనతో, ఖచ్చితమైన సమాచారంతో విద్యార్థులు జీవన ప్రమాణాలు పెంచుకొని సమాజానికి దిశానిర్దేశం చేయాలని కోరారు. భాద్యత గల పౌరుల మేధస్సే సమాజ శ్రేయస్సు. సాటి వారి గురించి స్పందించే గుణమే నిజమైన నాయకత్వం..విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. ప్రపంచవేదికపై భారతీయులు అన్ని రంగాలలో తమ సత్తా చాటుతూ రాణించటం స్ఫూర్తిగా ఈ తరం విద్యార్థులూ పురోగమించాలని కాంక్షి ంచారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు

### సందర్భంగా విద్యార్థులకు పోటీలు - విజేతలకు బహుమతుల ప్రదానం

అచ్చంపేట జనవరి 21 (ప్రభాతవార్త): నేషనల్ ఓటర్స్ డే (25012026) సందర్భంగా "మై ఇండియా – మై ఓట్" అనే అంశంపై అచ్చంపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈరోజు వక్తృత్వ, వ్యాసరచన మరియు డ్రాయింగ్ (పెయింటింగ్) పోటీలు నిర్వహించడం జరిగింది.
ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అచ్చంపేట డిప్యూటీ తహసిల్దార్ శ్రీ జానీ బాషా గారు, మండల విద్యాశాఖ అధికారులు శ్రీ వై. ప్రసాదరావు గారు, శ్రీ ఎం. గణేష్ గారు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓటు హక్కు విలువను చిన్ననాటి నుంచే విద్యార్థులు అవగాహన చేసుకోవడం దేశ భవిష్యత్తుకు ఎంతో అవసరమని తెలిపారు.




**విజేతల వివరాలు:**
వక్తృత్వ, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో జూనియర్స్ మరియు సీనియర్స్ విభాగాల్లో పలువురు విద్యార్థులు విజేతలుగా నిలిచారు.
వక్తృత్వ పోటీల్లో మనుశ్రీ (ZPHS చింతపల్లి), అథియా బాను (MPUPS కస్తాల), ఎస్‌కే సమీరా (KGBV అచ్చంపేట) విజేతలుగా నిలిచారు.
వ్యాసరచన పోటీల్లో జూనియర్స్ విభాగంలో జి. లీలాప్రవీణ్ కుమార్, ఎన్. సంతోష్ (ఇద్దరూ ZPHS అచ్చంపేట), డి. ధాక్షాయణి (MPUPS నిండుజర్ల) విజయం సాధించగా, సీనియర్స్ విభాగంలో టి. సుమశ్రీ (ZPHS అచ్చంపేట), బి. అజయ్ కుమార్ (PHS కొత్తపల్లి), పి. ప్రశాంత్ కుమార్ (ZPHS కొనూరు) గెలుపొందారు.
డ్రాయింగ్ పోటీల్లో జూనియర్స్ విభాగంలో బి. శ్రీలక్ష్మి (PHS చింతపల్లి), ఎం. వెంకటలక్ష్మి (MPUPS నిండుజర్ల), అవంతిక (KGBV అచ్చంపేట) విజేతలుగా నిలిచారు. సీనియర్స్ విభాగంలో డి. లావణ్య (ZPHS కొండూరు), బాల అమూల్య (ZPHS అచ్చంపేట), టి. కోమలి (KGBV అచ్చంపేట) విజయం సాధించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కుపై అవగాహన మరింత పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

## బాల్యవివాహాల నిరోధంపై అవగాహన కార్యక్రమం

రొంపిచర్ల జనవరి 21 ప్రభాత వార్త:: బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగముగా నర్సరావుపేట ప్రాజెక్టులోని దొండపాడు గ్రామమునకు నరసరావుపేట ప్రాజెక్టు ఆఫీసర్ సి డి పి ఓ సందర్శించా రు. దొండపాడు3 అంగన్వాడి కేంద్ర పరిధిలో గల తల్లులకు బాల్య వివాహ రహిత



ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం నిర్వహించడం అయినది దీనిలో భాగముగా ఆడపిల్లలకు 18 సంవత్సరములు మగవారికి 21 సంవత్సరములు నిండే వరకు వివాహము చేయకూడదు వివాహం చేయటం వలన పుట్టే పిల్లలకు అంగవైకల్యంతో మరియు తక్కువ బరువుతో పుడతారని వివరించడమైనది దీని వలన తల్లి అనారోగ్యము దెబ్బతింటున్నది. బాల్య వివాహము చేసుకున్న ఎడల చేసుకున్న అమ్మాయి అబ్బాయి మరియు పురోహితుడు మరియు చర్చి పాస్టర్లు అబ్బాయి తల్లిదండ్రులు అమ్మాయి తల్లిదండ్రులు పెళ్లిలో పాల్గొన్న అందరూ శిక్ష అర్హులని తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ అయిన ఎన్ కాంత కుమారి, సూపర్వైజర్ జి పార్వతి, తల్లులు అంగన్వాడీ కార్యకర్త ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నది

## వైభవంగా శాంతి కళ్యాణం

నరసరావుపేట టౌన్, జనవరి 21 ప్రభాతవార్త : : నరసరావుపేట మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో వేంచేసి ఉన్న కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 12 వార్షికోత్సవ సందర్భంగా బుధవారం అత్యంత వైభవంగా శాంతి కళ్యాణం నిర్వహించారు. ఆలయ అర్చకులు సిహెచ్. భ్రమర కుమార్ శర్మ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. శాంతి కళ్యాణం మహోత్సవంలో పెద్ద సంఖ్యలో దంపతులు పాలొ న్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో



హాజరై స్వామివారిని దర్శించుకొని, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం నిర్వహించిన స్వామి వారి రథోత్సవం వైభవంగా జరిగింది. కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షి ంచారు.

## రాష్ట్ర రాజధాని పేరుతో కోట్ల రూపాయల స్కాం: వైసీపీ టాస్క్ ఫోర్స్ కమిటీ అధ్యక్షుడు సుధాకర్ బాబు

నరసరావుపేట, జనవరి 21 ప్రభాతవార్త : : రాష్ట్ర రాజధాని పేరుతో కోట్ల రూపాయల స్కాంకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్పడుతున్నారని వైసీపీ టాస్క్ ఫోర్స్ కమిటీ అధ్యక్షులు టిజే. సుధాకర్ బాబు విమర్శించారు. సంస్థాగత కమిటీల నిర్మాణ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం లో భాగంగా పల్నాడు జిల్లా వైసీపీ కార్యాలయంలో బుధవారం జిల్లా వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి





శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీనరసరావుపేటనియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సుధాకర్ బాబు పాల్గొని మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడుకి పేదలంటే గిట్టదన్నారు. ప్రజల పట్ల బాధ్యత లేని కూటమి ప్రభుత్వము ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తూ రాష్ట్రాన్ని ఆర్థికంగాచిన్నా భిన్నంచేసిందన్నారు. అప్పుగా తీసుకొచ్చిన వేల కోట్ల రూపాయలను కాంట్రాక్టర్ లకు ఇచ్చి కమిషన్ ల రూపంలో రాబట్టుకుంటున్నారని, ఈ రాష్ట్ర చరిత్రలో ఇది అతి పెద్ద స్కాం అని పేర్కొన్నారు. గతంలో వైఎస్. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో కులాలను చూడకుండా 38 పథకాల ద్వారా ఐదు సంవత్సరాల కాలంలో 5,56000 కోట్ల రూపాయలను ప్రజలకు డిబిటీ ద్వారా అందిచ్చారని చెప్పారు. పార్లమెంటరీ పరిశీలకులు పూనూరి గౌతమ్ రెడ్డి గారు మాట్లాడుతూ వైసీపీ సంస్థాగత కమిటీల నిర్మాణాన్ని త్వరిత గతిన పూర్తి చేయాలని పార్టీనాయకులకుపిలుపునిచ్చారు. డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూపార్టీ సంస్థాగత కమిటీల నిర్మాణ ప్రక్రియ నెలాఖరులోపు పూర్తిచేయాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా పార్టీని పటిష్ట పరిచి స్థానిక ఎన్నికలకు సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో నియోజవర్గ పరిశీలకులు అంజిరెడ్డి, నాగార్జున యాదవ్ పాల్గొని సమావేశంలో నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈశ్వర్ విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

నరసరావుపేట, జనవరి 21 ప్రభత వార్త ::కేసానుపల్లిలోని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పారిశ్రామిక సందర్శనలలో భాగంగా తెనాలిలోని కుమార్ పంప్స్ ప్రైవేట్ లిమిటెడ్ ను సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నాగమల్లేశ్వర రావు బుధవారం తెలిపారు. కుమార్




పంప్స్ ఫిట్టింగ్ డిపార్ట్మెంట్ విభాగాదిపతి మానుకొండ అన్వేష్ ఇన్సులేషన్ ఇంచార్జ్ రమణయ్య మాట్లాడుతూ నాణ్యమైన పంపు సెట్లు మరియు నీటి మోటార్లను తయారు చేయడంలో తమ కుమార్ పంప్స్ మోటార్స్ సంస్థ అగ్రగామిగా పేరొందిందని పేర్కొన్నారు. పంపు మరియు మోటారు సెట్లను తయారు చేసే విదానాన్ని విద్యార్థులకు ప్రత్యక్ష పద్దతిలో చూపించి, పంపుసెట్లలో ఉపయోగించే విడి భాగాల తయారీ మరియు తయారీలో ఉపయోగించే మెటీరియల్ గురుంచి, విడి భాగాలను వాడే పద్దతులను గురించి సవివరంగా తెలియజేశారు. ఈ సందర్శనలో కళాశాల సివిల్ ఇంజనీరింగ్ అద్యాపకుడుటి.వేణుగోపాలాచారి, సి.యస్.సి అధ్యాపకురాలు లంకా వెంకట దీప్తి, డిప్లొమా మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## వి.రెడ్డిపాలెంలో చర్చి ప్రారంభం

రొంపిచర్ల, జనవరి 21 ప్రభాతవార్త : : మండలంలో వి.రెడ్డిపాలెం గ్రామంలో బుధవారం కల్వరి ప్రార్థన మందిర చర్చిని జెరుషాలెం ఫాస్టర్స్ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు వి.శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో గల దైవజనుల ఐక్యత కోసం చర్చిని ప్రారంభించామని అన్నారు. ఏసుక్రీస్తు కరుణామయుడని అన్నారు. ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ, దయ, కరుణ కలిగియుండాలని క్రీస్తు బోధించారని అన్నారు. క్రీస్తు మార్గం ఆచరణీయమని అన్నారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి, క్రీస్తు గేయాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో జేరుషాలెం పాస్టర్స్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ బి.సాగర్ బాబు, సెక్రటరీ ఎం.అనీల్ కుమార్, జాయింట్ సెక్రటరీ పి.శ్యాంసన్,ట్రెజరర్ జె.బోసుబాబు, సభ్యులు, సంఘ

## 'మిట్టపల్లి' కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

యడ్లపాడు, జనవరి 21, ప్రభాతవార్త : మండలం బోయపాలెం గ్రామ సమీపంలోని మిట్టపల్లి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల నందు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ గోపి కృష్ణ మరియు కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ విభాగం వారి సంయుక్త ఆధ్వర్యంలో బి.టెక్.4వ సంవత్సరం చదువుతన్న సిస్ఇ, ఎఐ, డిఎస్, ఐటి అండ్ ఇసిఇ విద్యార్ధిని, విద్యార్దులకు జెడ్ ఎఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, అపోలో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, జోస్టు ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించటం జరిగిందన్నారు. ఈ



ఇంటర్వ్యూలలో కళాశాలకు చెందిన 57 మంది విద్యార్థిని, విద్యార్థులు ఎంపికైనారని, వీరికి వార్షికవేతనం సుమారు 3 లక్షల వరకు ఉంటుందని కంపెనీ హెచ్ అర్ ప్రతినిధులు ప్రకటించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ శ్రీ ఎం బి వి సత్యనారాయణ, వైస్‌ప్రెసిడెంట్ ఎమ్ కిషోర్ కుమార్ ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను అభినందించి ఈ పోటీ ప్రపంచం లో రాణించాలంటే ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకొని అన్ని రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరచాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎవో సిహెచ్ శ్రీనివాసరావు, టిపివో రె విజయ్‌కుమార్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం : మంత్రి సవిత

చిలకలూరిపేట, జనవరి 21, ప్రభాతవార్త: ఎన్టీఆర్ వర్ధంతితో మొదలై.. యువగళం అధినేత, భావితరాల భవిష్యత్ నాయకుడు, మంత్రి లోకేశ్ జన్మదినం వరకు 6 రోజులు ఘనంగా జాతీయస్థాయి ఎడ్ల పందేలు నిర్వహకులు సిద్ధమైన ప్రజానాయకుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు.జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలలో భాగంగా మూడోరోజు ప్రత్యేక అతిథులుగా రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళిశాఖల మంత్రి శ్రీమతి సవిత, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ.ఆంజనేయులు, జీడీసీసీ ఛైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావులు హాజరయ్యారు. పోటీలకు విచ్చేసిన మంత్రివర్యులు శ్రీమతి సవితను, చీఫ్ విప్ జీవీని, జీడీసీసీ ఛైర్మన్ మల్లిఖార్జునరావులను మాజీమంత్రి ప్రత్తిపాటి, ఎడ్లపందేల నిర్వాహకులు, రైతు సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎడ్ల పందేల్లో గెలుపొందిన ఎడ్ల విజేతలకు మంత్రి బహుమతులు , ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందచేశారు. అనంతరం వారు ఎడ్ల పందేలకు విచ్చేసిన రైతులు.. ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగించారు.



ఎడ్లపందేలకు రావాలని ప్రత్తిపాటి గట్టిగా చెప్పారు.ఎప్పుడూ చూడని ఎడ్ల పందేలను చూడటానికి గట్టిగా రావాలని ప్రత్తిపాటి తనను ఆహ్వానించారని, ఇక్కడకు వచ్చి చూశాక, మా రాయలసీమలో కూడా ఇంతటి ఘనంగా ఎడ్ల పందేలు నిర్వహించాలనే ఆలోచన వచ్చిందని సవిత సంతోషం వ్యక్తంచేశారు. ప్రత్తిపాటి పుల్లారావు స్వర్గీయ నందమూరి తారకరామారావు వద్ద శిష్యరికం చేశారని, అలాంటి గొప్ప నాయకుడి స్ఫూర్తితో ప్రత్తిపాటి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మనందరికీ



గర్వకారణమని సవిత అభిప్రాయపడ్డారు.అన్నిరకాల కనెక్టివిటీతో కూటమిప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందిరాష్ట్రానికి రైల్ కనెక్టివిటీ, పోర్టుల కనెక్టివిటీ, ఎయిర్ పోర్టుల కనెక్టివిటీ, జాతీయ రహదారుల కనెక్టివిటీతో కూటమిప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందని సవిత తెలిపారు. రాయలసీమను ముఖ్యమంత్రి చంద్రబాబు హార్టికల్చర్, ఇండస్ట్రియల్, అగ్రికల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతున్నారని ఆమె చెప్పారు. ఉభయగోదావరి జిల్లాల్లాగే పల్నాడు ప్రాంతాన్ని కూడా హార్టికల్చర్ హబ్ గా మారుస్తారన్నారు. కూటమిప్రభుత్వం రైతులకు ఎంతో చేస్తోందని, రైతులు ఎప్పుడు ఏ పంట ఎలా పండించాలనే దానిపై ఎప్పటికప్పుడు వారికి సమాచారం అందిస్తోందన్నారు. 2019-24లో రాష్ట్రంలో ఇలాంటి కార్యక్రమాలు ఎక్కడా జరగలేదని, పరదాలు చాటున తిరిగారని, గాల్లో పోతున్నా కింద ఉన్న చెట్లను నరికించారని సవిత ఎద్దేవాచేశారు. ఇప్పుడున్నది రైతుల పక్షపాత ప్రభుత్వమని, కాబట్టే రైతులకు సంతోషాన్నిచ్చే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో కోలాహలంగా జరుగుతున్నాయని ఆమె స్పష్టంచేశారు. అసెంబ్లీలో, బయట తామెలా ప్రవర్తించాలో నేర్పించింది హెడ్మాస్టర్. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు గారికి ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నట్టు సవిత తెలిపారు. పల్నాడు జిల్లాలో కూరగాయలు, పండ్లతోటల సాగును ప్రోత్సాహిస్తాం : చీఫ్ విప్ జీ.వీ.ఆంజనేయులు గతంలో రాక్షసపాలనలో రాష్ట్రం నట్టేట మునిగిందని, రైతులకు తీరని ద్రోహం జరిగిందని, ఒక్క అవకాశమని నమ్మించి మోసగించిన వారిని ప్రజలు చివరకు ఇంటికి పంపారని జీవీ. ఆంజనేయులు తెలిపారు. కూటమిప్రభుత్వం తప్పకుండా 15 ఏళ్లు అధికారంలో ఉంటుందని, దానిలో ఎలాంటి సందేహం లేదని ఆయన చెప్పారు. పల్నాడు జిల్లాలో కూరగాయలు, పండ్ల తోటల సాగును ప్రోత్సాహించాలని తాను, ప్రత్తిపాటి ఒక నిర్ణయానికి వచ్చామని, ఆ దిశగా రైతుల్ని ప్రోత్సాహిస్తామని జీవీ తెలియచేశారు. ఈ మంచి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సూపర్ 6 నిజంగా సూపర్ హిట్ అయ్యిందని ఆయన చెప్పారు. జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రద్దుచేసిందని, ప్రత్తిపాటి పుల్లారావు వ్యవసాయమంత్రిగా ఉన్నప్పుడు నాటి..నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారని, ఆయన చొరవవల్లే నేడు సంబరాన్ని తలపించేలా ఎడ్ల పందేలు జరుగుతున్నాయని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. మంత్రి సవిత డైనమిక్ లీడర్ గా ప్రజల మన్ననలు పొందారని, ముఖ్యమంత్రి స్వయంగా ఆమె పనితీరును మెచ్చుకోవడం మనందరం సంతోషించాల్సిన విషయమని జీవీ తెలిపారు. భవిష్యత్ లో జీవీ నేతృత్వంలో వినుకొండలోనూ భారీస్థాయిలో ఎడ్ల పందేలు నిర్వహిస్తాం : జీడీసీసీ ఛైర్మన్ మక్కెన మల్లిఖార్జున రావు జాతీయస్థాయి వృషభరాజాల బలప్రదర్శన భారీ పండుగ ఏర్పాట్లను తలపిస్తోందని, ప్రత్తిపాటిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్ లో జీవీ. ఆంజనేయులు నేతృత్వంలో ఇలాంటి పోటీలే భారీస్థాయిలో నిర్వహిస్తామని జీడీసీసీ ఛైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు పేర్కొన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు భవిష్యత్ లోనూ కొనసాగాలని ఆయన ఆకాంక్షి ంచారు.కార్యక్రమంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవా,ప్రజాహిత కార్యక్రమాలతో ప్రత్తిపాటి నాయకత్వం చిలకలూరిపేటకు వరం : ఎమ్మెల్యేలు కందుల, ఏలూరి

చిలకలూరిపేట, జనవరి 21, ప్రభాతవార్త: సంక్రాంతి ముగిసినా చిలకలూరిపేటలో ఎడ్ల పందేల రూపంలో ఇంకా పండుగ వాతావరణం కనిపిస్తోందని, ప్రత్తిపాటి పుల్లారావు అంకితభావం, స్ఫూర్తి, నిబద్ధతతో కార్యక్రమాలు చేపడతారని, ఎడ్ల పోటీలు చూస్తుంటే ప్రత్తిపాటికి వ్యవసాయంపై ఉన్న మక్కువ స్పష్టంగా కనిపిస్తోందని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు తెలిపారు. సాధారణంగా ఇలాంటి కార్యక్రమాలు ఏదో సందర్భాన్ని అనుసరించి ప్రజలకోసం నిర్వహిస్తుంటారని, కానీ ప్రత్తిపాటి పుల్లారావు అందుకు విరుద్ధంగా ఒంగోలు జాతి ఎడ్ల పరిరక్షణ, రైతుల సంతోషం కోసం, తెలుగురాష్ట్రాలతో పాటు యావత్ దక్షి ణ భారతావనే గర్వించేస్థాయిలో నిస్వార్థంగా పోటీలు నిర్వహిస్తున్నారని సాంబశివరావు పేర్కొన్నారు. ఎడ్ల పందేల నిర్వహణకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ రైతాంగం తరుపున ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నట్టు ఆయన చెప్పారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో జరుగుతున్న జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీల్లో భాగంగా నాలుగోరోజు (బుధవారం) ఉదయం ప్రత్యేక అతిథులుగా పర్చూరు, మార్కాపురం శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, కందుల నారాయణ రెడ్డిలు హాజరయ్యారు. సభా ప్రాంగణానికి విచ్చేసిన శాసనసభ్యుల్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి సాదరంగా ఆహ్వానించారు, ఎమ్మెల్యేలు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం, ఎడ్ల పందేల నిర్వాహకులు, ప్రత్తిపాటి ఫౌండేషన్ కమిటీ సభ్యులు ఇరువురిని ఘనంగా సన్మానించారు. అనంతరం వారు ఎడ్ల పందేలకు విచ్చేసిన వారిని ఉద్దేశించి ప్రసంగించారు. ఉచిత వైద్యసేవలతో పాటు.. ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రత్తిపాటి నాయకత్వం ప్రజలకు వరంఒంగోలు జాతి వృషభరాజాల పోటీలే కాకుండా ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యసేవలు, ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తున్న మాజీమత్రి ప్రత్తిపాటి నాయకత్వం చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజానీకానికి వరమని కందుల నారాయణ రెడ్డి కొనియాడారు. ఒంగోలు జాతి గిత్తల



పెంపకం ఎంత కష్టమో.. వాటి పోటీల నిర్వహణకూడా అంతే కష్టతరంతో కూడిందని, అలాంటి కష్టాన్ని తన ఇష్టంగా, రైతుల సంతోషంగా మార్చిన ఘనత పుల్లారావుకే దక్కుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఏం కావాలో తెలసుకుంటూ, ఆ దిశగానే పథకాలు అమలుచేస్తోందని కందుల తెలిపారు. దుర్మార్గులు కావాలో.. మంచిచేసేవారు కావాలో ప్రజలే తేల్చుకోవాలిగతప్రభుత్వం ఏ రకంగా ప్రజల్ని దోచుకొని, రాష్ట్రాన్ని లూఠీ చేద్దామా అని ఆలోచిస్తే.. ఇప్పుడు కూటమిప్రభుత్వంలో తండ్రీ కొడుకులు చంద్రబాబు, లోకేశ్ లు పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని నారాయణ రెడ్డి పేర్కొన్నారు. మరలా అధికారంలోకి వస్తాం..రప్పా రప్పా రాజకీయాలు చేస్తాం..అంతు చూస్తామంటూ ప్రజల్ని భయపెట్టాలనుకునే దుర్మార్గులు అవసరమో, ప్రజల మంచికోరే పాలకులు అవసరమో మీరే తేల్చుకోవాలని నారాయణ రెడ్డి సూచించారు. ప్రత్తిపాటి పుల్లారావు సలహాలు, సూచనలతోనే తన రాజకీయ జీవితం ప్రారంభమైందని, సోదరసమానులైన ప్రత్తిపాటి అంటే అమితమైన గౌరవమని నారాయణ రెడ్డి చెప్పారు.ప్రజల సంతోషం..

**ఒంగోలు జాతి పరిరక్షణ కోసమే ఎడ్ల పందేలు : ప్రత్తిపాటి**

ప్రజల సంతోషం... ఒంగోలు జాతి గిత్తల పరిరక్షణే లక్ష్యంగా భారీస్థాయిలో ఎడ్ల పందేల నిర్వహణ తలపెట్టామని, అందరి సహకారం.. ప్రజల మద్ధతుతో పోటీలు విజయవంతంగా కొనసాగుతున్నాయని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులు పేర్ని వీర నారాయణ, యలం సాంబశివరావు, తెల్లప్రోలు వీరయ్య చౌదరి, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ తేళ్ల సుబ్బారావు, టీడీపీ నాయకులు పఠాన్ సమాధ్ ఖాన్, జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మద్దుమాల రవి, కందిమల్ల రఘురామారావు , తుబాటి శ్రీహరి, గట్టినేని రమేష్, పిల్లి కోటేశ్వరరావు, ఇనగంటి జగదీష్, అరెకట్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## సైకో పాలనలో ఎడ్ల పందాలపై కూడా ఆంక్షలు : మాజీ మంత్రి దేవినేని

చిలకలూరిపేట, జనవరి 21, ప్రభాతవార్త: ఎడ్ల పందేల నిర్వహణ సామాన్య విషయం కాదని, గత ఐదేళ్లు సైకో పరిపాలనలో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో చూశామని, ఆనాటి ప్రభుత్వం ఇలాంటి పందేలపై కూడా ఆంక్షలు విధించిందని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు.చిలకలూరిపేటలో జరుగుతున్న జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలకు ప్రత్యేక అతిథులుగా విచ్చేసిన మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, శాసనసభ్యులు అరిమిల్లి రాధాకృష్ణ, చింతమేని ప్రభాకర్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావులు తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం అందరూ కలిసి ఎడ్ల పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు ప్రోత్సాహకం, ప్రశంసాపత్రాలు అందచేశారు. అనంతరం ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యేలు చింతమేని, అరిమిల్లి, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్లను ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎడ్లపందేల నిర్వాహకులు, స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. సన్మానానంతరం దేవినేని సహా ప్రముఖులు అందరూ రైతులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఒంగోలు జాతి గిత్తల పెంపకంతో పాటు.. వాటి పందేల నిర్వహణ కూడా చాలా భారంతో కూడుకున్నదని, ఎండా..వానా.. ఇతర సమస్యల్ని అధిగమిస్తూ, రైతులు ఎన్నో కష్టాలు పడుతూ ఎడ్లను పోషిస్తారని దేవినేని పేర్కొన్నారు.



గతంలో ప్రత్తిపాటి పుల్లారావు వ్యవసాయ మంత్రిగా ఉన్నప్పుడు పశుపోషణ, పాడివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపారని దేవినేని చెప్పారు. పశుపోషకులకు ప్రభుత్వం అండగా నిలిచే అంశాన్ని పుల్లారావు .. వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని దేవినేని సూచించారు. వైకాపాపై దేవినేని అవిశ్రాంతంగా పోరాడారు : ప్రత్తిపాటితెలుగుదేశం అధికారంలోకి రావడానికి ప్రధాన కారకులు, అవిశ్రాంతంగా వైకాపాపై పోరాటం చేసిన నాయకులు దేవినేని ఉమామహేశ్వరరావు అని ప్రత్తిపాటి తెలిపారు. జలవనరుల శాఖ మంత్రిగా రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీటి సమస్య పరిష్కారానికి నిరంతరం దేవినేని ఉమామహేశ్వరరావు శ్రమించారని ప్రత్తిపాటి కొనియాడారు. అంతరించిపోతున్న ఒంగోలు జాతికి పూర్వవైభవం తీసుకొచ్చేందుకే పోటీలు : ..చింతమనేని ప్రభాకర్ (దెందులూరు శాసనసభ్యులు)భారీ సంఖ్యలో రైతాంగాన్ని ఒకచోటికి చేర్చేది.. వారికి అంతులేని ఆనందాన్ని ఇచ్చేది ఎడ్ల బలప్రదర్శన పోటీలేనని, అంతరించిపోతున్న ఒంగోలు జాతి ఎడ్లకు పూర్వ వైభవం తీసుకొచ్చే క్రమంలో భారీ స్థాయిలో పందేలు, ఆవుల అందాల పోటీలను ప్రత్తిపాటి పుల్లారావు నేత్రత్వంలో నిర్వహించడం రైతాంగానికి ఎంతో గర్వకారణమని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఎడ్ల పోటీలు ఇంకా భారీస్థాయిలో ప్రభుత్వ ప్రోత్సాహంతో జరగాలని కోరుకుంటున్నట్టు చింతమనేని ఆకాంక్షి ంచారు. ఇక్కడికి వచ్చిన ఎడ్ల జతలను తన నియోజకవర్గానికి తీసుకొచ్చే బాధ్యత పుల్లారావు తీసుకుంటే.. తాను కూడా భారీస్థాయిలో ఎడ్ల పందేలు నిర్వహిస్తానని ఈ సందర్భంగా చింతమనేని స్పష్టంచేశారు. ప్రత్తిపాటి ఆధ్వర్యంలోని పోటీలు చూశాక ఎడ్లపందేలపై అమితమైన ఆసక్తి కలిగింది : అరిమిల్లి రాధాకృష్ణ (తణుకు శాసనసభ్యులు)ఎడ్ల పందేలపై నాలో ఉన్న ఆసక్తి ఈ పోటీలు చూశాక మరింత పెరిగిందని, ప్రత్తిపాటి ఆధ్వర్యంలో పోటీలు నిర్వహణ అమితమైన ఆసక్తి కలిగించిందని తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. రైతుల సంతోషం చూస్తుంటే, చెప్పలేని ఆనందం కలుగుతోందన్నారు. ప్రత్తిపాటి పుల్లారావు ఇలాంటి పోటీల నిర్వహణతో రైతుల అభిమానిగా మారిపోయారని రాధాకృష్ణ అభిప్రాయపడ్డారు. ప్రత్తిపాటి నేతృత్వంలో భారీస్థాయిలో ఒంగోలు జాతి గిత్తల పోటీలు : గోనుగుంట్ల కోటేశ్వరరావు (రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్)నీతికి, నిజాయితీకి మారుపేరైన మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో ఎన్టీఆర్ వర్ధంతి నాటి నుంచి యువనాయకుడు, మంత్రి లోకేశ్ జన్మదినం వరకు భారీస్థాయిలో కనీవినీ ఎరుగని రీతిలో ఒంగోలుజాతి గిత్తల బలప్రదర్శన పోటీల నిర్వహణ, ఒక పండుగను తలపిస్తోందని గోనుగుంట్ల కోటేశ్వరరావు తెలియచేశారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ కు, ఎడ్ల పందేలకు తరలివచ్చిన రైతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గోదావరి జిల్లాల్లో సంక్రాంతికి కోడికి కత్తి కడితే.. గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ఎద్దలకు కాడులు కట్టామని గోనుగుంట్ల చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కృష్ణ చైతన్యకు మాతృవియోగం



చిలకలూరిపేట, జనవరి 21, ప్రభాతవార్త: ప్రముఖ వైద్యులు డా. కృష్ణ చైతన్య మాతృమూర్తి డి. విమల బుధవారంఉదయం గణేశునివారిపాలెం లో కన్నుమూశారు. ఆమె మృతి పట్ల పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.విమల మరణవార్త తెలిసిన వెంటనే డా. కొమ్మినేని వీరశంకర్ రావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. డా. కృష్ణ చైతన్యకు మరియు వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో భగవంతుడు ఆ కుటుంబానికి ధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ఆకాంక్షి ంచారు.

## ఘనంగా వాసవీ ఆత్మార్పణ దినోత్సవం

చిలకలూరిపేట, జనవరి 21, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోని, వాసవి ధర్మసంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ప్రత్యేక



పూజల్లో ముఖ్య అతిధిగా పాల్గొని, అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించిన అనంతరం కమిటీసభ్యులు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ ధర్మసంఘం వారి ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరపడం ఆనందంగా ఉందని, అమ్మవారి త్యాగం కేవలం ఒక స్మృతి కాదని, ఆ త్యాగం ధర్మ మార్గంలో జీవించడానికి ఒక ప్రేరణని అన్నారు



సత్తెనపల్లిలో అన్న క్యాంటీన్‌ను సందర్శించిన తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ నాయకుడు చిన్నఅబ్బుల్లా తదితరులు (సత్తెనపల్లి, ప్రభాతవార్త)

## శ్రీకాళహస్తీశ్వరుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే 'కన్నా'



సత్తెనపల్లి, జనవరి 21, ప్రభాతవార్త: బుధవారం శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం దేవస్థానం నందు పరమేశ్వరుడిని కుటుంబ సమేతంగా దర్శించి అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినమాజీ మంత్రి , శాసన సభ్యులు కన్నా లక్షి ్మ నారాయణ మరియు బీజేపీ నాయకులు కోలా ఆనంద్ తదితరులు

## ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: చీఫ్‌విప్ జీ.వీ, మక్కెన

వినుకొండ,జనవరి21,ప్రభాతవార్త: ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. బుధవారం పట్టణంలోని చీఫ్‌విప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో చీఫ్‌విప్ జీ.వీ,డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. పలు సమస్యలకు సంబంధించి పట్టణంతోపాటు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజల నుంచి చీఫ్‌విప్ జీ.వీ 32 అర్జీలు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారమే కోసమే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ మేరకు వచ్చిన అర్జీలు పరిశీలించి



సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు,పలువురు నేతలు పాల్గొన్నారు.

## వినుకొండలో రైల్వే సమస్యల పరిష్కారం కోరుతూ జీఎంకు వినతి

**చీఫ్‌విప్ జీ.వీ ఆదేశాలతో జీఎంను కలిసిన నేతలు: వినుకొండలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి**

వినుకొండ,జనవరి21,ప్రభాతవార్త: వినుకొండ పట్టణం ఏనుగుపాలెం రోడ్డులో రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి (ఆర్‌వోబి) నిర్మించాలని కోరుతూ ప్రభుత్వ చీఫ్‌విప్,సీనియర్ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు ఆదేశాలతో చీఫ్‌విప్ కార్యాలయ నిర్వహణ అధికారి (వోఎస్‌డి) సుబ్బారావు,టిడిపి నాయకులు దక్షిణమధ్య రైల్వే జీఎం సంజీవ్‌కుమార్ శ్రీవత్సవ్‌ను బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. రైల్వే స్టేషన్ల పరిశీలనలో భాగంగా బుధవారం వినుకొండకు వచ్చిన రైల్వే జీఎంను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. చీఫ్‌విప్ జీ.వి సూచన మేరకు వినుకొండ పరిధిలో నెలకొన్న రైల్వే



సమస్యలను జీఎం దృష్టికి తీసుకువెళ్లారు. వినుకొండ నుండి అద్దంకి ఒంగోలు వెళ్ళు ప్రధాన రహదారి ఏనుగుపాలెం రోడ్డులో రైల్వే గేట్ వద్ద ప్రయాణికులు నిత్యం ఇబ్బంది పడుతున్నారని వెంటనే రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక రైళ్లకు వినకొండ స్టేషన్లో స్టాప్ ఇవ్వాలని చెప్పారు. సోమ,బుధ,శుక్రవారం వయా వినుకొండ స్టేషన్ నుండి వెళ్ళు కొండవీడు,ప్రతి శనివారం వెళ్లే గరీబ్ రథ్,గురువారం వెళ్ళు హౌరా పుట్టపర్తి ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక రైళ్లకు వినుకొండ స్టేషన్లో స్టాప్ ఇవ్వటం వలన బెంగళూరు వైపు వెళ్లే ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని వివరించారు. అలాగే వినుకొండ నుండి ఉదయం 11:30 నుండి సాయంత్రం 6:00 వరకు గుంటూరు వైపు వెళ్లేందుకు రైలు సర్వీస్ సదుపాయం లేదని,9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వినుకొండ నుండి నంద్యాల వైపు వెళ్లేందుకు రైలు సర్వీస్ లేకపోవడంతో ప్రయాణికులు నిత్యం ఇబ్బంది పడుతున్నారని వెంటనే రైల్వే సర్వీసులు ఏర్పాటు చేయవలసిందిగా విన్నవించారు. అలాగే వినుకొండ నుండి గుంటూరు వైపు వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు శావల్యాపురం స్టేషన్లో నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని ఓఎస్‌డి,టిడిపి నాయకులు కోరారు. స్పందించిన జీఎం రైల్వే బ్రిడ్జి నిర్మాణం చేపడతామని,వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక రైళ్ల స్టాప్‌ను పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. గుంటూరు,నంద్యాల వైపు సర్వీసులు పెంచుతామని,శావల్యాపురం స్టేషన్లో ఎక్స్‌ప్రెస్ ట్రైన్లకు స్టాప్ అవకాశం కల్పిస్తామని తెలిపారు.

## బాల్యవివాహాల నిరోధంపై అవగాహన



ఈపూరు,జనవరి21,ప్రభాతవార్త: బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని సిడిపిఓ ఈపూరు వాణి తెలిపారు. బాల్య వివాహ నిర్మూలన వంద రోజులు జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొచ్చర్ల,అంగులూరు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా బాల్య వివాహాలను చేసినా ప్రోత్సహించినా చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అమ్మాయికి 18,అబ్బాయికి 21 ఏళ్ల వివాహ వయస్సుగా నిండాలని తెలియజేశారు. సూపర్వైజర్ రాజ్యలక్ష్మి,అంగన్‌వాడీ కార్యకర్తలు,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## సత్తెనపల్లి నియోజకవర్గ వైకాపా సంస్థాగత నిర్మాణ కార్యక్రమం

సత్తెనపల్లి, జనవరి 21, ప్రభాతవార్త: నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి అధ్యక్షతన సత్తెనపల్లి నియోజకవర్గ కార్యాలయంలో వైయస్సార్సీపి సంస్థాగత నిర్మాణ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా టాస్క్ ఫోర్స్ అధ్యక్షులు టిజె సుధాకర్ బాబు గారు పార్లమెంటు పరిశీలకులు పూనూరు గౌతమ్ రెడ్డి గారు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ పరిశీలికులు పడాల శివారెడ్డి గారు రాష్ట్ర కార్యదర్శి టాస్క్ ఫోర్స్ సభ్యులు వనిపెంట వీరరెడ్డి గారు రాష్ట్ర అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ భార్గవ రెడ్డి గారు మాట్లాడుతూ పార్టీ పదవుల్లో పార్టీకి కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని అందరూ వారికి కేటాయించిన పదవులకు వన్నె తీసుకువచ్చి జగనన్నను ముఖ్యమంత్రి నీ చేయడంలో కీలకపాత్ర పోషించాలని వారికి తగిన గుర్తింపు ప్రాధాన్యత ఎప్పుడూ ఉంటుందని తెలియజేశారు. టాస్క్ ఫోర్స్ అధ్యక్షులు టిజె సుధాకర్ బాబు గారు మాట్లాడుతూ కమిటీలను త్వరితగా పూర్తి చేయాలని తద్వారా నియోజకవర్గంలో పట్టణ మండల గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం అవుతుందని పార్టీకి కష్టపడి పని చేసిన వారిని గుర్తించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని వచ్చేది జగనన్న ప్రభుత్వమేనని కష్టపడి పనిచేసిన వారికి



తగిన గుర్తింపు ఉంటుందని తెలియజేశారు.పార్లమెంటు పరిశీలకులు పూనూరు గౌతమ్ రెడ్డి గారు మాట్లాడుతూ పార్టీ సంస్థాగత కమిటీల నిర్మాణంలో పదవులు కష్టపడ్డ కార్యకర్తలకే దక్కాలని ,పార్టీ అధికారంలో లేనప్పుడు జెండా పట్టుకుని తిరిగిన కార్యకర్తలకు తొలి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, పార్టీలో సీనియర్ నాయకులు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, సీనియర్లు పార్టీకి దిశా నిర్దేశం చేయాలని తెలియజేశారు.పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ గత పరిపాలన కాలంలో వాలంటీర్ వ్యవస్థ వల్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎదుర్కొన్న ఇబ్బందుల దృష్ట్యా రాబోయే రోజుల్లో నాయకులు మరియు కార్యకర్తలకు కీలక బాధ్యతలు అప్పగించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. నియోజకవర్గ పరిశీలకులు పడాల శివారెడ్డి గారు మాట్లాడుతూజగన్మోహన్ రెడ్డి గారి 2.0 పరిపాలనలో కార్యకర్తలకు తొలి ప్రాధాన్యత ఉంటుందని, కార్యకర్తలే ముందుండి పరిపాలన చేసే రోజులు వస్తున్నాయని తెలియజేశారు.అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో టిడిపి వల్ల ఇబ్బంది పడ్డ కార్యకర్తలు తాము పడ్డ ఇబ్బందులను డిజిటల్ బుక్ లో నమోదు చేయాలని, శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తర్వాత వీటన్నిటిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామనికార్యకర్తలందరూ కలిసికట్టుగా పనిచేసి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## బైక్ నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించాలి: సిఐ





సత్తెనపల్లి, జనవరి 21, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా ఎస్.పి ఉత్తర్వుల మేరకు, సత్తెనపల్లి ఎస్. డి. పి. ఓ ఆదేశాలు మేరకు రోడ్డు ప్రమాదాలలో అధిక సంఖ్యలో బైక్ మీద ప్రయాణించేవారు హెల్మెట్ ధరించనందు వలన ప్రమాదానికి గురై చనిపోవుతున్నారు. పట్టణ సిఐ నాగ మల్లేశ్వర రావు ఆవేదన వ్యక్తం చేశారు ఆయన మాట్లాడుతూ బైక్ మీద ప్రయాణించే వాహనదారులకు హెల్మెట్ గురించి అవగాహన కల్పించేందుకు సత్తెనపల్లి టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో సత్తెనపల్లి పోలీస్ సిబ్బంది హెల్మెట్ ధరించి బైక్ తో అవగాహన ర్యాలీని నిర్వహించారు .బైక్ మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించవలెను. కోలారు హెల్మెట్ లేని వారి మీద చలానా కాకుండా వారు హెల్మెట్ కొనుక్కునే విధంగా ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ పవన్. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి



**కర్లపాలెం, జనవరి21, ప్రభాతవార్త:** ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని హెచ్ఎం సుగుణమని తెలిపారు. కర్లపాలెం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాజలి విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రతపై జాగృతి ఫౌండేషన్ విజయవాడ అద్వర్యంలో బుధవారం ఎల్ఈడి తెరపై వాహనంపై ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు, రోడ్డు భద్రత సిబ్బంది పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా వార్త



## స్వదేశీ దర్శన్ ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలి

**బాపట్ల, జనవరి21, ప్రభాతవార్త:** స్వదేశీ దర్శన్ ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. స్వదేశీ దర్శన్ ప్రాజెక్టు నిర్మాణ పనులపై బుధవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యలంక బీచ్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. బాపట్ల జిల్లా పర్యాటక రంగ అభివృద్ధికి 2026వ సంవత్సరం బంగారు సంవత్సరంగా నిలుస్తుందన్నారు. పర్యాటక రంగం మాస్టర్ ప్లాన్ లో గుర్తించిన రాష్ట్రీయ రహదారుల అభివృద్ధికి వేగంగా అంచనాలు రూపొందించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. సూర్యలంక, వాడరేవు, పాండురంగాపురం, రామాపురం బీచ్ లు



మరింత ప్రాచుర్యంలోకి రానున్నాయని వివరించారు. ఇప్పటికే జాతీయ రహదారులు అనుసంధానం అవుతున్నాయన్నారు. హౌస్ బోట్ ఏర్పాటు, పేరలి కాల్వ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి వేగంగా అనుమతులు వచ్చాయన్నారు. జల వనరుల శాఖ రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి వేగంగా అనుమతులు ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు లభించిన నేపథ్యంలో వడివడిగా పనులు జరగాలని అధికారులను ఆదేశించారు. ఫిష్ ఆంధ్ర యూనిట్లు సూర్యలంకలో తక్షణమే గ్రౌండింగ్ చేయాలన్నారు. హరిత రిసార్ట్స్ లో సమావేశ మందిరం త్వరగా పూర్తిచేయాలన్నారు. ఇప్పటికే ఫర్నిచర్ వచ్చినందున పర్యాటకులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి షేక్ అలి అస్గర్, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, ప్రాజెక్ట్ మేనేజర్, అనుబంధ శాఖ అధికారులు వీక్షణ సమావేశం ద్వారా పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల, జనవరి21, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో ఈ నెల 26వ తేదిన నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కేంద్రం లో ఈ నెల 26 న పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై




బుధవారం ముందస్తు ఏర్పాట్లు పై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26న జిల్లా కేంద్రం పోలీస్ పెరేడ్ మైదానం నందు నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను అధికారులు అందరు సమన్వయం తో పని చేసి ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. 26 న జిల్లా కేంద్రం లోని పోలీస్ పెరేడ్ మైదానము నందు ఉదయం 9 గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణ జరుగుతుందని ఇందుకోసం అన్ని ఏర్పాట్లను ఈ నెల 24 సాయంత్రం కల్లా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ పతాకం, ప్రధాన వేదిక వద్ద స్టేజ్ డెకరేషన్, మరియు పోలీస్ పెరేడ్ కోసం పోలీసులు, మాజీ సైనికులు, యన్ సి సి, స్కౌట్ పోలీసు బ్యాండ్, విద్యార్థుల పెరేడ్ చక్కగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని దీనిపై ప్రత్యేక దృష్టి సాధించాలని డిఎస్పీని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని మొత్తానికి జాయింట్ కలెక్టర్ నోడల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తారన్నారు. శకటాలు, స్టాల్స్, సిట్టింగ్ ప్రోటోకాల్ ఏర్పాట్లును డిప్యూటీ కలెక్టర్, బాపట్ల ఆర్డీఓ, తహశీల్దార్ చూడాలన్నారు. జాతీయ సమైక్యత ఉట్టిపడేలా, మన సంస్కృతి సాంప్రదాయాలు ఉండే విధానగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలని, మంచి చాతుర్యం కలిగిన యాంకర్స్ ను అందుబాటులో ఉంచాలని డీఈఓ ను ఆదేశించారు. పోలీస్ పెరేడ్ మైదానం నందు యల్ ఈ డి లు, టెంట్స్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి ఈ ఈ ను ఆదేశించారు. గ్రౌండ్ నందు అంబులెన్స్ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓకి సూచించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు తెలియజేసేలా శకటాల ప్రదర్శన మరియు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై స్టాల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలని, జిల్లా కేంద్రంలోని ప్రతి కార్యాలయంలో ఆవరణలో జాతీయ పతాకం అవిష్కారణ చేయాల అధికారులనుఆదేశిం చారు. ప్రముఖులకు, మీడియాకు, విద్యార్థుల కు హాజరైన వారికి స్నాక్స్, వాటర్ అందించాలని డి ఎస్ ఓ ను, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ ఈ ను ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా ప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులకు మరియు జిల్లాలో వివిధ రకాలు గా సేవ చేసిన స్వచ్ఛంద సంస్థలు, జాతీయ స్థాయి లో గుర్తింపు పొందిన వారికి మరియు జిల్లాలో ఇతర కార్యక్రమాలు బాగా చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని, ప్రశంసా పాత్రల వివరాలను కలెక్టరేట్ లోని ఏ ఓ గారికి జాబితాను అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో బాపట్ల, చీరాల ఆర్డీఓ లు, పి. గ్లోరియా, చంద్రశేఖర్ నాయుడు, కలెక్టరేట్ ఏ ఓ. మల్లిఖార్జున రావ్, పశుసంవర్ధక శాఖ జె డి. వేణు గోపాల్, ఏ డి, ఐ పిఆర్, పి. వెంకట్రమణ, సి పి ఓ. ఏ. ఎస్. రాజు, డి యం హెచ్ ఓ. డాక్టర్ విజయమ్మ, డిప్యూటీ కలెక్టర్ లవన్న, ఐ. సి డి ఎస్, గృహ నిర్మాణ సంస్థ పి డి లు, రాధమాదవి, వెంకటేశ్వర రావు, ఇంచార్జి జిల్లా వ్యవసాయ అధికారిణి అన్నపూర్ణ, మునిసిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఆర్ అండ్‌బి. ఈ ఈ అరుణ, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ షఫీ, బాపట్ల, తహశీల్దార్లు, షాక్ సలీమా, డి ఎస్ పి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనకు పాటుపడాలి : ఎపిఎం

**భట్టిప్రోలు(రేపల్లె), జనవరి 21, ప్రభాతవార్త** :ప్రతి ఒక్కరూ పేదరిక నిర్మూలనకు పాటుపడాలని ఎపిఎం శ్రీమన్నారాయణ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ–నారీ, సిఆర్పిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహిం



చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా అమలుచేస్తున్న ఈ–నారీ, సిఆర్పి వ్యూహాలను అర్థం చేసుకోవాలన్నారు. సామాజిక మూలధనాన్ని పెంచేందుకు సభ్యులు, సంఘాల ఖాతాలు పారదర్శకంగా ఉండేలా చూసేందుకు ఆర్‌డిఓ తరపున చురుకైన సభ్యుల ఎంపిక కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. సంఘంలో సభ్యురాలై స్థిర నివాసంలో ఉంటూ 18–45 సంవత్సరాల వయసు కలిగి, పదో తరగతి ఉత్తీర్ణత సాధించి, ఆండ్రాయిడ్ ఫోన్ కలిగి ఉండాలన్నారు. ప్రతి 10 సంఘాలకు ఒక సభ్యురాలిని ఎంపిక చేస్తామని ఆయన చెప్పారు. నెలవారీ సమావేశాలు, పుస్తకాల నిర్వహణ, ఆర్ఎఎస్ విధానం, సంఘ ఆర్థిక కార్యకలాపాలపై అవగాహన కల్పించేందుకు నియమితులయ్యే సభ్యురాలు కృషి చేయాలన్నారు. ఖాతా పుస్తకాలు తమ వద్ద ఉంచుకోరాదని, నగదు లావాదేవీలు జరుపరాదని శ్రీమన్నారాయణ వివరించారు. అనంతరం ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎం. రమేష్, ఎల్‌సిసిసి కె. విధ్, సిసిసిఎన్ డి. పాక్, కె. రజని, పి. నరేంద్ర, జి. శిరీష, సిఆర్పిలు, వ ండల సమన్వయకర్తలు పాల్గొన్నారు.

## పంటల మార్పుతోనే రైతులకు ఆర్థిక ప్రగతి

**భటి ప్రోలు(రేపల్లె), జనవరి 21, ప్రభాతవార్త:** వ్యవసాయ రంగంలో పంటలను మార్చుతూ సాగుచేస్తుంటే ఆర్థిక ప్రగతి సాధించవచ్చునని రేపల్లె వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు లక్ష్మి



చెప్పారు. బుధవారం భట్టిప్రోలు మండలంలోని పెదపులివర్రు గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ సౌజన్యంతో జరిగిన రైతు, శాస్త్రవేత్తల చర్చాగోష్టి కార్యక్రమానికి మండల వ్యవసాయ శాఖ అధికారి బి. బ్రహ్మారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ ప్రయోగశాలలో రూపుదిద్దుకున్న నాణ్యమైన వ్యవసాయ పద్ధతులను పంట పొలాల వద్దకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. రబీ సీజన్లో ప్రధాన పంటగా మారిన మొక్క జొన్న యాజమాన్య పద్ధతులను ప్రతి రైతు తెలుసుకోవాలన్నారు. సాగులో మెళకువలను అర్థం చేసుకునేందుకు ఎక్స్పోజర్ విజిట్‌లకు రైతులను తీసుకువెళ్తున్నామని ఆమె తెలిపారు. మొక్కజొన్న పంటలో యూరియా వినియోగాన్ని తగ్గించాలని ఆమె సూచించారు. పొటాష్ ఎరువులను ఫోలియర్ స్ప్రే చేసుకోవడం ద్వారా పంటలో రోగనిరోధక శక్తిని పెంచవచ్చన్నారు. పురుగు మందుల వాడకం తగ్గించడంపై రైతులు దృష్టి కేంద్రీకరించాలని ఆమె కోరారు. మొక్క జొన్న పంటకు తీవ్ర నష్టం కలుగజేసే కత్తెర పురుగు యాజమాన్య పద్ధతులను లక్ష్మి వివరించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారమార్గం చూపారు. బాపట్ల జిల్లా ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ కె. అచ్యుతరాజు మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలని చెప్పారు. వరి, మొక్క జొన్న పంటలలో నూతన వంగడాలను వెల్లడించారు. రైతులు పంట మార్పిడి విధానాన్ని పాటిస్తే నేల సారవంతమవుతుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం దిశగా రైతులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఇఓలు లక్ష్మీప్రసన్న, అఖిల, గోపిరాజు, రైతులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష

**రేపల్లె, జనవరి 21, ప్రభాతవార్త:** మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని రేపల్లె మండల తహశీల్దార్ ఎం. శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని అరవపల్లిలో కొలువుదీరిన శ్రీ బాలకోటేశ్వర స్వామి తిరునాళ్ళకు అన్ని ఏర్పాట్లు



చేస్తామన్నారు. దేవాదాయ, పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మండల పరిషత్, అగ్నిమాపక, విద్యుత్ తదితర శాఖల అధికారులు సాఫీగా తిరునాళ్ళ కార్యక్రమం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో శ్రీ బాలకోటేశ్వరస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు కె. సత్యం, దేవాదాయ శాఖ అధికారి డి. అప్పలాచార్యులు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అధిక పనిదినాలు కల్పించాలి

**నిజాంపట్నం, జనవరి 21, ప్రభాతవార్త:** పనిలేని సమయంలో పేదలకు పని కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వికసిత్ భారత్– జి రామ్ జి ఉపాధి హామీపథకంద్వారా జాబ్ కార్డుదారులకు అధిక పనిదినాలు కల్పించాలని ఎంపిడిఓ నాగలక్ష్మి కోరారు. బుధవారం స్థానిక



ఎంపిడిఓకార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు జరిగిన డిపి సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని 15 పంచాయితీలలో గుర్తించిన పనులన్నింటిని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనలను అనుసరించి పనులు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ జయచంద్రకుమార్, టిఎ జాఫర్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## విద్యార్థులు నిర్భయంగావిద్యాభ్యాసం చేయడానికి పోలీసు అవుట్ పోస్టు దోహదపడుతుంది

**బాపట్ల, జనవరి21, ప్రభాతవార్త:** విద్యాసంస్థల వద్ద పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయడం ద్వారా శాంతి భద్రతలు మెరుగుపడతాయని బాపట్ల డిఎస్పీ రామంజనేయులు తెలిపారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల మెయిన్ గేట్ సమీపంలో ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్



పోస్ట్ ను బుధవారం డిఎస్పీ రామాంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థల వద్ద పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయడం ద్వారా శాంతి భద్రతలు మెరుగుపడతాయని సమాజానికి చీడ పురుగు అయిన డ్రగ్ కల్చర్ కి దూరంగా ఉంటారన్నారు. విద్యార్థులు నిర్భయంగా విద్యాభ్యాసం చేయడానికి పోలీస్ అవుట్ పోస్టు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ఔట్ పోస్ట్ ఏర్పాటుతో ట్రాఫిక్ నియంత్రణ , అల్లరి నివారణ మరియు అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పెరుగుతుందన్నారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ శ్రీ మానవ నాగేశ్వరావు మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా మహిళా విద్యార్థులు భయం లేకుండా విద్యాభ్యాసం చేయడానికి ఈ పోలీస్ అవుట్ పోస్టు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవిమాట్లాడుతూ విద్యాసంస్థల వద్ద అవుట్ పోస్ట్ ఏర్పాటు వలన భద్రతా చర్యలు సమాజానికి సానుకూల సందేశాన్ని ఇస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమనకు అనుసంధాన కర్తగా ఆచార్య డి నిరంజన్ బాబు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస రావు, ఎస్ఐ అలేఖ్య, బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ జాయింట్ సెక్రెటరీ దొడ్డపనేని వెంకయ్య చౌదరి, ట్రెజరర్ కోట వీర బ్రహ్మయ్య, వివిధ విభాగ అధిపతులు , పోలీసు శాఖ వారు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

**కర్లపాలెం, జనవరి21, ప్రభాతవార్త:** రహదారి నియమాల పట్ల వాహనదారులకు అవగాహన కల్గి ఉండాలని ఎస్ఐ రవీంద్ర తెలిపారు. మండల పరిదిలోని ఎన్‌హెచ్ 216 రహదారిపై బుధవారం ఎస్ఐ రవీంద్ర బుధవారం తన సిబ్బందితోకలిసి



వాహనాల తనిఖీ కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు రానున్న గణతంత్ర దినోత్సవ సందర్భంగా దేశవ్యాప్తంగా వాహనాల తనిఖీని నిర్వహించాలని వచ్చిన ఆదేశాల మేరకు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామన్నారు అంతే కాకుండా రహదారి నియమాల పట్ల వాహనదారులకు అవగాహన కల్పిస్తూ రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు

## పంచాయితీలకు ప్రింటర్లు అందజేత

**నిజాంపట్నం, జనవరి 21, ప్రభాతవార్త:** ప్రభుత్వం అందించిన ప్రింటర్లను వినియోగించి ప్రజలకు అవసరమైన సేవలను త్వరితగతిన అందించాలని ఎంపిడిఓ నాగలక్ష్మి కోరారు. కలెక్టర్ కార్యాలయం నుంచి పంచాయితీలకు వచ్చిన ప్రింటర్లను బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆమె



పంచాయితీ కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ప్రింట్ తీసుకుని భద్రపరిచాలన్నారు. అవసరమైన ప్రభుత్వ రికార్డులను ప్రింట్ తీసుకుని కార్యాలయంలో భద్రపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎస్‌డబ్ల్యుఎస్ ఎంపిడిఓ డివి శివకుమార్, పంచాయితీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బగళాముఖి ఆలయానికి పుష్పగిరి పీఠాధిపతులు ఆగమనం

**పిట్టలవానిపాలెం, జనవరి21, ప్రభాతవార్త:** చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖి అమ్మవారి ఆలయానికి పుష్పగిరి పీఠాధిపతులు అభినవొద్దండ విద్యాశంకర భారతి మహా స్వామి వారు బుధవారం శ్రీ అమ్మవారిని దర్శించుకొన్నారు. వారిని ఆలయ పూజారులు పూర్ణ కుంభముతో స్వాగతము పలికి ఆలయ ప్రదక్షిణం గావించి స్వామివారి చేత అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు అనుగ్రహ భాషణం చేస్తూ ఈ ఆలయంలో ప్రస్తుతం జరుగుతున్న శ్రీ రాజశ్యామల నవరాత్రములలో శ్రీ అమ్మవారి దర్శనం చేసుకోవడం చాలా ఆనందదాయకమన్నారు. రాజశ్యామల అనగానే రాజ్య పాలకులకు సుభిక్షాన్ని అందించే దేవతగా అభివర్ణించారు. ఆ దేవత అనుగ్రహంతో రాష్ట్రములో, దేశములో పరిపాలకులు సుభిక్షమంతమైన పరిపాలన అందిస్తారని తద్వారా సకల జనులు సుఖసంతోషాలతో వర్ధిల్లుతారన్నారు. అటువంటి దేవతా ఉత్సవాలు ఈ ఆలయంలో జరగడం



అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం తరపున నూతన వస్త్రములు అమ్మవారి శేష వస్త్రము చిత్రపటంతో స్వామివారిని ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కలకోట చక్రధర్ రెడ్డి, ఆలయ ఈవో జి నరసింహమూర్తి సత్కరించారు. స్వామి వారు కూడా వారి మఠం తరపున దేవస్థానం ఈవో, ఆలయ పూజారులను దుశ్యాలువాతో సత్కరించారు.

## వాహన దారులు తప్పని సరిగా రోడ్డు భద్రతనియామాలు పాటించాలి

**పిట్టలవానిపాలెం, , జనవరి21, ప్రభాతవార్త:** వాహన దారులు తప్పని సరిగా రహదారి భద్రతా నియమాలను పాటించాలని చందోలు ఎస్ఐ వెంకట శివకుమార్ తెలిపారు. మండల పరిదిలోని ఎన్‌హెచ్ 216 రహదారిపై చందోలు ఎస్సై ఎం వెంకట శివకుమార్ నాకా బంద్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలను జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు




బాపట్ల డిఎస్పి, బాపట్ల రూరల్ సర్కిల్ సిఐ ఆదేశాల ప్రకారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ద్విచక్రవాహనం నడిపేటువంటి వ్యక్తి తప్పని సరిగా హెల్మెట్లను ధరించి వాహనాలను నడపాలని మరియు హెల్మెట్ యొక్క ఉపయోగాలను తెలియజేశారు. వాహనాల యొక్క పత్రాలను తనిఖీ చేస్తూ సరియైన పత్రాలు లేని వాహనదారులకు చలానాలు విధించారు. వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వాహనదారులకు వివరించారు. ఈ కార్యక్రమం ఎస్ఐ వెంకట శివకుమార్ , పోలీసు సిబ్బంది, హైవే పెట్రోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## లాభసాటి వ్యవసాయం చేయాలి

**రేపల్లె, జనవరి 21, ప్రభాతవార్త:** వ్యవసాయ శాఖ సూచనలను పరిగణలోకి తీసుకుని పంటలు సాగు చేస్తే లాభసాటి దిగుబడులను సాధించ ˆవచ్చని మండల



వ్యవసాయ శాఖ అధికారి మహేష్‌బాబు తెలిపారు. బుధవారం రేపల్లె మండలంలోని రాజుకాల్వ, గంగడిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్‌బాబు మాట్లాడుతూ సాగులో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై ప్రతి రైతు అవగాహన పెంపొందించుకోవాలని చెప్పారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పొలం పిలుస్తోంది అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలను భాగస్వామ్యం చేసిందని ఆయన వివరించారు. రైతులకు తగిన సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్‌తో ప్రయోజనం

**రేపల్లె, జనవరి 21, ప్రభాతవార్త:** బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ అందించడం వలన ప్రయోజనం ఉంటుందని తెలుగుదేశం పార్టీ రేపల్లె నియోజకవర్గ సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్ అన్నారు. బుధవారం పట్టణంలోని మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ హాల్‌లో రేపల్లె రోటరీ, రెడ్‌క్రాస్, ఐఎంఎ, ఎంసిఎల సంయుక్త ఆధ్వర్యంలో రోటరీ జిల్లా 3011, రోటరీ జిల్లా 3150, ఇన్నర్ వీల్ 315 వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ శిబిరాన్ని అనగాని శివప్రసాద్ ప్రారంభించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ, రెడ్‌క్రాస్ సేవలు ప్రశంసనీయమన్నారు. ఆరోగ్యప్రమాణాల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని ఆయన చెప్పారు. ఈ శిబిరంలో 1237 మంది బాలికలకు వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె రెడ్‌క్రాస్ కార్యదర్శి డాక్టర్ వసంతం వీరరాఘవయ్య, ఐఎంఎ రేపల్లె శాఖ అధ్యక్షుడు డాక్టర్ బి. రాజేంద్రప్రసాద్, జిల్లా రెడ్ క్రాస్ ఉపాధ్యక్షుడు రాజు, రోటరీ అధ్యక్షుడు జిఎస్ శ్రీనివాస్, రోటరీ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ ఛైర్మన్ ఎంఎం సక్సేనా, కార్యదర్శి రామకృష్ణ, రోటరీ క్లబ్ సభ్యులు బాపారావు, సోమేశ్వరరావు, రాఘవేంద్రరావు, చెన్ను సాయిబాబు, కిషోర్, ఎంసిఎ కార్యదర్శి శ్రీనివాస్, డాక్టర్లు లీలాకృష్ణ కుమారి, వేజెండ్ల రామకృష్ణ, సాయి ప్రసాద్, రెడ్ క్రాస్ ప్రతినిధులు గురు ప్రసాద్, కరీముల్లా, వాసు తదితరులు పాల్గొన్నారు.





# భారత్‌లో ఉగ్రదాడులకు పాక్ కుట్ర!

## నిఘా వర్గాల వెల్లడి

**న్యూఢిల్లీ, జనవరి 21:** పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ భారత్‌లో ఉగ్రదాడులకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ దేశానికి చెందిన నిఘా సంస్థ ఐఎస్ఐ ఉగ్రవాదులకు సహకరిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. దేశంలోని పలు ప్రాంతాల్లో జనవరి 26న భీకర దాడులకు పాల్పడేందుకు '26-26' అరు కోడ్ నేమ్‌ను పెట్టుకున్నట్లు తెలిపాయి. గణతంత్ర వేడుకలకు అంతరాయం కలిగించాలనే ఉద్దేశంతో దాడులకు దిగవచ్చని తెలిపాయి. నిఘా వర్గాల సమాచారంతో అప్రమత్తమైన అధికారులు సరిహద్దులు సహా జమ్ము కశ్మీర్, ఢిల్లీ, పంజాబ్ వంటి కీలక ప్రాంతాల్లో భద్రతా చర్యలను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో పలువురు అనుమానితుల ఫొటోలతో ఢిల్లీ పోలీసులు వాంటెడ్ నోటీసులు జారీ చేశారు. వారిని ఎక్కడైనా గుర్తిస్తే సమాచారం ఇవ్వాల్సిందిగా ప్రజలను కోరారు. సోషల్ మీడియాలో ఉగ్రవాద భావజాలాన్ని ప్రచారం చేస్తున్న కొందరు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. నిందితులు సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తూ జమ్ముకశ్మీర్, పంజాబ్, ఢిల్లీ హర్యానాలోని యువకులను ఉగ్రవాదం వైపు ప్రోత్సహిస్తున్నట్లు గుర్తించామన్నారు.

# అంతర్జాతీయ రౌడీలా వ్యవహరిస్తున్న ట్రంప్

## బ్రిటన్ పార్లమెంట్‌లో ఎంపి ధ్వజం

**లండన్, జనవరి 21:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై యూకే పార్లమెంట్ సభ్యుడు ఎడ్ డేవీ తీవ్రంగా మండిపడ్డారు. గ్రీన్ లాండ్ విషయంలో ట్రంప్ వైఖరిని తప్పుబడుతూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడిలా కాదు అంతర్జాతీయ రౌడీలా, గ్యాంగ్ స్టర్ లా ప్రవర్తిస్తున్నాడు. తాను కోరుకున్నది ఏదైనా సరే బలప్రయోగంతో లాక్కోవాలని చూస్తున్నాడు. అమెరికా చరిత్రలోనే ట్రంప్ అత్యంత అవినీతిపరుడైన అధ్యక్షుడు అంటూ యూకే పార్లమెంట్ లో వ్యాఖ్యానించారు. ట్రంప్ అహాన్ని శాంతింపజేయాలంటే ముందుగా ఆయనకు ఖరీదైన బహుమతులు ఇవ్వాలని, ఎంతసేపూ ఆయనను పొగడాలని అన్నారు. ప్రపంచంలో అందరూ తనను పొగడాలని భావిస్తున్నాడంటూ ఎద్దేవా చేశారు. ప్రైవేట్ జెట్ ల వంటి ఖరీదైన కానుకలిస్తూ, ఆయన క్రిప్టో ఖాతాలో బిలియన్ల కొద్దీ పెట్టుబడులు పెడితే ట్రంప్ సానుకూలంగా ఉంటారని విమర్శించారు. గ్రీన్ లాండ్ ను స్వాధీనం చేసుకోవాలన్న అమెరికా ప్రయత్నాన్ని తప్పుబట్టిన దేశాలపై టారిఫ్ లు విధిస్తానంటూ ట్రంప్ చేసిన బెదిరింపులు, ఈయూ దేశాలపై ఇప్పటికే విధించిన సుంకాలను తప్పుబడుతూ డేవీ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ టారిఫ్ యుద్ధంతో పలు దేశాల్లో ఆర్థిక వ్యవస్థ కుదేలై లక్షలాది మంది ఉపాధి కోల్పోతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అయినా సరే ట్రంప్ ఇదేమీ పట్టించుకోకుండా గ్రీన్ లాండ్ ను స్వాధీనం చేసుకోవడమే తన లక్ష్యమంటూ మాట్లాడడం సరికాదని అన్నారు. ఎవరేమైనా, ఏదేమైనా తాను కోరుకున్నది తనకు దక్కాలని భావించడం రౌడీయిజమేనని మండిపడ్డారు.

### రూ.20 వేలు పెట్టుబడి పెడితే పది రెట్లు రాబడి..

### సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విడియోలు

# ఖండించిన రాజ్యసభ ఎంపి సుధామూర్తి



## తాను ఆర్థిక పెట్టుబడుల గురించి మాట్లాడనని వెల్లడి

**న్యూఢిల్లీ, జనవరి 21:** ప్రసుతల కృత్రిమ మేధ యుగంలో సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు చాలా మంది ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్యల్లో డీప్‌ఫేక్ కూడా ఒకటి. రాజ్యసభ ఎంపి సుధామూర్తి పెట్టుబడి స్కీమ్‌లను ప్రచారం చేస్తున్నట్లుగా ఉన్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. తాజాగా దీనిపై సుధామూర్తి స్పందించారు. అవి నకిలీవని, వాటిని నమ్మొద్దని పేర్కొన్నారు. ఎక్స్ వేదికగా ఆమె ఓ వీడియో విడుదల చేశారు. రూ.20 వేలు పెట్టుబడి పెడితే పదిరెట్లు రాబడి వస్తోందంటూ తాను చెప్పినట్లుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు నకిలీవని సుధామూర్తి పేర్కొన్నారు. ఈ డీప్‌ఫేక్ వీడియోలను చూసి ప్రజలు మోసపోవద్దని కోరారు. వీటిని నమ్మి తనకు తెలిసినవారు డబ్బులు పోగొట్టుకున్నారని వెల్లడించారు. తాను ఎప్పుడూ ఆర్థిక పెట్టుబడుల గురించి మాట్లాడనని, ఇలాంటి హెచ్చరికలే చేశారు. అధిక రాబడులు పొందడానికి తాను సూచించిన సంస్థల్లో పెట్టుబడులు పెట్టాలంటూ ఆమె చెబుతున్నట్లుగా ఉన్న వీడియో వైరల్ అయింది. అవి ఫేక్ అని, వాటిని నమ్మొద్దని ఆమె పేర్కొన్నారు.

# అవి విద్వేష వ్యాఖ్యలే..

## ఉదయనిధి మారన్‌కు మద్రాస్ హైకోర్టు షాక్



**చెన్నై, జనవరి 21:** డెంగ్యూ, దోమలు, మలేరియా, కరోనా ఇలా కొన్నింటిని మనం వ్యతిరేకిస్తే సరిపోదని సమూలంగా నిర్మూలించాలంటూ సనాతన ధర్మంపై గతంలో చేసిన వ్యాఖ్యల వ్యవహారంలో తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ కు హైకోర్టు షాక్ ఇచ్చింది. విచారణ జరిపిన మద్రాస్ హైకోరు ఈ వ్యాఖ్యలు విద్వేష ప్రసంగాల్లో భాగమేనని తేల్చిచెప్పేసింది. ఈ మేరకు కీలక తీర్పు వెలువరించింది. 2023లో ఉదయనిధి సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా పలు చోట్ల అభ్యంతరాలు వ్యక్తం అయి కోర్టుల్లో పిటిషన్లు కూడా దాఖలయ్యాయి. ఈ క్రమంలో మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ లోనూ దాఖలైన పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం ఇవాళ వాటిని విద్వేష వ్యాఖ్యలు గానే తేల్చింది. డీఎంకే 100 ఏళ్లకు పైగా హిందూ మతంపై స్పష్టమైన దాడి చేస్తోందని, మంత్రి అదే సైద్ధాంతిక వంశానికి చెందినవారని గుర్తుచేసింది. మరోవైపు విద్వేష ప్రసంగాలు చేసిన వారు బాగానే ఉంటారని, వాటిపై స్పందించిన వారే చట్టపరంగా ఇబ్బందులు పడుతున్నారంటూ హైకోర్టు బెంచ్ వ్యాఖ్యానించింది. కోర్టులు కూడా విద్వేష ప్రసంగాలపై స్పందించిన వారిని ప్రశ్నిస్తున్నాయి, వాటిని ప్రారంభించిన వ్యక్తులపై చట్టాన్ని అమలు చేయడం లేదని, తమిళనాడులో మంత్రి చేసిన ద్వేషపూరిత ప్రసంగానికి సంబంధించి ఎటువంటి కేసు నమోదు కాలేదని హైకోర్టు గుర్తుచేసింది.

# పూరీ జగన్నాథ ఆలయానికి బాంబు బెదరింపు

**పూరి, జనవరి 21:** ఒడిశాలోని పూరి జగన్నాథ్ ఆలయాన్ని పేల్చివేస్తామని సోషల్ మీడియాలో ఓ పోస్టు వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఆలయ పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆన్‌లైన్ పోస్టు ఆధారంగా ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముందురోజు ఫేస్‌బుక్‌లో ఆ పోస్టు కనిపించింది. ఆలయాన్ని పేల్చడంతో పాటు బీజేడీ రాజ్యసభ ఎంపీ సుభాషిస్ కుంతియాను అటాక్ చేస్తామని కూడా ఆ పోస్టులో హెచ్చరించారు. షాపింగ్ కాంప్లెక్స్‌ను కూడా పేల్చివేస్తామన్నారు. అయితే ఆ సోషల్ మీడియా పోస్టు కోసం ఓ మహిళ అకౌంట్‌ను వాడుకున్నారు. ఆమె పేరుతో ఓ గుర్తు తెలియని వ్యక్తి ఫేక్ యూజర్ ఐడీని క్రియేట్ చేసి భయభ్రాంతులకు గురిచేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఆ మహిళ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. పూరి సైబర్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. బాంబు బెదిరింపు నేపథ్యంలో జగన్నాథుడి ఆలయ పరిసరాల చుట్టూ భద్రతను కట్టుదిట్టం చేసినట్లు పోలీసు అధికారి వెల్లడించారు.

# అటల్ పెన్షన్ యోజన మరో ఐదేళ్లు

## కోట్ల మందికి భరోసా ఇస్తూ కేంద్రం కీలక నిర్ణయం

## సిడ్బీకి రూ.5 వేల ఈక్విటీ మద్దతుకు కేబినెట్ ఓకే

**న్యూఢిల్లీ, జనవరి 21:** కేంద్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు, సామాన్యులకు తీపికబురు అందించింది. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో అటల్ పెన్షన్ యోజన పథకాన్ని మరో ఐదేళ్ల పాటు పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. అటల్ పెన్షన్ యోజన గడువును 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు పొడిగిస్తూ కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాటు ప్రచార మరియు అభివృద్ధి కార్యకలాపాలకు నిధుల మద్దతును మరియు లోటు నిధులను కూడా పొడిగించింది. ఈ పథకం ద్వారా అసంఘటిత రంగంలోని కోట్లాది మంది కార్మికులకు వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కేబినెట్ సమావేశం తర్వాత విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రకారం, అసంఘటిత కార్మికులలో అవగాహన కల్పించడం, సామర్థ్య నిర్మాణంతో సహా పథకాన్ని విస్తరించడానికి ప్రచార, అభివృద్ధి కార్యకలాపాలకు ప్రభుత్వ మద్దతుతో ఈ పథకం 2030-31 వరకు కొనసాగుతుంది. ఎపివై చందాల ఆధారంగా 60 ఏళ్ల వయస్సు నుండి నెలకు రూ. 1,000 నుండి రూ. 5,000 వరకు హామీతో కూడిన కనీస పెన్షన్‌ను అందిస్తుంది. అసంఘటిత రంగంలో పనిచేసే వారు తమ వృద్ధాప్యంలో ఇబ్బంది పడకుండా ఉండేందుకు 2015 మే 9న కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. అటల్ పెన్షన్ యోజన ద్వారా చందాదారులు 60 ఏళ్లు నిండిన తర్వాత వారు చెల్లించిన చందాను బట్టి నెలకు రూ. 1,000 నుండి రూ. 5,000 వరకు కనీస హామీతో కూడిన పెన్షన్‌ను పొందుతారు. అటల్ పెన్షన్ యోజన పథకం ఇకపై 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు నిరంతరాయంగా కొనసాగుతుంది. ఈ పథకం వ్యాప్తిని పెంచడానికి, ప్రజల్లో అవగాహన కల్పించడానికి, గ్యాప్ ఫండింగ్ కోసం కేంద్రం నిధుల మద్దతును కూడా పొడిగించింది. ఈ ఏడాది జనవరి 19 నాటికి ఈ పథకంలో సుమారు 8.66 కోట్ల మంది పైగా చందాదారులు నమోదు చేసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. దేశవ్యాప్తంగా అసంఘటిత రంగ కార్మికులకు చేరువ కావడానికి ప్రభుత్వం సామర్థ్య పెంపుదల, అవగాహన కార్యక్రమాలను మరింత ముమ్మరం చేయనుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలు, చిరు వ్యాపారులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందేలా చర్యలు తీసుకోనున్నారు.

తాజాగా కేంద్రం తీసుకున్న నిర్ణయంతో మరిన్ని కోట్ల మందికి ఈ పథకం కింద సామాజిక భద్రత లభించనుంది.



**చిన్న పరిశ్రమలకు కేంద్రం తోడ్పాటు**

దేశంలో చిన్న పరిశ్రమలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంక్ (సిడ్బి)కి రూ.5 వేల కోట్ల ఈక్విటీ మద్దతు ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.5 వేల కోట్ల ఈక్విటీ మూలధనాన్ని మూడు విడతలుగా సిడ్బి (స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా)లో పెట్టుబడిగా పెట్టనుంది. ఇందులో 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.3వేల కోట్లు, 2026-27లో వెయ్యి కోట్లు, 2027-28లో వెయ్యి కోట్లు చొప్పున కేంద్రం పెట్టుబడిగా పెట్టనుంది.



## మొజాంబిక్ హక్కుల కార్యకర్తకు ఇందిరాగాంధీ శాంతి పురస్కారం

**న్యూఢిల్లీ, జనవరి 21:** ప్రతిష్టాత్మక ఇందిరా గాంధీ శాంతి పురస్కారానికి మొజాంబిక్ హక్కుల కార్యకర్త గ్రాకా మాచెల్ ఎంపిక య్యారు. విద్య, ఆరోగ్యం, పోషకాహారం, ఆర్థిక సాధికారత, మానవతావాద పనులలో గ్రాకా మాచెల్ చేసిన విప్లవాత్మక కృషికి గుర్తింపుగా 2025 సంవత్సరానికి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఇందిరాగాంధీ మెమోరియల్ ట్రస్ట్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. మాజీ జాతీయ భద్రతా సలహాదారు శివశంకర్ మీనన్ అధ్యక్షతన సమావేశమైన అంతర్జాతీయ జ్యూరీ కమిటీ నిర్ణయం తీసుకుంది. ఇందిరాగాంధీ శాంతి బహుమతితో పాటు రూ.కోటి నగదు, ప్రశంసాపత్రం, ట్రోఫీని మొజాంబిక్ హక్కుల కార్యకర్త గ్రాకా మాచెల్‌కు అందించనున్నారు. మాచెల్ ఒక విశిష్ట ఆఫ్రికన్ రాజనీతిజ్ఞురాలు.

# ఎన్నికల ప్రచారానికి 'కమలం' భారీ వ్యయం

## అదే దారిలో కాంగ్రెస్ పార్టీ కూడా!




**న్యూఢిల్లీ, జనవరి 21:** లోక్‌సభ ఎన్నికలు, ఇతర రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగిన 2024-25 సంవత్సరంలో ఎన్నికల ప్రచారం కోసం బీజేపీ రూ.3,335.36 కోట్లు ఖర్చు చేసినట్లు ఆ పార్టీ వార్షిక ఆడిట్ నివేదిక ఎన్నికల కమిషన్‌కు సమర్పించింది. 201920 సంవత్సరంలో 17వ లోక్‌సభ, ఏడు అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల కోసం రూ.1,352.92 కోట్లు ఖర్చు చేసిన బీజేపీ అంతకు రెండున్నర రెట్లు అధికంగా 2024-25 (18వ లోక్‌సభ) ఎన్నికల కోసం ఖర్చు చేసింది. 2024 లోక్‌సభ ఎన్నికలను ఆ ఏడాది మార్చి 16న ఎన్నికల కమిషన్ ప్రకటించగా అంతకు ముందు ఆర్థిక సంవత్సరం నుంచే ప్రచార కార్యకలాపాలు మొదలయ్యాయి. 2024 ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు 44 రోజుల పాటు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. ఎన్నికలకు ముందు ఆర్థిక సంవత్సరం 2023-24లో ఎన్నికలు, సొంత ప్రచారం కోసం బీజేపీ 1,754.06 కోట్లు ఖర్చు చేసింది. 18వ లోక్‌సభ ఎన్నికలు, 8 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగడానికి ముందు సంవత్సరం, ఎన్నికలు జరిగిన సంవత్సరంలో ఎన్నికలు, సాధారణ ప్రచారం కోసం బీజేపీ ఖర్చు చేసిన మొత్తం వ్యయం రూ. 5,089.42 కోట్లు. 17వ లోక్‌సభ ఎన్నికలు, 7 అసెంబ్లీ ఎన్నికలు జరగడానికి ముందు రెండు సంవత్సరాల్లో ఖర్చు చేసిన రూ. 2,145.31 కోట్లతో పోలిస్తే ఇది రెట్టింపు కన్నా అధికం. 2025 డిసెంబర్ 27న ఎన్నికల కమిషన్‌కు బీజేపీ తన వార్షిక ఆడిట్ నివేదికను సమర్పించగా దాన్ని ఈసీ ఈ వారం ప్రచురించింది. 2024-25లో బీజేపీ చేసిన మొత్తం ఖర్చు రూ. 3,774.58 కోట్లలో ఎన్నికల కోసం ఖర్చు చేసింది 88 శాతమని తేలింది. ఎన్నికలు, సాధారణ ప్రచారం కోసం జరిగిన మొత్తం వ్యయంలో 68 శాతం అంటే రూ. 2,257.05 కోట్లు ప్రకటనలు, ప్రచారం కోసం బీజేపీ ఖర్చు చేసింది. ఎలక్ట్రానిక్ మీడియా కోసం అత్యధికంగా రూ.1,124.96 కోట్లు ఖర్చు చేయగా ఆ తర్వాత వరుసగా ప్రకటనల కోసం రూ.897.42 కోట్లు ఖర్చు చేసింది. అంతేగాక ఎన్నికల ప్రచారం నిమిత్తం విమానాలు, హెలికాప్టర్లలో తిరిగినందుకు రూ. 583.08 కోట్లు ఖర్చయినట్లు తన ఆడిట్ నివేదికలో పేర్కొన్నది. ఎన్నికల కోసం పార్టీ అభ్యర్థులకు రూ. 312.90 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందచేసినట్లు కూడా బీజేపీ తన ఆడిట్ రిపోర్టులో వెల్లడించింది. మిగిలిన పార్టీల విషయానికి వస్తే 2024-25 సంవత్సరంలో ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ రూ.896.22 కోట్లు ఖర్చు చేసింది. 2023-24లో రూ. 619.67 కోట్లు ఖర్చు చేసినట్లు ఈసీకి ఇచ్చిన ఆడిట్ నివేదికలో కాంగ్రెస్ పేర్కొన్నది. బీజేపీ వార్షికాదాయం గత రెండేండ్లలో చాలా వేగంగా పెరిగింది. 2023-24లో రూ. 4.340.47 కోట్లు ఉన్న బీజేపీ మొత్తం ఆదాయం 2024-25లో రూ. 6,769.17 కోట్లకి పెరిగింది. స్వచ్ఛంద విరాళాల ద్వారా రూ. 6,124.85 కోట్లు లభించగా మిగిలిన ఆదాయం సభ్యత్వ రుసుములు, బ్యాంక్ వడ్డీ, ఇతర వనరుల ద్వారా సమకూరినట్లు వెల్లడించింది. ఎన్నికల బాండ్ల పథకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసిన తర్వాత వచ్చిన మొదటి ఆర్థిక సంవత్సరం 2024-25 కావడం గమనార్హం.

# మోడీ సొంత రాష్ట్రంలోనూ అవినీతేనా?

## ప్రారంభోత్సవానికి ముందే కూలిపోయిన వాటర్‌ట్యాంక్



**న్యూఢిల్లీ, జనవరి 21:** ప్రధాని మోదీ సొంత రాష్ట్రం, దశాబ్దాలుగా బీజేపీ పాలనలో ఉన్న గుజరాత్‌లో అవినీతి క్షేత్రస్థాయిలో భారీగా ఉందని ఈ ఘటన రుజువుచేస్తోంది. రూ. 21 కోట్ల ఖర్చుతో నిర్మించిన వాటర్ ట్యాంకు ప్రారంభోత్సవం జరుపుకోవడానికి ముందే కుప్పకూలిపోయింది. సూరత్ జిల్లాలో 33 గ్రామాలకు రక్షిత తాగు నీరు అందించే లక్ష్యంతో నిర్మించిన వాటర్ ట్యాంకు పాలకుల నేలమట్టమైంది. వాటర్ ట్యాంకు నిర్మాణంలో నాసిరకం సామగ్రి వాడి ఉంటారన్న అనుమానాలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రానికి చెందిన గాయ్‌పగ్లా గ్రూపు వాటర్ సైప్లె స్కీము కింద మాండ్వి తాలూకాలోని తాడ్‌కేశ్వర్ గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. 11 లక్షల లీటర్ల నిల్వ సామర్థ్యంతో 15 మీటర్ల ఎత్తుతో వాటర్ ట్యాంక్ నిర్మాణమైంది. ట్రయల్ రన్ నిర్వహించగా పెద్దపెట్టున శబ్దంతో వాటర్ ట్యాంక్ కూలిపోగా స్థానికులు తీవ్ర భయాందోళనకు లోనయ్యారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పరీక్షించేందుకు దాదాపు 9 లక్షల లీటర్ల నీటితో ట్యాంకును నింపినట్లు అధికారులు చెప్పారు. హఠాత్తుగా మొత్తం కట్టడం కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఓ మహిళ సహా ముగ్గురు కార్మికులు గాయపడ్డారు. వాటర్ ట్యాంకుకు ప్రారంభోత్సవం కాకపోవడం, నివాస గృహాలకు మంచినీటి సరఫరా కనెక్షన్ ఇవ్వకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఎన్డీయేలో చేరిన టిటివి దినకరన్



**చెన్నై,జనవరి 21:** తమిళనాడులో బిజెపికి భారీ ప్రయోజనం లభించింది. ఎన్డీఏ నుంచి బయటికి వెళ్లిన అమ్మ మక్కల్ మున్నేట్ర కజగం (ఎఎంఎంకె) ఘర్ వాపసీ అయింది. ఏఎంఎంకే ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ స్వయంగా ఎన్డీఏలో చేరినట్లు ప్రకటించారు. కొద్దిసేపటి కిందటే ఆయన కేంద్రమంత్రి పియూష్ గోయెల్ ను కలిశారు. ఎన్డీఏలోకి రీఎంట్రి ఇచ్చారు. అంతకుముందు చెన్నైలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డీఎంకేను ఓడించి రాష్ట్రంలో స్థిరమైన పాలనను అందించడమే తన ఉద్దేశమని, రాజకీయ విభేదాలను పక్కన పెట్టి ఒకే జెండా కిందికి రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎన్డీఏలోకి తిరిగి రావడాన్ని కొత్త ఆరంభంగా దినకరన్ అభివర్ణించారు. రాజకీయాల్లో రాజీ అనేది తప్పనిసరి అని వ్యాఖ్యానించారు. రాజీ పడటంలో తప్పులేదని, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఎన్డీఏ కూటమికి తనవంతు సహాయం అందిస్తానని ఉద్ఘాటించారు. ఎక్కడా ఉన్నా, ఏ పార్టీలో ఉన్నా అమ్మ జయలలిత నిజమైన అనుచరులుగా తామందరం కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని తేల్చి చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో దినకరన్ ఎన్డీఏలో కొనసాగారు.

## బంగ్లాలోని రాయబార కార్యాలయ సిబ్బంది కుటుంబాలను వెనక్కి వచ్చేయాలని పిలుపు!

**న్యూఢిల్లీ,జనవరి 21:** ప్రస్తుతం బంగ్లాదేశ్ లో ఆందోళనకర పరిస్థితులు చూస్తుంటే భారత్‌పై బంగ్లావాసులు ద్వేషంతో రగిలిపోతున్నారు. మరోవైపు హిందువులపై తీవ్రమైన దాడులు జరుగుతున్నాయి. హిందువుల్ని చంపడం, దాడి చేయడం, వారి ఆస్తుల్ని ధ్వంసం చేయడం వంటి ఘటనలు బంగ్లాదేశ్ లో నిత్యం జరుగుతూనే ఉన్నాయి. ఈ పరిస్తితుల్లో ఇప్పటికే ఇరు దేశాల సంబంధాలు క్షీణించాయి. అక్కడ ఉన్న హిందువులతోపాటు భారతీయ అధికారులకు కూడా రక్షణ లేదనే నిర్ణయానికి ఇండియా వచ్చేసింది. అందుకే వారి భద్రత విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. బంగ్లాదేశ్‌లో ఉన్న రాయబార కార్యాలయ సిబ్బంది కుటుంబాల్ని తిరిగి ఇండియాకు వచ్చేయాలని ఆదేశించింది. బంగ్లాలోని భారత రాయబారి, ఇతర సిబ్బంది, వేరే విభాగాల్లో పని చేస్తున్న భారత సిబ్బంది కుటుంబ సభ్యుల్ని ఇండియాకు రావాలని భారత విదేశీ వ్యవహారాల శాఖ ఆదేశించినట్లు ఆ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. బంగ్లాలో నెలకొన్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో, ముందు జాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. నిర్ణయం సిబ్బంది కుటుంబ సభ్యులకు మాత్రమే అని సిబ్బంది మాత్రం అక్కడ పని చేస్తారని ఆయన తెలిపారు. భారతీయ రాయబార కార్యాలయం ఎప్పటిలాగే పని చేస్తుందని, ఇతర సేవలు కొనసాగుతాయని, ఎంతకాలంలోపు కుటుంబ సభ్యులు ఇండియా తిరిగి రావాలి అనే కాలపరిమితి విషయంలో ఇంకా క్లారిటీ లేదు. ప్రస్తుతం ఢాకాలో ప్రధాన రాయబార కార్యాలయం ఉండగా, ఛట్టోగ్రామ్, ఖుల్నా, రజ్షాహి, సిల్హెట్‌లలో రాయబార కార్యాలయాలున్నాయి.

# సంక్షిప్తంగా..

## మాజీ ప్రధాని హత్యకేసు నిందితుడికి యావజ్జీవ ఖైదు



**టోక్యో,జనవరి 21:** జపాన్ మాజీ ప్రధాని షింజో అబేను హత్య చేసిన 45 ఏళ్ల టెట్‌సుయా యమగామికి జీవితకాల జైలుశిక్ష పడింది. నారా జిల్లా కోర్టు ఆ శిక్షను ఇవాళ ఖరారు చేసింది. మాజీ ప్రధానిని హత్య చేసినట్లు నిందితుడు అంగీకరించాడు. జపాన్ అధికార పార్టీ, వివాదాస్పద దక్షిణకొరియా చర్చి మధ్య సంబంధాలను వ్యతిరేకిస్తూ నిందితుడు మాజీ ప్రధాని హత్యకు ప్లాన్ చేశాడు. జపాన్ రాజకీయాల్లో అత్యధిక కాలం ప్రధానిగా చేసిన వ్యక్తిగా అబెకు రికార్డు ఉన్నది. అయితే ప్రధాని హోదాను విడిచిన తర్వాత ఆయన ఎంపీగా కొనసాగారు. నారా సిటీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో అబేపై 2022లో కాల్పులు జరిపారు. గన్ కంట్రోల్‌పై పట్టు ఉండే జపాన్‌లో ఆ ఘటన జరగడం యావత్ ప్రపంచాన్ని షాక్‌కు గురిచేసింది.

## దావోస్‌లో ఆకట్టుకున్న మెక్రాన్ సన్‌గ్లాసెస్

**న్యూఢిల్లీ, జనవరి 21:** సామ్రాజ్యవాదం మళ్లీ పురుడుపోసుకుంటోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'గ్రీన్‌లాండ్' హెచ్చరికలను ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ కౌంటర్ ఇచ్చిన సంగతి తెలిసిందే. తమ పెద్దన్న అమెరికాపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. దావోస్ లోని ప్రపంచ ఆర్థిక సదస్సులో ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. దాంతో పాటు మెక్రాన్ తన సన్‌గ్లాసెస్‌తోనూ ఆకట్టుకున్నారు. కళ్లజోడు తీయకుండా ఆయన కనిపించిన తీరుపై నెట్టింట్లో పెద్ద చర్చే నడుస్తోంది. దావోస్ సదస్సు జరుగుతున్న వేదిక లోపల కూడా మెక్రాన్ సన్‌గ్లాసెస్ ఎందుకు ధరించారు? దీని ద్వారా డొనాల్డ్ ట్రంప్‌కు ఏదైనా సందేశం ఇస్తున్నారా? లేకపోతే ఇదేమైనా ఫ్యాషనా? అంటూ నెటిజన్లు వరుస పోస్టులు పెడుతున్నారు.

## రిటైర్‌మెంట్ ప్రకటించిన సునీతా విలియమ్స్



**న్యూయార్కు,జనవరి 21:** భారత సంతతికి చెందిన ప్రముఖ నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్(60) 27 ఏళ్ల సుదీర్ఘ అంతరిక్ష ప్రయాణానికి వీడ్కోలు పలికారు. నాసా నుంచి రిటైర్ అవుతున్నట్లు ప్రకటించారు. గత ఏడాది డిసెంబర్ 25వ తేదీ నుంచే ఇది అమలులోకి వచ్చిందని నాసా పేర్కొంది. మానవ అంతరిక్ష ప్రయాణంలో సునీతా విలియమ్స్ మార్గదర్శకురాలు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఆమె చూపిన నాయకత్వం, టెక్నాలజీ అభివృద్ధికి చేసిన సేవలు చంద్రుడు, మార్స్‌పై భవిష్యత్తులో చేయబోయే మిషన్లకు బలమైన పునాది వేశాయని నాసా అడ్మినిస్ట్రేటర్ జారెడ్ ఐజాక్‌మన్ ప్రశంసించారు. 1998లో నాసాకు ఎంపికయ్యారు. 27 ఏళ్ల పాటు అమెరికా అంతరిక్ష కేంద్రంలో ఆమె పనిచేశారు.

## ప్రయాగ్‌రాజ్‌లో కుప్పకూలిన శిక్షణ విమానం

**ప్రయాగ్‌రాజ్, జనవరి 21:** భారతీయ వైమానిక దళానికి చెందిన టూ సీటర్ మైక్రోలైట్ విమానం కుప్పకూలింది. యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో ఈ ప్రమాదం జరిగింది. ఆ విమానంలో ఉన్న పైలెట్‌తో పాటు సిబ్బంది సురక్షితంగా ఉన్నట్లు రక్షణ వర్గాలు పేర్కొన్నాయి. మైక్రోలైట్ విమానాన్ని సాధారణంగా శిక్షణ, బర్డ్ రెక్కీ, సర్వే కోసం వినియోగిస్తుంటారు. రెగ్యులర్ సోర్టీలో భాగంగా ఆకాశంలో ఎగురుతున్న సమయంలో విమానం కూలినట్లు అధికారులు చెబుతున్నారు. ఓ చెరువులో అది కూలినట్లు గుర్తించారు. ఆ ప్రాంతాన్ని సీజ్ చేశారు. ఘటన పట్ల దర్యాప్తు మొదలుపెట్టారు. పప్పామావు, సంగం ప్రాంతాల్లో సోర్టీ నిర్వహిస్తున్నప్పుడు విమానంలో సాంకేతిక లోపం తలెత్తినట్లు ప్రయాగ్‌రాజ్ డీసీపీ తెలిపారు. పైలెట్లు సురక్షితంగా బయటకు వచ్చారని, జార్జ్‌టౌన్ పోలీసు ఏరియాలోని కేపీ కాలేజీ వద్ద చెరువులో ఆ విమానాన్ని దించినట్లు ఆయన చెప్పారు.

## మిస్టర్ ప్రెసిడెంట్! డెన్మార్క్ ఎంపి తీవ్ర విమర్శ



**కొపెన్‌హ్యాగన్, జనవరి 21:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు డెన్మార్క్ పార్లమెంట్‌లో ఊహించని పరాభవం ఎదురైంది. ఖనిజ నిక్షేపాలకు నిలయమైన గ్రీన్‌లాండ్ ద్వీపాన్ని అమెరికాకు విక్రయించాలని ట్రంప్ చేసిన ప్రతిపాదనపై చర్చ జరుగుతుండగా ఎంపీ అత్యంత కటువైన పదజాలంతో విరుచుకుపడ్డారు. మిస్టర్ ప్రెసిడెంట్, ఫ ఆఫ్" అంటూ ఆగ్రహంతో సదరు ఎంపీ చేసిన అసభ్య పదజాలపు వ్యాఖ్యలు అంతర్జాతీయ దౌత్య వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఆర్కిటిక్ ప్రాంతంలో మంచు కరుగుతున్న కొద్దీ అక్కడ కొత్త రవాణా మార్గాలు, అపారమైన ఖనిజ సంపద బయటపడుతున్నాయి. ఈ క్రమంలో రష్యా, చైనాల కంటే ముందే అక్కడ పట్టు సాధించాలని ట్రంప్ భావిస్తున్నారు. గ్రీన్‌లాండ్ తమ చేతిలో ఉంటే నాటో భద్రతకు, అమెరికా రక్షణకు తిరుగుండదు.

# రోటరీక్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సర్వేకల్ క్యాన్సర్ వాక్సిన్

**తెనాలి టౌన్ జనవరి21(ప్రభాతవార్త):** రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంటపురం మరియు రోటరీ క్లబ్ ఆఫ్ ఆంధ్ర పారిస్ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ డిస్ట్రిక్ట్ 3150,మరియు రోటరీ డిస్టిక్ 3011 వారి సారథ్యంతో, పట్టణంలోని కొత్తపేట లోగల రావి సాంబయ్య మున్సిపల్ బాయ్స్



హైస్కూల్ విద్యార్థులకు,బుధవారం స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ చేతులమీదుగా, సర్వేకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ను సుమారుగా 600 మందికి పైగా విద్యార్థులకు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్,మాజీ శాసన సభ్యురాలు గోగినేని ఉమ, ఢిల్లీ క్లబ్ రొటేరియన్ వందనబల్ల,ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ తాళ్ల రాజశేఖర్ రెడ్డి, గుంటూరు క్లబ్ రొటేరియన్ అనిల్,అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, పాల్గొన్నారు. అనంతరం మంత్రి మనోహర్ మాట్లాడుతూ,రోటరీక్లబ్ అంటేనే సేవలకు ప్రతిరూపమని,విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, సుమారు 5 వేల రూపాయల ఖరీదు చేసే ఈ క్యాన్సర్ వ్యాక్సిన్ విద్యార్థులకు ఉచితంగా అందించటం చాలా గొప్ప విషయమని,నిరంతరం ప్రజలకు సేవలో ముందుండే రోటరీక్లబ్ ప్రతినిధులను ఈ సందర్భంగా అభినందిస్తున్నానన్నారు.ఈ కార్యక్రమాన్ని అధ్యక్ష కార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వరరావు,కన్నెగంటి మురళీకృష్ణ ,జివి. నారాయణ,గుత్తా వెంకటరత్నం,పరివేక్షణలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ జాస్తి నరేంద్ర,మరియు పలువురు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## పశువుల్లో గర్భకోశ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : పశు వైద్యాధికారులు కోటేశ్వరమ్మ, భవ్యశాంతి

**వట్టిచెరుకూరు, జనవరి 21, ప్రభాతవార్త:** పశువుల్లో సంభవించే గర్భకోశ వ్యాధులపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని వట్టిచెరుకూరు, కాట్రపాడు పశు వైద్యాధికారులు డాక్టర్ కె. కోటేశ్వరమ్మ, డాక్టర్ ఏ.భవ్యశాంతి పేర్కొన్నారు. మండల పరిధిలోని లేమల్లెపాడు,



చమళ్ళమూడి గ్రామాలలో బుధవారం పశు సంవర్ధకశాఖ, పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంతానోత్పత్తికి ఉపయోగపడని పాడి పశువులను పశు వైద్యుల సూచనలతో వైద్యం చేయించి సంతానానికి ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆడ దూడల ఉత్పత్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు పశువుల ఎద ఇంజక్షన్ రాయితీ అందజేయడం జరుగుతుందన్నారు. లేమల్లెపాడులో సర్పంచ్ పాతూరి శివపార్వతి, ఎంపీటీసీ సభ్యులు క్రోసూరి నాగరాజ కుమారి, సొసైటీ అధ్యక్షులు పాతూరి కృష్ణారావు లు ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ..గత వైసిపి ప్రభుత్వం పాడి పరిశ్రమను నిర్వీర్యం చేసి పాడి రైతులను అధోగతి పాలు చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పశుసంవర్ధక శాఖపై దృష్టి సారించి తగిన పథకాలను పునర్దరించిందని తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.150 కోట్ల పశువుల ఇన్సూరెన్స్ బకాయిలను వైకాపా ప్రభుత్వం నిలిపివేస్తే, కూటమి ప్రభుత్వం ఆ నిధులను విడుదల చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం పశువులకు మూడేళ్ల ఇన్సూరెన్స్ తో పాటు 50శాతం సబ్సిడీపై రైతులకు దాణా అందిస్తుందని వివరించారు. గతంలో రైతు ఫోన్ చేస్తేనే పశువుల అంబులెన్స్ వచ్చే విధానం ఉండేదని, దీంతో ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొత్త నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. రాష్ట్రంలో పశువుల అంబులెన్స్ వాహనాలను 104 తరహాలో ప్రభుత్వం మార్పు చేసిందని గుర్తు చేశారు. ఇవి రోజుకు ఒక గ్రామానికి వెళ్లి ఉదయం నుండి రాత్రి వరకు సేవలు అందిస్తాయని చెప్పారు. రైతుల ఆర్థిక పురోభివృద్ధి పశువుల ఆరోగ్యంపైనా ఆధారపడి ఉంటుందని, పాడి పశువులకు సరైన సమయంలో వైద్యం అందించాలని సూచించారు. లేమల్లెపాడులో 26 గేదెలు, 20 దూడలు నట్టల నివారణ మందు, 13 పశువులకు గర్భకోశ నివారణ చికిత్సలు అందించారు. ఈ వైద్య శిబిరంలో జెవివో ఝాన్సీరాణి, ఏహెచ్ఏ హేమలత, ఓఎస్ పెదబాబు, టిడిపి నేత కె. బుల్లిబాబు, దేవదాయ ధర్మాదాయ కమిటీ చైర్మన్ ఒంగోలు కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు. చమళ్ళమూడి గ్రామంలో జరిగిన పశు వైద్య శిబిరంలో 34 గేదెలు, 40 దూడలకు నట్టల నివారణ మందు, 13 గేదెలకు గర్భకోశ వ్యాధుల పరీక్షలు, 300 గొర్రెలు, మేకలకు డీవార్మింగ్ చేయడం జరిగిందన్నారు. ఇక్కడ జరిగిన వైద్య శిబిరంలో విఎల్ఓ బి.నాగేశ్వరరావు, విఏ పి. శ్రీనివాసదాసు, ఏహెచ్ఏలు ఖాదర్, సతీష్, ఓఎస్ పుష్ప, పశు యజమానులు పాల్గొన్నారు. అనంతరం పశు యజమానులకు ఉచిత మందులు అందించారు.

# కార్డన్ సెర్చ్

**గుంటూరు క్రైమ్, జనవరి21,ప్రభాతవార్త:** గంజాయి సంబంధిత,ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్న పోలీసులు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా అనుమానితులు, పాత నేరస్తుల కదలికలపై పటిష్ట నిఘా.ఎటువంటి నేరాలు జరగకుండా పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు .గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు గంజాయి,ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధమే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృత కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా గంజాయి,మాదక ద్రవ్యాల నిర్మూలనతో పాటు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు "సంకల్పం" కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు.బుధవారం సౌత్ డిఎస్పీ భానోదయ నేతృత్వంలో నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని టిడ్కో గృహాల్లో,వెస్ట్ డిఎస్పీ అరవింద్ నేతృత్వంలో నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణబాబు కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించి విస్తృతంగా తనిఖీలు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా డిఎస్పీలు మాట్లాడుతూ...గంజాయి,ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడమే లక్ష్యంగా పోలీసు బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాయని తెలిపారు.నల్లపాడు స్టేషన్ పరిధిలోని టిడ్కో గృహాల్లో 88 వాహనాలను పరిశీలించి, సరైన పత్రాలు లేని 8 వాహనాలను స్వాధీనం చేసుకుని, నిబంధనలు ఉల్లంఘించినందుకు 54 వాహనాలకు రూ.52,790/ విలువైన ఈచలానాలు విధించామని సౌత్ డిఎస్పీ భానోదయ తెలిపారు.నగరంపాలెం స్టేషన్ పరిధిలోని కృష్ణబాబు కాలనీలో సరైన పత్రాలు లేని 32 వాహనాలను గుర్తించి, తదుపరి చర్యలు చేపట్టినట్లు వెస్ట్ డిఎస్పీ అరవింద్ పేర్కొన్నారు.ఈ ఆపరేషన్లలో బాడీ వోర్న్ కెమెరాలు, ఫింగర్ ప్రింట్ డివైజ్లు, డ్రోన్ కెమెరాలు ఉపయోగించి.. రౌడీ షీటర్లు,.. సస్పెక్ట్ షీటర్లు,.. గతంలో గంజాయి కేసుల్లో పాల్గొన్న నిందితులను విచారించి, వారికి కౌన్సెలింగ్






నిర్వహించడం జరిగింది.గంజాయి,ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలనకు గట్టి నిఘా ఏర్పాటు చేసినట్టు పేర్కొని, గంజాయి అమ్మకం, వినియోగం,సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం డిఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్యూనిటీ మీటింగ్లో ప్రజలకు గంజాయి,మాదక ద్రవ్యాల వాడకం వలన కలిగే ఆరోగ్యపరమైన అనర్థాలు, చట్టపరమైన సమస్యలు వివరించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, అలవాటు వ్యసనంగా మారి భవిష్యత్తును నాశనం చేస్తుందని సూచించారు."గంజాయి రహిత గుంటూరు జిల్లా" సాధన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అవగాహన కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని, స్కూళ్లు, కాలేజీలు,పరిసర ప్రాంతాల్లో ప్రజలతో అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా అక్కడ సమావేశమైన ప్రజలతో "సంకల్పం ప్రతిజ్ఞ" చేయించారు.గంజాయి అమ్మేవారు, వినియోగించే వారి గురించి సమాచారం తెలిసిన వెంటనే డయల్ 112కు ఫోన్ చేసి పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలిపారు.

# జిఎస్టీ అప్పిలెట్ ట్రిబ్యునల్ బెంచ్ కార్యకలాపాలు ప్రారంభం

**గుంటూరు విద్య జనవరి 21 ప్రభాతవార్త:** వస్తు సేవల పన్ను వివాదాల పరిష్కారానికి విజయవాడలో జిఎస్టీ అప్పీలేట్ ట్రిబ్యునల్ ( జిస్టాట్ ) ప్రారంభమైంది. దీనిని జిస్టాట్ జ్యుడీషియల్ సభ్యులు భాస్కర్



రెడ్డి వేమిరెడ్డి బుధవారం బృందావన్ కాలనీలో లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జిస్టాట్ కార్యాలయంలో ఉన్నతాధికారుల సమక్షంలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా భాస్కరరెడ్డి వేమిరెడ్డి మాట్లాడుతూ.. జిస్టాట్ బెంచ్ తాత్కాలికంగా విజయవాడ నుండి పనిచేస్తుందన్నారు.వస్తు సేవల పన్ను వివాదాల పరిష్కారానికి సంబంధించి భారతదేశంలో అత్యున్నత అప్పీలేట్ సంస్థ యైనటువంటి జిస్టాట్, జిఎస్టి అధికారులు జారీ చేసిన ఆదేశాలపై అప్పీల్ చేసుకోవడానికి పన్ను చెల్లింపుదారులకు ఇది ఒక సమర్థవంతమైన వేదికగా నిలుస్తుందన్నారు. ఈ ట్రిబ్యునల్ చట్టం యొక్క ఏకరీతి అమలును మరియు సత్వర న్యాయాన్ని నిర్ధారిస్తుందన్నారు. అప్పీళ్ల దాఖలు, పత్రాల సమర్పణ మరియు కేసుల ట్రాకింగ్ కోసం దీని పోర్టల్లో ఆన్లైన్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అంతకముందు హైదరాబాద్ లో ఉన్న బెంచ్ రెండు తెలుగు రాష్ట్రాలకు సేవలందించిందని తెలిపారు. ఇప్పుడు ఎ.పి లో ఏర్పాటు శుభపరిణామన్నారు.ఈ కార్యక్రమంలో జిఎస్టి జాయింట్ కమిషనర్ దేవ్ కుమార్ రిజ్వాని, అసిస్టెంట్ కమిషనర్ టి.నాగేశ్వరరావు, సూపరింటెండెంట్లు ఆర్.పి.పి.కుమార్, నవీన్ రాజు, చలం, రాష్ట్ర జిఎస్టి అధికారులు పాల్గొన్నారు.

# విద్యా బోధనలో ఏఐ పాత్ర కీలకం

**గుంటూరు విద్య జనవరి 21 ప్రభాతవార్త :** విద్యా విధానంలో కృత్రిమ మేధస్సు విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని, గూగుల్ మరియు ఏఐ ద్వారా సమాచారం సులభంగా అందుతున్న ఈ యుగంలో భవిష్యత్తులో ఉపాధ్యాయులు కేవలం బోధకులుగా కాకుండా విద్యార్థులకు క్రిటికల్ థింకింగ్ నేర్పించే మెంటార్లు, ఫెసిలిటేటర్లుగా మారతారని "శ్రీచక్ర ఏఐగ్రెటెడ్ లెర్న్టెక్ ఫౌండర్ సీఈఓ శ్రీ నెక్కంటి శ్రీనివాస్ చక్రవర్తి పేర్కొన్నారు. స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ఇంటర్నల్ క్వాలిటీ అష్యూరెన్స్ సెల్ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ సి.ఎస్.ఈ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో "ఫ్రమ్ ప్రాంప్ట్ టు ప్రోగ్రెస్ : ఏ.ఐ డ్రైవెన్ ఇన్నోవేషన్ ఇన్ అవుట్కమ్బేస్డ్ ఎడ్యుకేషన్" అనే అంశంపై నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అవుట్కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ సాధనలో ఏఐ టూల్స్ పాత్ర అత్యంత కీలకమని, ఇంటెలిజెంట్ ఇన్నోవేషన్ ద్వారా విద్యా బోధన, పరీక్షా విధానం, పాఠ్య ప్రణాళిక రూపకల్పనలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని తెలిపారు. సరైన విధంగా ప్రాంప్ట్ ఇవ్వడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని వివరించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఏఐ టూల్స్ విద్యార్థి సామర్థ్యాన్ని బట్టి పాఠాలు, అసైన్మెంట్లు వేర్వేరుగా అందిస్తున్నాయని, అధ్యాపకులు కొత్త టెక్నాలజీపై ఎప్పటికప్పుడు శిక్షణ పొందాల్సిన అవసరం ఉందని శ్రీనివాస్ చక్రవర్తి పేర్కొన్నారు.పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా కొత్త టెక్నాలజీ ఆధారంగా డైనమిక్ కరిక్యులమ్ రూపొందిస్తూ తమ కళాశాల విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందిస్తున్నట్లు కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని తెలిపారు. తమ కళాశాల ఎప్పుడూ నూతన సాంకేతికతను ప్రోత్సహించడంలో




ముందంజలో ఉంటుందని, ఈ ఎఫ్.డి.పి ద్వారా అధ్యాపకులు పొందే జ్ఞానం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, అకడమిక్ అండ్ ఆర్ డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, ఐక్యూఏసి కోఆర్డినేటర్, వివిధ శాఖల విభాగాధిపతులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# అబ్బినేనిగుంట పాలెంలో పొలంపిలుస్తుంది

**పెదనందిపాడు జనవరి 21 (ప్రభాతవార్త)** పెదనందిపాడు మండలంలోని అబ్బినేని గుంటపాలెం లో బుధవారం మండల వ్యవసాయ అధికారి ఐ. సుబ్రహ్మణ్యం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎం ఏ ఓ




సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రైతులు రబీ సీజన్లో వేసిన పంటలైన శనగ, మొక్కజొన్న,మిరప .మినుము మొదలైన పంటల వివరాలను రైతు సేవా కేంద్రాలకు వెళ్లి పంట నమోదు చేయించుకోవాలన్నారు. అనంతరం సాగులో ఉన్న శనగ పొలాలను సందర్శించి పూత కాయ ఏర్పడే దశలో ఉన్న శనగ పంటను శనగపచ్చ పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం ఉన్నందున రైతులు పురుగు యొక్క ఉధృతని బట్టి ఇమా మేక్టీన్ బెంజోయేట్ 100 గ్రాములు ఒక ఎకరాకి 200లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా రస్ట్ తెగులు ( కుంకుమ తెగులు) కూడా ఆశించే అవకాశం ఉన్నందున ప్రొపి కానోజోలు ఒక ఎకరాకి 250 ఎం.ఎల్ 200లీటర్లుతో కలిపి పిసికారి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి.హెచ్.ఏ వంశీ యాదవ్. పలువురు రైతులు పాల్గొన్నారు.

# కొమ్మూరు,గార్లపాడు గ్రామాల్లో పొలంపిలస్తుంది

**కాకుమాను జనవరి 21,(ప్రభాతవార్త):** మండల పరిది కొమ్మూరు, గార్లపాడు గ్రామాల్లో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించిన్నట్లు మండల వ్యవసాయధికారి



వి. సుధాకర్ బుధవారం తెలిపారు. సుధాకర్ మాట్లాడుతూ రబీ 2025 సీజన్లో ఈ పంట నమోదు చేయటం జరుగుతుంది కనుక రైతులందరు సమీప రైతు సేవ కేంద్రం లో పాస్ బుక్ కాపీ మరియు ఆధార్ నెంబర్ తీసుకువచ్చి గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి పంట నమోదు చేసుకోవాలిని వ్యవసాయ అధికారి తెలియజేసినారు. మొక్కజొన్నలో ఎరువుల యాజ మాన్యం గురించి తెలియజేయటం జరిగినది. మొక్కజొన్న లో కత్తెర పురుగు నివారణకు మొక్కజొన్న 20 30 రోజుల దశలో 5 వేప గింజల కషాయాన్ని లేదా వేప నూనె 1500 పిపిఎం ఒక లీటర్ నీటుకి కలిపి చేయాలి.ఎకరాకు 10 లింగాకర్షణ బుట్టలను మొక్క మొలచిన పది రోజుల్లోపు అమర్చాలి అన్నారు .స్పైనో సాడ్ 0.3 మి. లీ లీటర్ నీటి కలిపి పది నుంచి 15 రోజులకు పిచికారి చేయాలి అని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## డిఐజిని మర్యాదపూర్వకంగా కలిసిన భాజపా నాయకులు

**గుంటూరు విద్య జనవరి 21 ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ నేతృత్వంలో ఇన్స్పెక్టర్ జనరల్ సర్వ



శ్రేష్ట త్రిపాఠి ని మర్యాద పూర్వకంగా కలిసి దుశాలువాతో సత్కరించి మొక్కనిచ్చి అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతలు కాపాడటానికి ప్రతి ఒక్కరు సహకరించాలని వ్యక్తిత్వ వికాసం పెంచుకుంటూ బాధ్యతయుతంగా సద్వర్తనతతో జీవించాలి అని ఆయన అన్నారు సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలందరూ సంఘటితంగా ఉండి కుటుంబ కలహాలు, భూకబ్జాలు జరగకుండా మంచి నడవడికతో ప్రభుత్వానికి పోలీసు యంత్రాంగానికి సహకరించాలని ఇది ప్రజల సమిష్టి బాధ్యత అని ఆయన అన్నారు ఈసందర్భంగా వారు అందిస్తున్న సేవలకు నాయకులు ధన్యవాదములు తెలియజేశారు.

## బ్రాహ్మణ సేవా సమితి వారి ఉచిత సామూహిక ఉపనయనములు

**గుంటూరు విద్య జనవరి 21 ప్రభాతవార్త:** బ్రాడీపేట 1/ 13 లో ఉన్న బ్రాహ్మణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 25వ తారీకు నాడు ఉచిత సామూహిక ఉపనయనములు నిర్వహించనునట్టు కన్వీనర్ బొప్పూడి శివరామకృష్ణ ప్రసాద్ తెలియజేశారు. బ్రాహ్మణ సేవా సమితి వారు ఎన్నో సంవత్సరములుగా ఉచిత సామూహిక ఉపనయనములు నిర్వహించుచున్నట్టు తెలియజేశారు ఈ అవకాశం బ్రాహ్మణులకు మాత్రమే అని చెప్పారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవా సమితిలో ఉపనయనముల కరపత్రముల ఆవిష్కరణ జరిగింది. ఉపనయనములు చేసుకోదలుచుకున్న వారు ఫిబ్రవరి 15వ తారీకు లోపల బ్రాహ్మణ సేవ సమితి ఆఫీసులో అప్లికేషన్ అందజేయవలెను అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నందిరాజు పాండురంగారావు, ఉపాధ్యక్షులు వేదాంతం వెంకట వినోద్ కిరణ్, కార్యదర్శి రంగా వజ్జుల లక్ష్మీపతి, కోశాధికారి తుళ్లూరు ప్రకాష్, కో కన్వీనర్ ముక్కామల మారుతి రాంగోపాల్, సభ్యులు గొల్లపూడి రామకృష్ణారావు, కర్లపాలెం బాలకృష్ణ, , కటక రాజు సాయిబాబా శర్మ, ఇంజనంపాటి సుబ్రహ్మణ్యం, దుర్భ ఫణిభూషణ్ మరియు తూటు పల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# విద్యార్థులు లక్ష్యాన్ని సాధించాలి

**కొల్లిపర, జనవరి 21, ప్రభాతవార్త:** క్రమ శిక్షణ,పట్టుదలతో విద్యార్థులు లక్ష్యాలను సాధించాలని జాగృతి భారత్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి గణేష్ అన్నారు.బుధవారం మండలంలోని అన్నవరపులంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా




ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని చెప్పారు.పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధిస్తే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి మార్గం ఏర్పడుతుందన్నారు.ప్రధానోపాధ్యాయుడు మల్లేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పుడూ దాతల సహకారాన్ని మరచిపోరాదన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కుటుంబ డేటా సేకరణ సర్వే పూర్తిచేయాలి

**కొల్లిపర, జనవరి 21, ప్రభాతవార్త:** కుటుంబ డేటా సేకరణ సర్వే కార్యక్రమాన్ని శరవేగంగా పూర్తిచేయాలని డిప్యూటీ ఎంపిడివో దానయ్య ఆదేశించారు.బుధవారం మండలంలోని పిడపర్రు సచివాలయాన్ని తనిఖీ చేసి సిబ్బంది హాజరును పరిశీలించారు.సచివాలయం సిబ్బందికి తగిన సూచనలిచ్చారు.ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపిడివో దానయ్య మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్ళి కుటుంబానికి చెందిన సమగ్రమైన వివరాలు నమోదు చేయాలని చెప్పారు.ప్రతి ఇంటికి బెనిఫిట్ కార్డు మంజూరు చేస్తామని తెలిపారు.కుటుంబ సర్వేలో



ఆదాయం,ఆరోగ్యం,విద్య వంటి వివరాలు చేయాలని చెప్పారు.ఈ సర్వే వలన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు వీలేర్పడుతుందన్నారు.మండలంలోని ప్రజలు సర్వే కార్యక్రమానికి సహకరించాలని దానయ్య కోరారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కొల్లిపర మండల పాస్టర్స్ కార్యవర్గం

**కొల్లిపర, జనవరి 21, ప్రభాతవార్త:** సమాజంలో ఐక్యమత్యంతో జీవిస్తేనే మేలు చేకూరుతుందని మోహన్ అన్నారు.బుధవారం కొల్లిపర మండల పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం అత్తులూరిపాలెం దైవస్వరూపి ప్రార్థన మందిరంలో జరిగింది.ఈ సమావేశానికి రెవ.పిల్లి సంసోన్ అధ్యక్షత వహించారు.కొల్లిపర మండల పాస్టర్స్ అధ్యక్షునిగా రెవ.జి.జయపాల్ 5వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షుడిగా రెవ.మానుకొండ సుమన్బాబు,ఉపాధ్యక్షులుగా రెవ.చిక్కాల జోసఫ్ లూథర్పాల్,రెవ.ఎల్.మోహన్,కార్యదర్శులుగా రెవ.కనపర్తి జాకబ్, రెవ.బి.ఇస్సాకు,కోశాధికారిగా రెవ.పిల్లి సంసోన్,సహాయ కార్యదర్శులుగా రెవ.ఆరే ప్రభుదాస్,పాస్టర్ కనపాల రవిచంద్రబాబు తదితరులు ఎన్నికయ్యారు.



## ఘనంగా శ్రీమార్కండేయ మహర్షి జయంతి వేడుకలు

**తెనాలి మున్సిపాలిటీ జనవరి21(ప్రభాతవార్త):** పద్మశాలియ వంశ మూలపురుషుడైన శ్రీ



మార్కండేయ మహర్షి జయంతి వేడుకలను బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని షరాఫ్ బజార్ లో వేంచేసిన శ్రీ భద్రావతి సమేత శ్రీ భావనాఋషి స్వామి దేవస్థానం నందు శ్రీ మార్కండేయ మహర్షి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు,విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలీయ సంఘ పెద్దలు మాట్లాడుతూ, మార్కండేయుడు చిన్నతనం లోనే తన అసాధారణ ప్రతిభతో గొప్ప శివ భక్తుడిగా పేరుగాంచాడని, తన మరణాన్ని ముందుగానే తెలుసుకొని యముడిని సైతం జయించి ఆ పరమశివుని కృపతో చిరంజీవిగా నిలిచిపోయాడని, తనభక్తితో ఆ శివుణ్ణి కూడా మెప్పించిన గొప్ప శివభక్తుడు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలీయ సంఘ పెద్దలు, పలువురు సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి వ్యాధిగ్రస్త చిన్నారులకు నిత్యావసరాలు పంపిణీ

**తెనాలి టౌన్ జనవరి21(ప్రభాతవార్త):** స్థానిక ఐతానగర్ లోని మైకా చర్చి నందు అబాండెంట్ లెప్రసీ హాస్పటల్ వారి సౌజన్యంతో హెచ్ఐవి వ్యాధిగ్రస్త చిన్నారులకు,ప్రతి నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయు కార్యక్రమాన్ని జనవరి నెల కూడా ప్రతి ఒక్కరికి సరుకులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మైకా మినిస్ట్రీస్ డైరెక్టర్ పాముల రవికుమారి మాట్లాడుతూ,చిన్నారులకు మనం సమాజంలో ఏ విధంగా ఉండాలి,అందరితో ఏ విధంగా మెలగాలనే మంచి పద్ధతులను వివరించారు. అలాగే సమాజంలో హెచ్ఐవి వ్యాధిగ్రస్త చిన్నారులను ఆదరించాలని, వారికి విద్య వైద్యరంగంలో అండగా ఉండి, తగిన గౌరవం



కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాముల రిచార్డ్,పాముల అనూష, డాక్టర్ జంగం శ్యామ్, అక్కి దాసు కిరణ్ కుమార్,కనపర్తి అనిల్,పాముల రోజ్ వెల్ట్, దేవరపల్లి పుష్పరాజు తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుల ధర్నా

రేపల్లె, జనవరి 21, ప్రభాతవార్త:ఇసుకపల్లిలోని భారత ఆహార సంస్థ గోదాముల ఎదుట కూలి వేతన సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం హమాలీ కార్మికులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.బియ్యం లారీలను కదలనివ్వలేదు.ఈ సందర్భంగా ఎఐటియుసి బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ కూలిరేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ స్పందించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు.బాపట్ల,రేపల్లె,వేమూరు వేర్ హౌస్ గోడౌన్లలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు అదనంగా రూ.50 కూలీ పెంచాలన్నారు.ఏప్రిల్ 9వ తేదీ బాపట్లలో ఎఐటియుసి జిల్లా మహాసభలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎస్ పాయింట్ హమాలీ కార్మికులు ఎం.వసంతరావు, ఎ.రవీంద్రబాబు,సునీల్, పిరత్నబాబు ,కె.రవిబాబు,రత్నకిరణ్,కె.రాజు పాల్గొన్నారు.



# కిట్స్ అధ్యాపకురాలికి డాక్టరేట్

**వట్టిచెరుకూరు, జనవరి 21, ప్రభాతవార్త :** వింజనంపాడు: మండలంలోని వింజనంపాడు గ్రామ పరిధిలో ఉన్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసిఈ విభాగానికి చెందిన అంబికా అన్నవరపు "డీనాయిసింగ్ ఆఫ్ మెడికల్ ఇమేజస్ యూసింగ్ అడ్వాటివ్ మెషీన్ లెర్నింగ్ అప్రోచెస్" అనే అంశంపై చేసిన పరిశోధనకు కర్ణాటక బెలగావి, విశ్వేశ్వరయ్య టెక్నలాజికల్ యూనివర్శిటి డాక్టరేట్ ను ప్రదానం చేసిందని కళాశాల చైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు బుధవారం తెలిపారు. డాక్టర్ సురేఖ బొర్రా పర్యవేక్షణలో అన్నవరపు అంబికా చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించడం తమకెంతో గర్వంగా ఉందని కళాశాల చైర్మన్ పేర్కొన్నారు. తమ కళాశాలలో విధులు నిర్వహిస్తూ, డాక్టరేట్ పొందిన అంబికా క్లిష్టమైన సాంకేతిక అంశాలపై నిర్వహించిన పరిశోధనకు గుర్తింపు లభించడం ఎంతో హర్షణీయమని తెలియజేశారు. ఈ ఘనత సాధించిన డా.అంబికా అభినందిస్తూ, మున్ముందు ఎన్నో పరిశోధనల దిశగా కృషి చేయాలని ఆశించారు. తమ కళాశాలలో అధ్యాపకులను వివిధ పరిశోధనల దిశగా ప్రోత్సహిస్తున్నామని వివరించారు వివరించారు. డాక్టరేట్ పట్టా పొందిన అంబికాను కళాశాల కార్యదర్శి కోయి శేఖర్, ప్రిన్సిపల్ డా.పి.బాబు, అకడమిక్ డైరెక్టర్ డా.కె. హరిబాబు మరియు విభాగాధిపతి డా.ఎన్. ఆదినారాయణతో పాటు వివిధ శాఖల హెచ్వోడీలు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.



## ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పంచాయితీ అధికారులు త్వరితగతిన సాధించాలి

**చెరుకుపల్లి, జనవరి 21, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీలలో ఘన వ్యర్థాల నిర్వహణ లక్ష్యాలు త్వరితగతిన సాధించాలని పర్యవేక్షణ అధికారిణి పి మాధురి అన్నారు. మూడు రోజుల శిక్షణా తరగతులలో భాగంగా చెరుకుపల్లి ఎల్టిసి నందు నిర్వహిస్తున్న ముగింపు శిక్షణ కార్యక్రమంలో ఆమె బుధవారం పాల్గొన్నారు. గ్రామస్థాయిలో సమర్థవంతమైన చెత్త నిర్వహణకు గ్రామంలోని అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శిక్షణ తరగతుల్లో నేర్చుకున్న అంశాలను తూచా తప్పక పాటించి లక్ష్యాలను సాధించాలన్నారు. శిక్షణ తరగతులు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు, సి ఆర్ పి లు, ప్రకాశం జిల్లా డిఆర్పి చక్రధరావు ,నెల్లూరు జిల్లా డిఆర్పి టి శ్రీనివాసులు, కాకినాడ ఎఫ్ టి సి కెఎల్ ఎస్ గణేష్, పంచాయతీ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరీక్షా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ప్రత్యేకాధికారి యు.చెన్నయ్య

**పొన్నూరు, జనవరి 21,ప్రభాతవార్త:** పదో తరగతి పరీక్షలకు గడువు దగ్గరకు వస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొనేవిధంగా ఆలోచన చేసి శ్రద్ధగా చదవాలని మునిసిపల్ ప్రత్యేకాధికారి, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ యు.చెన్నయ్య సూచించారు. నేతాజీనగర్‌లోని మునిసిపల్ ఉన్నత పాఠశాలలో వంద రోజుల కార్యక్రమం యొక్క తీరు తెన్నులను ఆయన పరిశీలించారు. విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ప్రణాళికాబద్ధంగా చదివితే మంచి మార్కులు సాధించవచ్చున్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వంద రోజుల కార్యక్రమం విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఉపాధ్యాయులు కూడా వంద రోజుల కార్యక్రమం సజావుగా సాగేవిధంగా విద్యార్థులను కార్యోన్ముఖులను చేయాలన్నారు. విద్యార్థులు చదివిన పాఠ్యాంశాలను వ్రాయడం కూడా చేసినట్లయితే పరీక్షల్లో తప్పులు దొర్లకుండా చూసుకోవచ్చాన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహారపదార్థాలను సక్రమంగా తయారు చేసి వడ్డిస్తున్నారా..?లేదా..? అనే అంశాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులను పిలిచి వివరాలను అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వ మెనూకు, ఇక్కడ నిర్వాహకులు చెప్పే మెనూ ఒకటిగా ఉందా..?లేదా..? అనే విషయాలను సరిచూశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కాకుమాను లాజర్‌బాబు తదితరులున్నారు.



## రైతులు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి

### -మండల వ్యవసాయ విస్తరణాధికారి శ్రీకాంత్

**పొన్నూరు, జనవరి 21,ప్రభాతవార్త:** రైతులు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్ సూచించారు. మండల పరిధిలోని చిన ఇటికంపాడు, వల్లభరావుపాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ అపరాల సాగులో కలుపు నివారణపై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం మినుము పైరు 30రోజుల దశలో ఉన్నందున ఒక నీటి తడి ఇచ్చి ఆ తేమ శాతములో కలపు నివార చర్యలు చేపట్టాలన్నారు. మినుము పైరులో పల్లాకు తెగులు, జెమిని వైరస్, తెల్లదోమ ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. పల్లాకు తెగులు నివారణకు ఎసిటామిప్రిడ్ 0.60గ్రాములు ఎకరాకు, ఎసిఫేటు 250గ్రాములు, ట్రైజోఫాస్ 300మీ.లీ. ఎకరాకు పిచికారి చేయాలన్నారు. రైతులకు గ్రామవ్యవసాయ సహాయకులు పంట నమోదు తేదీని ముందుగా తెలియ పరుస్తారని, అందుబాటులో ఉండి రైతులు



పంట నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఆకిశెట్టి గాంధీ, గ్రామ వ్యవసాయ సహాయకులు కె.మేఘన, సంధ్య, యు.గుడారు అంకయ్య, ఎంపీఈవో సింహాద్రి సురేష్, రైతులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటలో కలుపు నివారణ పై రైతులు శ్రద్ధ పెట్టాలి

### -మండల వ్యవసాయాధికారి ప్రియదర్శిని

**చేబ్రోలు(పొన్నూరు), జనవరి 21,ప్రభాతవార్త:** రైతులు మొక్కజొన్న పంటలో కలుపు నివారణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల వ్యవసాయాధికారి ప్రియదర్శిని సూచించారు. చేబ్రోలు మండల పరిధిలోని వేంజర్ల, నారాకోడూరు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.



ఈ సందర్భంగా ప్రియదర్శిని మాట్లాడుతూ మొక్కజొన్నలో కలుపు నివారణకు అట్రాజిన్ కలపు మందును ఎకరానికి 250గ్రాముల నుంచి 300గ్రాముల వరకు పిచికారి చేయాలన్నారు. 30నుంచి 35రోజులలోపు ఉధృతి ఎక్కువగా ఉంటే ఇమమెక్టిన్ బెంజోట్ ఎకరానికి 20గ్రాములు పిచికారి చేయాలని సూచించారు. జిల్లా రైతు శిక్షణా కేంద్రం అధికారి ఐ.సునీత మాట్లాడుతూ ప్రతి పంటలో పంట కాలానికి ముందు, 30రోజులలో జీవన ఎరువులు ఎకరానికి 2నుండి 4కిలోలు భూమిలో కలియదున్నడం అలవాటు చేసుకోవాలన్నారు. దాని వలన పంటలో వచ్చేటటువంటి ఎండు తెగులు వేరు కళ్ళు తెగులును నివారించవచ్చన్నారు. రైతు శిక్షణా కేంద్రం వ్యవసాయాధికారి రాజవంశీ, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## జాతీయ అధ్యక్షుడి నియామకం పట్ల హర్షం వ్యక్తం

**పొన్నూరు, జనవరి 21,ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన నితిన్ నబీన్ సిన్హా స్థానిక బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు.




పట్టణంలోని ప్రధాన కూడలి ఐలాండ్ సెంటర్‌లో ఫ్లెక్సీని ఏర్పాటు చేసి ఆనందోత్సాహాల నడుమ వేడుకలను నిర్వహించారు. భారీ ఎత్తున బాణా సంచా కాల్చారు. కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కలపాల శ్రీనివాసరావు, గోవాడ వెంకటకృష్ణారావు, పాతూరి సోమేశ్వరరావు, గురుబాలు, ఆకాష్, గణేష్, గుడివాడ పవన్, గోవాడ గోపీనాథ్, కె.సాంబిశివరావు, సుశీలరావు, ఎరసాని హైమారావు, నరిశింగం సురేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి ధరఖాస్తు చేసుకొండి

### -సీడీపీఓ ఉమామహేశ్వరి

**పొన్నూరు, జనవరి 21,ప్రభాతవార్త:** పొన్నూరు నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సీడీపీఓ ఉమామహేశ్వరి తెలిపారు.



పెదకాకాని మండలంలోని తక్కెళ్ళ పాడు, నంబూరు గ్రామాల్లోని కార్యకర్తల పోస్టుల భర్తీకి దరఖాస్తులను కోరుతున్నట్లు చెప్పారు. నంబూరు, కొప్పురావూరు గ్రామాల్లో హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. చేబ్రోలు, ఉప్పరపాలెం, పొన్నూరు పట్టణం లోని సంజయ్‌నగర్, రైతులపేట, క్యాబిన్‌పేట హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. వీటిని భర్తీ చేసేందుకు దరఖాస్తులను కోరుతున్నామన్నారు. అర్హులైనవారు ఈ నెల 27వ తేదీ లోపు పొన్నూరులోని సీడీపిఓ కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## వైకాపా సోషల్ మీడియా కార్యకర్తలు చురుగ్గా పనిచేయాలి

### -వైకాపా సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ అర్జున్‌రెడ్డి

**పొన్నూరు, జనవరి 21,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు. పొన్నూరు నియోజకవర్గంలోని



ఎప్పటికప్పుడు సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ అర్జున్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. బుధవారం పట్టణంలోని ఆంధ్రా జ్యూయలర్ అధినేత, వైకాపా నాయకుడు షేక్ షఫాయితుల్లా షాపులో కొద్దిసేపు కార్యకర్తలతో మాట్లాడారు. ఓటమి పాలైనంత మాత్రాను కుంగిపోవాల్సిన పనిలేదని, రానున్న కాలంలో మంచి రోజులు వస్తాయన్నారు. పార్టీని బలోపేతం చేస్తూ, ప్రభుత్వ రాజకీయ పరిస్థితులు, సోషల్ మీడియా పనితీరును అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు అర్జున్‌రెడ్డిని కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయం ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మన్ నాగసూరి ప్రతాప్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు చింతలపూడి మురళీకృష్ణ, గేరా సంజీవ్, జాన్‌సైదా, వాసు, ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు

## జీవితం మీద విరక్తి చెంది వ్యక్తి మృతి

**కొల్లూరు, జనవరి 21 (ప్రభాతవార్త) :** కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని చిలుమూరు గ్రామానికి చెందిన బొంది జగదీష్ (30) తండ్రి రమణ అను అతను పెళ్ళి కావడం లేదని జీవితం మీద విరక్తి చెంది ఈనెల 19వ తేదిన గుళికలు తిని గుంటూరు ప్రభుత్వ హాస్పటల్ నందు చికిత్స పొందుతూ 20వ తేదిన మృతి చెందినట్లు వాళ్ళ తమ్ముడు రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొల్లూరు పోలీసులు వారు కేసు నమోదు చేసి పోస్టు మార్టం చేయడమైనది.



## కొల్లూరు శ్రీ చింతలమ్మ అంకమ్మ తల్లి అమ్మవారి దేవస్థాన కమిటీ ప్రమాణ స్వీకారం

**కొల్లూరు, జనవరి 21 (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కొల్లూరులోని శ్రీ చింతలమ్మ అంకమ్మతల్లి వారి దేవస్థాన కమిటీ ఆలయంలో బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కొల్లూరు



మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధితో పాటు, సేవా కార్యక్రమాలు చేయాలని, ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందేందుకు దేవస్థాన కమిటీ కృషి చేయాలని ఆయన కమిటీ వారు సూచించారు. కొల్లూరు గ్రామంలో కొలువైన శ్రీ చింతలమ్మ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయం నందు ఆలయ నూతన ఛైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో మైనేని మురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయలంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మురళీకృష్ణను ఘనంగా సత్కరించారు. అనంతరం మురళీకృష్ణ సమక్షంలో ఉమ్మడి గుంటూరు జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ పి.కృష్ణంరాజు, కొల్లూరు గ్రూపు దేవాలయాల కార్య నిర్వహణ అధికారి ఐ.సాంబశివరావు సమక్షంలో శ్రీ చింతలమ్మ అంకమ్మ తల్లి దేవస్థానం కమిటీ ఛైర్మన్‌గా లంకోతు వెంకటేశ్వరరావు సభ్యులుగా గుమ్మడి సీతారాంబాబు, పెదపూడి నాగరాజు, నంబూరు పద్మ, కొత్తకోట కిషోర్, చంగిటిపాటి మంగమ్మ, కర్రెడ్ల యోగానందం, చెరుకూరి పుష్పాలీలవతి, గాదే రజని, అర్చక ఎక్స్ అఫీషియో మెంబర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కుర్ర సత్యనారాయణ, గొరికపూడి ప్రసాద్, నాగుల శరత్, మురాల వీర రాఘవయ్య, గాదె చంటి, యడ్ల శ్రీనివాస్, బుర్రి జగన్, బిజెపి నాయకులు గోగినేని చంద్రం, జనసేన నాయకులు ఈమని పవన్, ఈమని మణికంఠ తదితరులు ఉన్నారు.

## ప్రతి బాలిక హెచ్‌పివి టీకాను వేయించుకోవాలి

### - డైరెక్టర్ వీరనారాయణ

**కొల్లూరు, జనవరి 21 (ప్రభాతవార్త) :** తెనాలి వైకుంఠపురం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత హెచ్‌పివి టీకాల పంపిణీ చేసినట్లు వివేకా స్కూల్ డైరెక్టర్ రావిపాటి వీరనారాయణరావు తెలిపారు. బుధవారం కొల్లూరు వివేకాలో డైరెక్టర్ మాట్లాడుతూ 9నుండి 15ఏళ్ళ వయస్సు గల



బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ నివారణ కోసం హెచ్‌పివి టీకాను ఉచితంగా అందించారన్నారు. హెచ్‌పివి టీకాలను ఉచితంగా అందించాలన్నారు. హెచ్‌పివి టీకాల బాలికల ఆరోగ్య భద్రతకు ఎంతో అవసరమన్నారు. భవిష్యత్తులో సర్వైకల్ క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులను నివారించడంలో ఈ టీకా కీలకపాత్ర పోషిస్తుందన్నారు. బాలికల తల్లిదండ్రులు ఈ ఉచిత వైద్య సేవను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## జెనిత్ బ్లాక్ ఎడిషన్ విడుదల

**విజయవాడ, జనవరి 21, ప్రభాతవార్త :** జెనిత్ బ్లాక్ ఎడిషన్‌ను మార్కెట్లో విడుదల చేశామని బ్లెండర్స్ ప్రైడ్ పెర్నాడ్ రికార్డ్ ఇండియా సీఎంవో దేబాశ్రీ దాస్ గుప్తా తెలిపారు. ఆకర్షణీయమైన నలుపు రంగుతో మెరుగైన విలాసం, విలక్షణతకు ప్రాధాన్యతనిస్తుందన్నారు. పేర్కొన్నారు. ఈ జెనిత్ బ్లాక్ ఎడిషన్ ప్రస్తుతం ప్రత్యేకమైన స్టోర్స్ లో మాత్రమే లభిస్తోందన్నారు.

## ఒప్పో ఇండియా రెనో15 సిరీస్ ఆవిష్కరణ

విజయవాడ, జనవరి 21, ప్రభాతవార్త : తమ రెనో15 సిరీస్‌ను మూడు వేరియంట్‌లతో రెనో15 ప్రో, రెనో15 ప్రో మినీ, రెనో15 లనుఆవిష్కరించినట్లు ఒప్పో ఇండియా ప్రతినిథులు తెలిపారు. యువ ప్రయాణికులు, ఫోటోగ్రఫీ ఇష్టపడే వారిని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ సిరీస్లో ఆధునిక కెమెరా సిస్టమ్, ఇంటెలిజెంట్ ఏఐ, ఆకర్షణీయమైన డిజైన్ ఉన్నాయన్నారు.

# శ్రీనివాసంలో శివయ్య అరాచకం

5వ పేజీ తరువాయి

కానీ ఈ వసతి గృహానికి అటువంటి నిబంధనలు వర్తించవు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపైనే వాహనాలను పార్కింగ్ చేసి ఇదేమని ప్రశ్నిస్తున్న పబ్లిక్ పై తండ్రీ,కొడుకులు దుర్భాషలాడుతూ..ఒక్కో సమయంలో భౌతిక దాడులకు సైతం పాల్పడుతున్న ఘటనలు గతంలో చోటుచేసుకున్నాయి. వీరు నిర్వహిస్తున్న వసతి గృహాలపై ఆరోపణలు వెల్లువెత్తుతుండడంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. చీకటి పడిందంటే ఈ వసతి గృహాల ఎదుట మద్యం మత్తులో అక్కడ ఉంటున్న యువకులు చేసే విన్యాసాలకు చుట్టుపక్కల వారు భయభ్రాంతులకు లోనవుతున్నారు. ఇక వసతి గృహంలోనే మద్యం, సిగరెట్లు వినియోగిస్తూ విద్యార్థులు విన్యాసాలు చేస్తుంటారని స్థానికులు ఆరోపిస్తున్నారు.గృహ వినియోగ సిలిండర్ల వినియోగంపీజీ వసతి గృహం అంటే సుమారు 140కు పైగా విద్యార్థులు యువకులు నివాసం ఉంటుంటారు. వీరికి అవసరమైన ఆహారం తయారు చేసేందుకు వాణిజ్య సిలిండర్లు వినియోగించాలి. అయితే ఈ వసతి గృహం కిచెన్ లో పదుల సంఖ్యలో గృహ వినియోగ సిలిండర్లు స్టాక్ ఉంటున్న పౌర సరఫరాల అధికారులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడరు. అదేమంటే వారికి నెలవారి మామూళ్ళు సమర్పిస్తున్నామని బహిరంగంగానే నిర్వాహకులు చెప్పడం గమనార్హం. అశుభ్ర వాతావరణంలో కలుషితమైన పదార్థాలతో వంట చేస్తున్న ఆహార భద్రతా అధికారులు పట్టించుకోరు. ఎందుకంటే వారికి కూడా నెలవారీ మామూళ్ళు ఇస్తున్నామని చెబుతుండడం విశేషం.తరచూ ఘర్షణలు బ్రాడీ పేట నాలుగవ లైన్ లో ఉన్న ఈ వసతి గృహంలో విద్యార్థులు తరచూ ఘర్షణ పడుతూ భయానక వాతావరణం సృష్టిస్తుంటారు. కొద్ది రోజుల క్రితం ఒక కళాశాలకు చెందిన విద్యార్థి పై హాస్టల్ నిర్వాహకులు దాడి చేయడంతో ఆ కళాశాలకు చెందిన మరి కొంతమంది విద్యార్థులు వచ్చి వీరిని చితకబాదినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం పోలీసుల దాకా వెళ్లకుండా సొమ్ముతో సర్దుబాటు చేసినట్లు సమాచారం. ఈ వసతి గృహంలో తరచూ ఇటువంటి ఘర్షణలు చోటు చేసుకోవడం.. స్థానికులు భయభ్రాంతులకు గురికావడం సాధారణంగా మారింది. నిత్యము వేలాదిమంది సంచరించే బ్రాడీపేట లో భయానక వాతావరణం సృష్టిస్తున్న ఈ వసతిగృహంపై పోలీసులు దృష్టి సారించక పోవడంతోఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ వసతి గృహంలో ఎన్నో అరాచకాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం వెనక పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఈ వసతి గృహంపై ఇప్పటికైనా పోలీసులు, కార్పొరేషన్, ఆహార భద్రత శాఖ అధికారులు దృష్టి సారించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉత్కంఠ బరితంగా మంగళగిరి ప్రీమియర్ లీగ్4 ఫైనల్ మ్యాచ్

5వ పేజీ తరువాయి

మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సొంతం చేసుకున్నారు. ప్రీమియర్ లీగ్ సీజన్4 పోటీలలో విజేతగా నిలిచిన వల్లభనేని వెంకటరావు యూత్ జట్టుకు రూ.3 లక్షల నగదు బహుమతిని మంగళాద్రి డెవెలపర్స్ వారు సహకారంతో మాజీ క్రికెటర్ వెంకటపతిరాజు చేతుల మీదుగా అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన సీకే వారియర్స్ జట్టుకు రూ 2 లక్షల నగదు బహుమతిని మంచికలపూడి వైష్ణవి సహకారంతో ఎంపీ సానా సతీష్ చేతుల మీదుగా, తృతీయ స్థానంలో నిలిచిన తోతా ద్రి గ్లాడియేటర్స్ జట్టుకు రూ.లక్ష నగదు





బహుమతిని వెలగపూడి కిషోర్ సహకారంతో మంత్రి అనగాని సత్యప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే ప్రతి మ్యాచ్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కింద రూ.3 వేల నగదును జవ్వాది కిరణ్ చందు సహకారంతో టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా నిలిచిన అశోక్ కుమార్ కు ఎలక్ట్రానిక్ బైక్ ను వల్లభనేని భార్గవ్ సహకారంతో మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా, బ్యాట్స్ మెన్ ఆఫ్ ది సిరీస్ గా నిలిచిన షాలెమ్ రాజుకు రూ.25 వేలుతో పాటు ఎలక్ట్రికల్ బై సైకిల్ కాసరనేని జస్వంత్ సహకారంతో ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు చేతుల మీదుగా అందజేశారు. బౌలర్ ఆఫ్ ది సిరీస్ గా నిలిచిన సోమేశ్వరరావుకు రూ.25 వేలుతో పాటు బై సైకిల్ ను గుత్తా కిషోర్ సహకారంతో ఎమ్మెల్యే ముత్తుమల అశోక్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్ గా నిలిచిన వినయ్ కుమార్ కు రూ.25 వేలతో పాటు బైసైకిల్ ను తాడిబోయిన మహేష్ సహకారంతో శాప్ ఛైర్మన్ రవి నాయుడు చేతుల మీదుగా అందజేశారు, వికెట్ కీపర్ ఆఫ్ ది సిరీస్ గా నిలిచిన షాలెమ్ రాజుకు రూ. 25 వేలుతో పాటు బై సైకిల్ ను షేక్ ఇంతియాజ్ సహకారంతో మాజీ జడ్పీ ఛైర్మన్ బాపిరాజు చేతుల మీదుగా అందజేశారు. ఫైనల్ మ్యాచ్ లో బౌండరీలు, వికెట్లు తీసిన క్రీడాకారులకు ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు చేతుల మీదుగా నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. అలాగే ఫైనల్ మ్యాచ్ లో 50 పరుగులు చేసిన క్రీడాకారుడు అశోక్ కు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బోగి వినోద్ రూ. 50 వేలు అందజేశారు. ప్రతి సిక్స్ కు రూ 2 వేలు చొప్పున వెలగపూడి కిషోర్, బుల్లా మహేష్ రూ 1000 చొప్పున అందజేశారు. ప్రతి బౌండరీకి రూ. 500 బుల్లా మహేష్, ప్రతి వికెట్ కు రూ 2 వేలు చొప్పున తిరువీధుల సతీష్ అందజేశారు. ఫైనల్ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన క్రీడాకారుడికి రూ. 25 వేలను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అందజేయగా, ఫైనల్ మ్యాచ్ లో విజేతగా నిలిచిన జట్టుకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు రూ. 25 వేలు అందజేశారు.

ఈ సందర్భంగా మాజీ భారత క్రికెటర్ వెంకటపతిరాజు మాట్లాడుతూ యువతకు స్పోర్ట్స్ చాలా ముఖ్యమని అన్నారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలని చెప్పారు. ఏపీలో క్రీడలకు 70 నుంచి 80 వరకు స్టేడియాలు ఉన్నాయని తెలిపారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ఈ తరహా టోర్నమెంట్‌లు యువతకు మంచి అవకాశాలను కల్పిస్తాయని అభిప్రాయపడ్డారు. మంగళగిరి నియోజకవర్గంలో వివిధ రకాల టోర్నమెంట్లు నిర్వహించి ఈ ప్రాంతానికి క్రీడలలో మంచి గుర్తింపు తీసుకురావడం కోసం మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి ఓడినవారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. మంత్రి అనగాని సత్యప్రసాద్, మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ సానా సతీష్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు,ఎమ్మెల్యే కాకర్ల సురేష్, శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ1920 మంది క్రీడాకారులు పోటీలలో పాల్గొనడం గొప్ప విషయం అన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు క్రీడలు ముఖ్యమని భావించిన రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళగిరిని క్రీడా హబ్‌గా రూపొందించేలా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఫ్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో సొంత నిధులు వెచ్చించి కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించి, వారికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా తీర్చిదిద్దడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమమన్నారు.

## శంకర్ విలాస్ ఆర్‌ఓబి త్వరగా పూర్తయ్యేందుకు ప్రతి ఒక్కరు సహకరించండి

### మేయర్ రవీంద్ర,కమిషనర్ మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, జనవరి 21,(ప్రభాతవార్త) :** గుంటూరు నగరంలో కీలకమైన శంకర్ విలాస్ ఆర్‌ఓబి నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, నగర కమిషనర్ కె మయూరి అశోకులు కోరారు. శంకర్ విలాస్ ఆర్‌ఓబి ప్రభావితం ప్రాంత భవనాల యజమానులతో కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశ మందిరంలో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల స్థలాలు, భవనాలు కోల్పోతున్న ప్రతి ఒక్కరికి నిబంధనల ప్రకారం టిడిఆర్ బాండ్స్, నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల ఏ ఒక్కరిని ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశం కాదని, ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని, అదేవిధంగా బుజ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారని పేర్కొన్నారు. ఆర్‌ఓబి పనులు పూర్తయ్యాక, అక్కడ ప్రజల కోరిక మేరకు ఆర్‌యు బీలు నిర్మాణానికి కౌన్సిల్ తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరిగింది అన్నారు. ఇప్పటికే 70 శాతం మంది బ్రిడ్జి నిర్మాణానికి ఆమోదం తెలిపారని వెల్లడించారు. మిగతావారు కూడా ఆమోదిస్తే పనులు త్వరగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.టిడిఆర్ బాండ్లు ఆన్లైన్లో ప్రాసెస్ లో ఉన్నాయని, ప్రతి ఒక్కరికి నష్టపరిహారం తప్పకుండా అందిస్తామని హామీ ఇచ్చారు. యజమానుల అనుమానాలు నివృత్తి చేసేందుకు వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమాచారం వారికి తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిటీ ప్లాను రాంబాబు, ఏసిపి రెహమాన్, ఆర్‌ఓబి ప్రభావిత ప్రాంత భవనాల యజమానులు పాల్గొన్నారు.



## గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలలో 50 శాతం పూర్తయిన ఎలక్ట్రోల్ మ్యాపింగ్ : జిఎంసి అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు

**గుంటూరు కార్పొరేషన్, జనవరి 21, ప్రభాతవార్త :** గుంటూరు నగరంలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గం సంబంధించి స్పెషల్ ఇంటెన్సివ్



రివిజన్ ( ఎస్ ఐ ఆర్ )లో భాగంగా చేపట్టిన ఎలక్ట్రోల్ మ్యాపింగ్ కు సంబంధించి 50 శాతం పూర్తి కావడం అభినందనీయమని జిఎంసి అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. గుంటూరు నగరంలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో బుధవారం తన చాంబర్లో ఎలక్ట్రోల్ మ్యాపింగ్ పనులకు సంబంధించి చర్చించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు, అధికారులు, బి ఎల్ వో లు ఎంతో కష్టపడి ఇతర ప్రాంతాలతో పోల్చుకుంటే 50 శాతం పూర్తి చేయటం అభినందనీయమని వెల్లడించారు. అదేవిధంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు పోలింగ్ కేంద్రాల వారీగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకొని ఆ వివరాలను తమకు సమర్పించాలని అదనపు కమిషనర్ సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జరిగే సర్వేని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా పరిశీలించుకొని సర్వే త్వరగా పూర్తయ్యేలా సహకారం అందించాలని కోరారు. త్వరలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి బి ఎల్ వో ల సమావేశం ఏర్పాటు చేస్తామని వివరించారు. ఈ సమావేశంలో జిఎంసి ఎన్నికల విభాగం అధికారులతో పాటు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ప్రాంతంలో వేగవంతంగా అభివృద్ధి పనులు : గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు వెస్ట్, జనవరి 21,ప్రభాతవార్త: నగరంలో గత వైసీపీ ప్రభుత్వంలో పూర్తి నిర్లక్ష్యానికి గురైన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ (యూజీడీ) పనులను వేగవంతం చేపడుతున్నామని, గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. గురువారం స్థానిక గుంటూరు నగరంలోని ఎల్ బీ నగర్ లో ల సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి రూ.1.50 కోట్లతో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని పూర్తిగా నాశనం చేశారని మండిపడ్డారు. అభివృద్ధి ఆనవాళ్లు లేకుండా ధ్వంసం చేశారన్నారు. యూజీడీ పనులను పక్కన పడేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, కనీసం పాదచారులు కూడా తిరిగే పరిస్థితి లేకుండా పోయిందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి ప్రాంతాన్ని వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు కలెక్టర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో గుంటూరు నగర అభివృద్ధిపై ప్రధానంగా ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేశారు. 20 ఏళ్లుగా మొండిగేటు విస్తరణ లేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ క్రమంలో రైల్వే అధికారులతో చర్చించి రూ.8 కోట్ల నిధులు విడుదల చేయించామని తెలిపారు. త్వరలో పనులు ప్రారంభించ బోతున్నామని వెల్లడించారు. వీటితోపాటు ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేయాలనే సీఎం చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా నియోజక వర్గంలో యువతను చైతన్యం చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, సయ్యద్ అన్వర్, కోటా పిచ్చిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు ముప్వ శైలజ, నజీర్, షరీఫ్, రత్నం తదితరులు పాల్గొన్నారు.



22-01pg10 12 GNT_22-01pg10.qxd 21/Jan/26 10:37 PM Page 1



ఆట

# టాటా స్టీల్ చెస్: ప్రజ్ఞానందతో గుకేశ్ డ్రా



**న్యూఢిల్లీ:** టాటా స్టీల్ చెస్ విజ్క్ ఆన్ జీ-2026, రౌండ్ 4లో భారత్ గ్రాండ్ మాస్టర్లు దొమ్మరాజు గుకేశ్, ప్రజ్ఞానానంద మధ్య మ్యాచ్ డ్రా అయింది. అలాగే భారత్‌కే చెందిన మరో గ్రాండ్ మాస్టర్ ఎరిగైసి అర్జున్ కూడా నెదర్లాండ్స్‌కు చెందిన అనిష్ గిరిపై డ్రాతో సరిపెట్టుకున్నాడు. గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞాన్ నాల్గవ రౌండ్‌లో తన రెండో డ్రాను స్వదేశీయుడు దొమ్మరాజుతో గుకేష్ ఆడాడు. బ్లాక్ పావులు కలిగి ఉన్న గ్రాండ్ మాస్టర్ అర్జున్, నెదర్లాండ్స్‌కు చెందిన అనిష్ గిరిపై 80-మూవ్‌ల గేమ్‌ను డ్రా చేసుకున్నాడు. దీనివల్ల అతను ఉమ్మడి ఆధిక్యం నుండి కిందికి దిగజారాడు. అర్జున్ ఇప్పుడు 4ఆటల నుండి 2.5 పాయింట్లతో ఇద్దరుఉమ్మడి గ్రాండ్ మాస్టర్లు నోడిర్బెక్ అబ్దుసత్తోరోవ్ (ఉజ్బెకిస్తాన్) మరియు హాన్స్ నీమాన్ (అమెరికా) కంటే అర పాయింట్ వెనుకబడి ఉన్నాడు. ఇదే సమయంలో డిఫెండింగ్ ఛాంపియన్ ప్రజ్ఞానంద తన నాలుగు ఆటలలో కేవలం 1 పాయింట్‌తో అనిష్‌తో పాటు పట్టికలో దిగువన వెనుకబడి ఉన్నాడు. మరోవైపు, గ్రాండ్ మాస్టర్ అరవింద్ చితంబరం ఈ టోర్నమెంట్‌లో తొలి ఓటమిని ఎదుర్కొన్నాడు. హాన్స్ నీమాన్ చేతిలో ఓడిపోయాడు. దీంతో అతడు పాయింట్ల పట్టికలో 1.5 పాయింట్లతో సంయుక్తంగా 10వ స్థానానికి పడిపోయాడు. నేడు జరిగే 5వ రౌండ్‌లో అతను జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్‌తో తలపడనున్నాడు. అదే సమయంలో, గుకేష్ చెక్ రిపబ్లిక్‌కు చెందిన థాయ్ డై వాన్ న్గుయెన్‌తో, అర్జున్ స్లోవేనియాకు చెందిన వ్లాదిమిర్ ఫెడోసీవ్‌పై తలపడనున్నారు.

# ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో యుకీ భాంబ్రీ జోడీ విజయం



**న్యూఢిల్లీ:** పురుషుల డబుల్స్ మొదటి రౌండ్‌లో భారత్ షట్లర్ యుకీ భాంబ్రీ, తన స్వీడిష్ భాగస్వామి ఆండ్రీ గోరాన్సన్‌తో కలిసి 2026 ఆస్ట్రేలియన్ ఓపెన్‌ను సునాయాస విజయంతో ప్రారంభించారు. మెల్‌బోర్న్ పార్క్‌లోని కోర్ట్ 13లో బుధవారం జరిగిన మ్యాచ్‌లో 10వ సీడ్ జంట జేమ్స్ డక్‌వర్త్ మరియు క్రజ్ హెవిట్‌ల స్వదేశీ జోడీపై 6-3, 6-4 తేడాతో వరుస సెట్‌లతో విజయం సాధించింది. యుకీ-గోరాన్సన్ జోడీ మొదటి సర్వ్‌లోనే 95 శాతం విజయ రేటును నమోదు చేశారు. 5 సర్వీస్ గేమ్‌లలో 4 గెలిచారు (40-0). మొదటి సెట్‌లో మూడు బ్రేక్ పాయింట్లను సాధించి, గేమ్9లో వాటిలో ఒకదాన్ని గోల్‌గా మార్చుకుని 6-3తో సెట్‌ను కైవసం చేసుకున్నారు. రెండవ సెట్‌లో కూడా మొదటి నాలుగు సర్వ్ గేమ్‌లను లవ్‌పై గెలవగా (40-0) ఇందులో 4 ఏస్‌లు కూడా ఉన్నాయి. 7వ గేమ్‌లో ఇండోస్వీడిష్ ద్వయం జేమ్స్ డక్‌వర్త్ సర్వీస్‌పై సెట్‌లో తొలి బ్రేక్‌ను పొందారు. 10 పాయింట్ల డ్యూస్ గేమ్ ఆడినప్పటికీ మనుగడ సాగించలేకపోయాడు. ఆ తర్వాత, మ్యాచ్ చివరి గేమ్‌లో, గోరాన్సన్ ద్వయం తన సర్వీస్‌ను 40-15తో సులభంగా మలిచి సెట్‌ను గెలుచుకుని రెండవ రౌండ్‌లో తన స్థానాన్ని బుక్ చేసుకున్నారు.

### మహిళల ప్రీమియర్ లీగ్‌లో..

# ముంబయి ఇండియన్స్ ఔట్

## ఫైనల్‌కు చేరడంపై సందిగ్ధం

**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 2026, సీజన్ తుది దశకు చేరుకుంది. ఇప్పటికే ఐదు జట్లు దాదాపు ఐదేసి లీగ్ మ్యాచ్‌లు ఆడాయి. ఈ ఐదు మ్యాచ్‌లకు ఐదు గెలిచి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) పాయింట్స్ టేబుల్‌లో 10 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతుంది. ఈ జట్టు నెట్ రన్ రేటు +1.882గా ఉంది. ఇక ఆరు మ్యాచ్‌ల్లో రెండు గెలిచి ముంబై ఇండియన్స్ మెరుగైన +0.046 రన్‌రేట్‌తో 4 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. యూపీ వారియర్స్ ఆడిన ఐదు మ్యాచ్‌లో రెండు గెలిచి-0.483 నెట్‌రన్ రేట్‌తో మూడో స్థానంలోను, ఢిల్లీ క్యాపిటల్స్ ఐదు మ్యాచ్‌ల్లో రెండు గెలిచి -0.586 నెట్‌రన్ రేట్‌తో 4 పాయింట్లతో నాల్గో స్థానంలోను, గుజరాత్ జెయింట్స్ రెండు గెలుపొంది -0864 నెట్‌రన్ రేట్ కలిగి నాల్గు పాయింట్ల తో చిట్టచివరిన ఐదో స్థానంలో ఉంది. దాంతో ప్లే ఆఫ్స్ సమరం ఆసక్తికరంగా మారింది.



డబ్ల్యూపీఎల్ రూల్స్ ప్రకారం లీగ్ దశ మ్యాచ్‌లు ముగిసే సరికి పాయింట్స్ టేబుల్‌లో టాప్3లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తాయి. అగ్రస్థానంలో నిలిచే జట్టు నేరుగా ఫైనల్ చేరనుండగా, రెండు, మూడు స్థానాల్లో నిలిచిన జట్లు ఎలిమినేటర్ మ్యాచ్ ఆడుతాయి. ఇందులో గెలిచిన జట్టు టైటిల్ పోరుకు అర్హత సాధిస్తోంది. ప్రస్తుతం ఆరు మ్యాచ్‌ల్లో రెండేసి విజయాలతో రెండో స్థానంలో ఉన్న ముంబై ఇండియన్స్ తమ తదుపరి రెండు మ్యాచ్‌లకు రెండూ గెలిస్తే ఆ జట్టు ఖాతాలో 8 పాయింట్స్ చేరుతాయి. దీంతో యూపీ వారియర్స్, గుజరాత్ జెయింట్స్ జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. అప్పుడు నెట్ రన్‌రేట్ కీలకం అవుతుంది. చివరి రెండు మ్యాచ్‌ల్లో ఒక్కటి మాత్రమే గెలిస్తే ప్లే ఆఫ్స్ అవకాశాలు సన్నగిల్లుతాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ముంబై ఇండియన్స్ నేరుగా ఫైనల్ చేరడం కష్టం. అద్భుతం జరిగితే తప్పా ఇది సాధ్యం కాదు. ఎందుకంటే ముంబై ఇండియన్స్ చివరి రెండు మ్యాచ్‌లకు మూడు గెలిచినా గరిష్టంగా 8 పాయింట్లు మాత్రమే సాధించగలదు. ఆర్‌సీబీ ఐదు మ్యాచ్‌లకు ఐదు గెలిచి 10 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. ఆ జట్టు తమ చివరి మూడు మ్యాచ్‌లకు మూడింటిని ఘోరంగా ఓడిపోవడంతో పాటు ముంబై ఇండియన్స్ మెరుగైన రన్‌రేట్‌తో గెలవాలి. ఇతర జట్లు కూడా 10 పాయింట్స్ సాధించవద్దు. అప్పుడే ముంబై ఇండియన్స్ నేరుగా ఫైనల్ చేరగలదు. ఇలా జరగడం అసాధ్యం. ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకొని ఎలిమినేటర్‌లో విజయం సాధిస్తేనే ముంబైకి ఫైనల్ బెర్త్ దక్కుతుంది.



# ప్రో రెజ్లింగ్ లీగ్‌లో ముంబయిపై పంజాబ్ విక్టరీ

**న్యూఢిల్లీ:** ప్రో రెజ్లింగ్ లీగ్ 2026లో 3-1 తేడాతో వెనుకబడి ఉన్న పంజాబ్ రాయల్స్ 6వ రోజు నాటకీయమైన మ్యాచ్‌లో అద్భుతమైన పునరాగమనం చేసి ముంబై దంగల్స్‌పై 6-3 తేడాతో విజయం సాధించింది. మహిళల 57 కిలోల పోటీలో కీలక మలుపు చోటు చేసుకుంది. అక్కడ రజనీత జాంగ్రా పతనంతో టైను సమం చేసింది. 74 కిలోల పోటీలో చంద్రమోహన్ గెలుపుతో పంజాబ్ ఊపందుకోగా, ఆ తర్వాత మీనాక్షి ఆధిపత్య విజయంతో మ్యాచ్‌ను ముగించింది. పంజాబ్ వరుసగా ఐదు బౌట్‌లను గెలిచిన నిర్ణయాత్మక ఆటను పూర్తి చేసింది. పంజాబ్ తరపున ఆడిన నలుగురు మహిళా రెజ్లర్లు విజేతలుగా నిలిచారు. 86 కిలోల పురుషుల బౌట్‌లో ముంబైలో టైగర్స్ ముకుల్ దహియా ద్వారా మొదటగా గోల్ చేశాడు. 62 కిలోల మహిళల పోటీలో పంజాబ్‌కు చెందిన కామన్వెల్త్ రజత పతక విజేత అనా గొడినెజ్ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 65 కిలోల పురుషుల విభాగంలో రోహిత్ రాహల్ వరుస టేక్‌డౌన్‌లతో ఆధిపత్యం చెలాయించినా తర్వాత బెలారస్‌కు చెందిన ఇస్లాం గుసేనోవ్‌పై ఓటమిచెందాడు. 57 కిలోల పురుషుల విభాగంలో కెప్టెన్ పారిస్ ఒలింపిక్ కాంస్య పతక విజేత అమన్ సెహ్రావత్ చిరాగ్ చికారాను 17-7తో ఓడించి టైగర్స్‌ను 3-1తో ఆధిక్యంలో నిలిపాడు. 76 కిలోల మహిళల విభాగంలో ప్రియా మాలిక్ ప్రత్యర్థి జ్యోతి బెర్వాల్‌ను 10-0తో కమాండింగ్ షట్‌అవుట్ చేసి పంజాబ్‌ను పోటీలో దృఢంగా ఉంచింది. మహిళల 57 కిలోల విభాగంలో జాతీయ ఛాంపియన్ రజనితా జాంగ్రా ప్రారంభంలోనే టేక్‌డౌన్‌తో కొట్టింది, పీరియడ్ 2లో మరో టేక్‌డౌన్ మరియు టర్న్‌అండ్‌ఎక్స్‌పోజర్ సీక్వెన్స్‌తో స్కోరును 3-3గా చేసి నిర్ణయాత్మకంగా మార్చింది. 74 కిలోల పురుషుల విభాగంలో చంద్రమోహన్ ద్వారా పంజాబ్ తొలిసారిగా ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అతడు 15-9 తేడాతో విజయం సాధించి పంజాబ్‌ను 4-3తో ఆధిక్యంలో ఉంచాడు.

### ఇండోనేసియా మాస్టర్స్‌లో..

# మెయిన్ డ్రాకు అన్మోల్, ఆకర్షి

**న్యూఢిల్లీ:** ఇండోనేషియా మాస్టర్స్-2026 తొలి రౌండ్‌లో స్టార్ ఇండియన్ షట్లర్లు పివి సింధు, కిదాంబి శ్రీకాంత్ పోరాట విజయంతో తమ ప్రచారాన్ని ప్రారంభించారు. బుధవారం జరిగిన ఈ టోర్నమెంట్‌లో జపాన్‌కు చెందిన మనామి సుయిజుపై 22-20, 21-28 తేడాతో వరుస గేమ్‌లలో విజయం సాధించడానికి ముందు సింధు నాలుగు గేమ్ పాయింట్లను కాపాడుకుంది. అలాగే 72 నిమిషాల మారథాన్ ఆట తర్వాత శ్రీకాంత్ 21-15, 21-13, 24-22 తేడాతో ఉన్నత ర్యాంక్‌లో ఉన్న జపనీస్ షట్లర్ కోకి వటనాబేపై ను నిర్ణయాత్మక ఆటలో అధిగమించాడు. తర్వాత లక్ష ్య సేన్, అన్మోల్ ఖర్బ్ కూడా తమ ప్రచారాన్ని విజయంతో ప్రారంభించారు. వ్యక్తిగత సింగిల్స్ విభాగంలో రెండవ రౌండ్‌కు చేరుకున్నారు. లక్ష ్య 21-13, 16-21, 21-14 తేడాతో చైనీస్ తైపీకి చెందిన వాంగ్ త్జు వీని ఓడించగా, అన్మోల్ 21-16, 21



-17 తేడాతో పాయ్ యు పోపై విజయం సాధించాడు. అలాగే కిరణ్ జార్జ్, ఆకర్షి కశ్యప్ తమ తమ విభాగాలలో మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించారు. కిరణ్ మోహ జాకి ఉబైదుల్లా (ఇండోనేషియా) చేతిలో 17-21, 14-21 తేడాతో ఓడిపోగా, ఆకర్షి రెండు మ్యాచ్ పాయింట్లను కోల్పోయి జూలీ జాకోబ్సెన్ (డెన్మార్క్) చేతిలో 21-8, 20-22, 17-21 తేడాతో, హెచ్‌ఎస్ ప్రణయ్ కూడా మొదటి రౌండ్‌లో 19-21, 11-21 తేడాతో పారిస్ ఒలింపిక్స్ పతక విజేత లీ జియ్ జియా (మలేషియా) చేతిలో ఓడిపోయారు. ధ్రువ్‌తనీషా వరుసగా మూడోసారి ఇస్టోరా సెనాయన్‌లో జరిగిన మరో తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు. భారత అగ్రశ్రేణి మిక్స్‌డ్ డబుల్స్ జంట ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టోల పేలవమైన ఫామ్ కొనసాగింది. తొలి రౌండ్‌లో ఈ జంట 21-23, 22-20, 21-6 తేడాతో దిగువ ర్యాంక్‌లో ఉన్న ఫ్రెంచ్ జంట జూలియన్ మాజో-లియా పలెర్మో చేతిలో ఓటమి ఎదుర్కొంది. దీంతో, మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత ప్రచారం ముగిసింది.

# మార్కెట్లకు తప్పని వరుస నష్టాలు

**ముంబయి, జనవరి 21:** భారత స్టాక్ మార్కెట్లు వరుసగా నష్టాల బాటలోనే పయనిస్తున్నాయి. బుధవారం బిఎస్‌ఇ ఒక మోస్తరునష్టాలు చవిచూసింది. సెన్సెక్స్ 270.84 పాయింట్లు, నిఫ్టీ 75 పాయింట్లు నష్టపోయింది. సెన్సెక్స్ ఉదయం 81,794.65 పాయింట్ల వద్ద నష్టంతో ప్రారంభమైంది. ఒక దశలో 81,124.45 పాయింట్ల కనిష్టాన్ని చేరుకుంది. చివరకు 270.84 పాయింట్ల నష్టంతో 81,909.63 వద్ద ముగిసింది. నిఫ్టీ 75 పాయింట్లు నష్టపోయి, 25,157.50 వద్ద ముగిసింది. గ్లోబల్ మార్కెట్ల ధోరణులు, భౌగోళిక ఉద్రిక్తతలు, మార్కెట్ అనిశ్చితి వంటివి సెంటిమెంట్ ను దెబ్బతీయడంతో స్టాక్ మార్కెట్ నష్టాలు తప్పలేదు. సెన్సెక్స్ 30 సూచీలో యాక్సిస్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ట్రెంట్, బిఇఎల్ ఎక్కువగా నష్టపోయాయి. అదానీ పోర్ట్స్, రిలయన్స్, ఇండిగో, ఎటెర్నల్ వంటి సంస్థలు లాభాలు చవిచూశాయి. మరోవైపు డాలర్‌తో రూపాయి విలువ మరింత తగ్గింది. అత్యల్ప కనిష్ట స్థాయి 91.73కు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర బ్యారెల్ కు 64.33 వద్ద కొనసాగింది. బంగారం ధర ఔన్సుకు 4,862 డాలర్ల వద్ద కొనసాగింది. మరోవైపు భారతీయ మార్కెట్లో బంగారం ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. బుధవారం హైదరాబాద్ మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1.53లక్షల వరకు చేరింది. ఇది అంతకుముందు రోజుతో పోలిస్తే రూ.9,000 అదనం. అంటే ఒక్కరోజులోనే తొమ్మిది వేల రూపాయలు పెరిగింది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,42 లక్షలు గా ఉంది. వెండి కిలో ధర రూ.3.30లక్షలకు పైగానే ట్రేడవుతోంది. బిఎస్‌ఇలో 1437 కంపెనీలు పెరిగితే 2831 కంపెనీలషేర్లు క్షీణించాయి. మరో 142 కంపెనీల షేర్లుమాత్రం స్థిరంగానే కొనసాగాయి. ఇక బిఎస్‌ఇ ఎఇడ్‌క్యాప్ కూడా 1.01శాతం, స్మాల్‌క్యాప్ సూచీ కూడా 0.80శాతం పతనం చెందాయి.



# ఆల్‌టైమ్ గరిష్టానికి బంగారం, వెండి

**ముంబయి, జనవరి 21:** దేశీయ మార్కెట్లో బంగారం ధర సరికొత్త రికార్డులు నమోదుచేస్తోంది. బుధవారం మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసిఎక్స్) లో పసిడి ఫ్యూచర్స్ ధర మునుపెన్నడూ లేనంత గరిష్ఠస్థాయికి చేరింది. అమెరికా యూరప్ మధ్య వాణిజ్య యుద్ధం ముదురుతుందన్న భయాలు, డాలర్ బలహీనపడటంతో పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం కొనుగోళ్లకు మొగ్గుచూపారు. దీంతో ఎంసీఎక్స్‌లో ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ ధర ఏకంగా 4.25శాతం (సుమారు రూ. 4,100) పెరిగి 10 గ్రాములకు రూ.1,56,970 వద్ద సరికొత్త ఆల్ టైమ్ రికార్డును నమోదు చేసింది. బంగారం బాటలోనే వెండి కూడా పయనించింది. ఎంసీఎక్స్ మార్చి సిల్వర్ ఫ్యూచర్స్ ధర 2.71శాతం పెరిగి కిలోకు రూ. 3,32,451కి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లలోనూ ఇదే ధోరణి కనిపించింది. కామెక్స్‌లో ఔన్స్ బంగారం ధర 4,849 డాలర్లకు చేరింది. ఫిబ్రవరి 1 నుంచి ఎనిమిది యూరోపియన్ దేశాలపై అమెరికా సుంకాలు విధించనుంది, జూన్‌లో ఈ సుంకాలను 25 శాతానికి పెంచవచ్చని వచ్చిన నివేదికలు ఈ ర్యాలీకి తోడయ్యాయి. ప్రపంచ ఈక్విటీ మార్కెట్లు కుప్పకూలగా, ఇన్వెస్టర్లు బంగారం, వెండి వైపు మళ్లారని పృథ్వీఫిన్‌మార్ట్ కమోడిటీ రీసెర్చ్ విశ్లేషకులు మనోజ్ కుమార్ జైన్ తెలిపారు. దీనికి తోడు రూపాయి బలహీనపడటం కూడా దేశీయంగా ధరల పెరుగుదలకు మద్దతునిస్తోంది. సోలార్, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎఐ వంటి రంగాల నుంచి వెండికి పారిశ్రామిక డిమాండ్ బలంగా ఉండటంతో దీర్ఘకాలంలో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. రానున్న నెలల్లో ఎంసీఎక్స్‌లో కిలో వెండి ధర రూ.3.50 లక్షల స్థాయికి చేరవచ్చని భావిస్తున్నారు.



# ఆల్‌టైమ్ కనిష్టానికి భారత్ రూపాయి

## డాలర్ వర్సెస్ రూపాయి 91.74



**ముంబయి, జనవరి 21:** డాలరుతో రూపాయి మారకం విలువలు ఆల్‌టైమ్ కనిష్టానికి చేరాయి. అంతర్జాతీయ కరెన్సీ మార్పిడికౌంటర్లలో డాలరుతో రూపాయి మారకం విలువలు 91.74 వద్ద ముగిసాయి. ఇప్పటివరకూ ఇదే అత్యంత కనిష్టస్థాయి అని తెలుస్తోంది. అమెరికా వాణిజ్య ఒప్పందంలో జాప్యం విదేశీ ఇన్వెస్టర్లు మార్కెట్లనుంచి ఎక్కువ పెట్టుబడులు విత్‌డ్రాచేయడం, అంతర్జాతీయంగా నెలకొన్న వాణిజ్య, రాజకీయ ఉద్రిక్తతలు కూడారూపాయి పతనానికి కారణంగా తెలుస్తోంది. డిసెంబరులో ఒకపర్యాయం రూపాయి 91 మార్కుకు చేరి ఆ తర్వాత రికవరీ అయింది. తిరిగి మళ్లీ బుధవారం రోజున ఆల్‌టైమ్ కనిష్టానికి చేరింది. అత్యంత క్షీణత దశలో 91.08 వద్దప్రారంభం అయి రానురాను మరింత క్షీణించింది. కరెన్సీ వరుసగా ఆరోరోజు కూడా క్షీణించింది. ఎక్కువగా అమెరికా ట్రంప్ వైఖరి రూపాయీ క్షీణతను మరింత పెంచుతోంది. 2024లో రూపాయి 4.95శాతం క్షీణించింది. టర్కి లీరా, అర్జెంటీనా పెసో కరెన్సీలు కూడా సుమారు 50శాతం చొప్పున క్షీణించాయి. విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు రూ.36వేల కోట్లకుపైగా పెట్టుబడులు విత్‌డ్రాచేసారు. గత ఏడాది కూడా మార్కెట్లనుంచి సుమారు 18 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వెనక్కిపోయాయి. వీటివల్లకూడా డాలర్ డిమాండ్‌పెరిగింది. దీనివల్ల దేశీయ కరెన్సీపై ఒత్తిడిపెరిగింది.

# జొమాటో మాతృసంస్థ సిఇఒ రాజీనామా



**ముంబయి, జనవరి 21:** ప్రముఖ ఫుడ్ డెలివరీ దిగ్గజం జొమాటో మాతృ సంస్థ అయిన ఎటెర్నల్‌లో కీలకమార్పులు జరిగాయి. కంపెనీ మూడవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించడంతో పాటు, యాజమాన్య నిర్మాణంలో పెను మార్పులను చేపట్టింది. సంస్థ వ్యవస్థాపకుడు దీపిందర్ గోయల్ సిఇఒ పదవి నుంచి తప్పుకోవడం ఇప్పుడు కార్పొరేట్ రంగంలో హాట్ టాపిక్‌గా మారింది. ఎటెర్నల్ గ్రూప్ సిఇఒగా ఉన్న దీపిందర్ గోయల్ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన కంపెనీ నుంచి పూర్తిగా తప్పుకోవడం లేదు. భవిష్యత్తులో కంపెనీకి సంబంధించిన వ్యూహాత్మక నిర్ణయాల్లో భాగస్వామిగాఉంటూ, బోర్డు డైరెక్టర్‌గా, వైస్ చైర్మన్‌గా కొనసాగనున్నారు. కొత్త, అధిక రిస్క్ కలిగిన ప్రాజెక్టులపై దృష్టి పెట్టడానికే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. దీపిందర్ గోయల్ స్థానంలో బ్లింకిట్ సిఇఒ అల్బీందర్ సింగ్ దిండ్సా ఎటెర్నల్ గ్రూప్ కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. బ్లింకిట్‌ను క్విక్ కామర్స్ రంగంలో తిరుగులేని శక్తిగా మార్చడంలో అల్బీందర్ చూపిన ప్రతిభను గుర్తించి ఈ పదవిని కట్టబెట్టారు. ఫిబ్రవరి 1, 2026 నుండి ఆయన ఈ కొత్త బాధ్యతలను చేపట్టనున్నారు. యాజమాన్య మార్పుల వేళ కంపెనీ అద్భుతమైన ఆర్థిక ఫలితాలను సాధించింది. డిసెంబర్ 31తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.102 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే సమయంలో 59 కోట్లతో పోలిస్తే ఇది 73 శాతం వృద్ధి సాధించింది. గత ఏడాది రూ.5,405 కోట్లుగా ఉన్న రాబడులు, ఏకంగా 202 శాతం వృద్ధి చెంది రూ. 16,315 కోట్లకు చేరుకుంది. క్విక్ కామర్స్ ప్లాట్‌ఫారమ్ బ్లింకిట్ కీలక పాత్ర పోషించింది. బ్లింకిట్ తన నిర్వహణలో బ్రేక్ ఈవెన్ సాధించి లాభాల బాట పట్టడం కంపెనీకి పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. అల్బీందర్ సింగ్ దిండ్సా నాయకత్వంలో బ్లింకిట్ సాధించిన ఈ విజయమే ఆయనను గ్రూప్ సిఇఒ స్థాయికి చేర్చిందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# టెక్ దిగ్గజం మెటాలో భారీ లేఆఫ్‌లు




**సియాటెల్, జనవరి 21:** టెక్ దిగ్గజం మెటాలో ఉద్యోగుల కోతలు కొనసాగుతున్నాయి. తన డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన మెటావర్స్, వర్చువల్ రియాలిటీ విభాగాల్లో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో మెటా అధినేత మార్క్ జుకర్‌బర్గ్ భారీ లేఆఫ్స్‌కు శ్రీకారంచుట్టారు. దాదాపు 15,000 మంది ఉద్యోగులు ఉపాధి కోల్పోనున్నారు. ఇప్పటివరకు మెటావర్స్ కోసం బిలియన్ల కొద్దీ డాలర్లను మెటా కుమ్మరించింది. ప్రస్తుత మార్కెట్ ట్రెండ్‌కు తగినట్లుగా కొనసాగుతోంది. వీఆర్ హెడ్‌సెట్ల కంటే ఎఐ ఆధారిత స్మార్ట్ గ్లాసెస్, వేరబుల్ గ్యాడ్జెట్లపై పెట్టుబడి పెట్టడం మేలని భావించిన మెటా అందుకు అనుగుణంగానే ఈ పునర్వ్యవస్థీకరణ చేపట్టింది. ఈ లేఆఫ్స్ నిర్ణయంపై ఒకులస్ వ్యవస్థాపకుడు పామర్ లక్కీ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. 2017లో కొన్ని వివాదాల కారణంగా జుకర్‌బర్గ్ చేత తొలగించబడ్డ పామర్ ఇప్పుడు అదే జుకర్‌బర్గ్ నిర్ణయాన్ని సమర్థించారు. రెండేళ్లుగా మెటా వరుసగా వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తూనే ఉంది. తాజా లేఆఫ్స్‌తో రియాలిటీ ల్యాబ్స్‌లో పనిచేస్తున్న నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తొలగింపునకు గురైన వారికి మెటా తన ప్యాకేజీ నిబంధనల ప్రకారం పరిహారం అందజేయనుంది.




### టిసిఎల్‌తో సోనీ టైఅప్..

# కొత్త జాయింట్ వెంచర్

**ముంబయి, జనవరి 21:** హోం ఎంటర్‌టైన్‌మెంట్‌లో దిగ్గజంగా ఉన్న సోనీ ఇతర కంపెనీలతో భాగస్వామి అవుతోంది. ఎలక్ట్రానిక్స్ కంపెనీలు సోనీ, టిసిఎల్ భాగస్వామ్యం దిశగా ముందడుగు వేశాయి. ఈ మేరకు రెండు కంపెనీలు ఎంఒయులపై సంతకాలు చేశాయి. సోనీ హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్ వ్యాపారాన్ని నిర్వహించేలా ఒక జాయింట్ వెంచర్ ఏర్పాటు అవుతుంది. ప్రతిపాదిత నిర్మాణంలో టిసిఎల్‌కు 51 శాతం వాటా, సోనీకి 49 శాతం వాటా ఉంటుంది. ప్రస్తుతం చర్చల దశలోనే ఉందని, ఎలాంటి తుది ఒప్పందం కుదరలేదని రెండు సంస్థలు స్పష్టం చేశాయి. ఈ చర్చలు తుది దశకు చేరితే కొత్త జాయింట్ వెంచర్ ప్రపంచవ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహించనుంది. ఉత్పత్తుల డిజైన్, డెవలప్మెంట్ నుంచి తయారీ, విక్రయాలు, లాజిస్టిక్స్, కస్టమర్ సర్వీస్ వరకు హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్ మొత్తం చైన్‌ను జెవీ చూస్తుంది. టెలివిజన్లు, హోమ్ ఆడియో ఉత్పత్తులు ప్రధానంగా ఉంటాయి. రెండు కంపెనీలు 2026 మార్చి చివరికి బైండింగ్ ఒప్పందాలను పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్నాయి. అవసరమైన అనుమతులు లభిస్తే 2027 ఏప్రిల్‌లో కొత్త సంస్థ కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉంది. ఎలక్ట్రానిక్స్‌పై అభిరుచులు పెరుగుతుండటం ఈ భాగస్వామ్యానికి కీలక కారణంగా మారింది. స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్స్, వీడియో షేరింగ్ యాప్స్, స్మార్ట్ టీవీ ఫీచర్లు, అధిక రిజల్యూషన్ డిస్‌ప్లేలు వినియోగదారుల అలవాట్లను మారుస్తున్నాయి. ఈ మార్పులకు అనుగుణంగా ఉత్పత్తులను అభివృద్ధి చేస్తూనే, ఆపరేషనల్ ఎఫిషియెన్సీ పెంచడమే ఈ జాయింట్ వెంచర్ లక్ష్యం.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14